PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 45 సంచిక : 45 | విజయవాడ, సోమవారం 15 సెప్టెంబర్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Monday 15 September 2025 | Rs

కొత్త ఓటర్ల జాబితాలో తప్పులు లేవని అఫిడవిట్ ఇస్తారా?
- ఇసి ఆత్మపరిశీలన చేసుకోవాలి
- రాహుల్ ఆరోపణలపై దర్యాప్తు చేయాలి : మాజీ సిఇసి ఎస్‌వై ఖురేషి

7

6

భారత్ జయభేరి
- ఆసియా కప్‌లో పాక్‌పై టీమిండియా అలవోక విజయం

మహిళా భాగస్వామ్యంతోనే దేశాభివృద్ధి

దేశ సామాజిక ఉద్యమాల్లో వారి పాత్ర కీలకం

మహిళా సాధికారిత జాతీయ సదస్సులో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా

సాధికారత సదస్సు ప్రారంభ సూచికగా జ్యోతిప్రజ్వలన చేస్తున్న లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

మహిళల భాగస్వామ్యం లేకుండా ఏ దేశమూ అభివృద్ధి చెందలేదని, దేశ సామాజిక ఉద్యమాల్లో మహిళలు కీలక పాత్ర పోషించారని లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా అన్నారు. మహిళలకు గౌరవం ఇవ్వడం ఆదినుంచీ భారత సంప్రదాయంగా కొనసాగుతోందని వివరించారు. స్వాతంత్ర్య పోరాటంలో మహిళలు కీలకపాత్ర పోషించారన్నారు. సామాజిక బంధనాలు ఛేధించుకుని మహిళలు అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని తెలిపారు. వారికోసం రాజ్యాంగం అనేక నిబంధనలు రూపొందించి ప్రపంచంలోనే భారతదేశం మహిళాశక్తిగా ఎదిగిందన్నారు. రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల శాసనసభల మహిళా సాధికారత కమిటీల మొదటి జాతీయ సదస్సుకు తిరుపతి వేదికైంది. రెండు రోజుల పాటు రాహుల్ కన్వెన్షన్ హాల్లో జరగనున్న ఈ సదస్సు తొలిరోజు ఆదివారం జాతీయగీతం, రాష్ట్ర గీతాలాపనతో ప్రారంభమైంది. పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీ అధ్యక్షులు డి.పురంధేశ్వరి, రాజ్యసభ ఉపాధ్యక్షులు హరివంశ్, ఎపి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఉప సభాపతి రఘురామకృష్ణరాజు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర మహిళా సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ గౌరు చరితారెడ్డి, శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవరలతో కలిసి ఓంబిర్లా... జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశం వికసిత్ భారత్‌గా మారాలంటే మహిళా సాధికారత, బాలల సంక్షేమమే పునాది కావాలన్నారు. 'మన కుమార్తెలు చదువుకొని స్వయం ఆధారితులైతేనే భారతదేశం సమగ్రాభివృద్ధి చెందిన దేశంగా మారుతుంది' అని పేర్కొన్నారు. రెండు రోజుల సదస్సు మహిళా ఆధ్వర్యంలోని అభివృద్ధి అనే ప్రధాన అంశంపైనే జరుగుతుందని తెలిపారు. లింగానుసార అనుకూల బడ్జెట్, కొత్త సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనేందుకు మహిళలకు సాధికారత అంశాలపై ప్రత్యేక చర్చలు జరుగుతున్నాయని వివరించారు. రాజ్యసభ ఉపాధ్యక్షులు హరివంశ్ నారాయణ్ సింగ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం మహిళల హక్కులకు బలమైన పునాదులు వేసిందని, బీహార్ రాష్ట్రం 50 శాతం మహిళా రిజర్వేషన్ అమలు చేసిందని, దేశంలో 41.50 లక్షల మహిళా ప్రజాప్రతినిధులు ఉన్నారని వివరించారు. చట్టాలు మారడంతో సరిపోదని, సామాజిక అవగాహన పెరగాలి అని తెలిపారు. భారత పార్లమెంట్ మహిళా సాధికారత కమిటీ చైర్‌పర్సన్ పురంధేశ్వరి మాట్లాడుతూ 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించడంలో సమానత్వం, సమ్మిళితత్వం, సాధికారత ప్రాముఖ్యతను వివరించారు. ఈ సమావేశం మహిళా సాధికారత కమిటీల చైర్‌పర్సన్లను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా వారి అనుభవాలను పంచుకోవడానికి, ఉత్తమ విధానాలను మార్పిడి చేసుకోవడానికి, సవాళ్లను పరిష్కరించడానికి సూచనలు చేయడానికి అవకాశం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తిరుపతి బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, గూడూరు, సూళ్లురుపేట, జిడి.నెల్లూరు, రాప్తాడు, ఆళ్లగడ్డ, కడప జిల్లాల ఎమ్మెల్యేలు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. సాయంత్రం ప్రతినిధులందరూ శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం చంద్రగిరి కోటకు సాయంత్రం వెళ్లి సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. కాగా, ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాజరు కావాల్సి ఉండగా వాతావరణం అనుకూలించకపోవడంతో రాలేదు.



బెంగాల్‌సహా పలు రాష్ట్రాల్లో
భూకంపం
- రిక్టర్ స్కేలుపై 5.8 తీవ్రత నమోదు

న్యూఢిల్లీ : పశ్చిమబెంగాల్, అస్సాంసహా ఈశాన్య భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో ఆదివారం భూకంపం సంభవించింది. రిక్టర్‌స్కేలుపై 5.8 తీవ్రత నమోదైనట్లు అధికారులు తెలిపారు. మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్ తదితర ప్రాంతాల్లోనూ ప్రకంపనలు సంభవించడంతో ప్రజలు నివాసాలు, దుకాణాలు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. ఆదివారం సాయంత్రం 4.41 గంటలకు సంభవించిన భూకంప కేంద్రం ఉదల్గురి జిల్లాలో ఉంది. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు తక్షణ నివేదిక లేదని సంబంధిత అధికారులు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లోని సిలిగురి, జల్పైగురి, డూయర్స్, అలిపుర్దువార్, కూచ్‌బెహార్ తదితర ప్రాంతాల్లో భూమి కంపించింది. "కొన్ని సెకన్ల పాటు భూమి కంపించినట్లు అనిపించింది. ముందు జాగ్రత్త చర్యగా మా ఇంటి నుండి బయటకు పరుగెత్తాను," అని సిలిగురి నివాసి బికాష్ డే చెప్పారు. అస్సాంలోని గౌహతి, ఉదల్గురి, సోనిత్పూర్, తముల్పూర్, నల్బారి తదితర ప్రాంతాల్లో ప్రకంపనలు సంభవించినట్లు తెలిపారు. ఈ ప్రకంపనలతో భయాందోళనకు గురైన ప్రజలు గౌహతిలోని నివాసాల నుండి బయటకు పరుగులు తీశారు. ఈశాన్య రాష్ట్రాలు అధిక భూకంప జోన్‌లో ఉండటంతో, తరచూ భూకంపాలు సంభవిస్తున్నాయి.

ఆక్వా రుణ వడ్డీలపై
మారటోరియం
- ఉత్పత్తుల రవాణాకు డెడికేటెడ్ రైళ్లు
- కేంద్ర మంత్రులకు సిఎం చంద్రబాబు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అమెరికా సుంకాలతో ఇబ్బంది పడుతున్న ఆక్వా రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని సిఎం చంద్రబాబు కోరారు. ఈ మేరకు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య పరిశ్రమలశాఖ మంత్రి పీయూష్ గోయల్, మత్స్యశాఖ మంత్రి రాజీవ్ రంజన్‌సింగ్‌కు ఆదివారం విడివిడిగా లేఖలు రాశారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర సహాయం కూడా ఆక్వా రైతులను ఆదుకునేందుకు అవసరమవుతుందని, ఈ సమస్యల పరిష్కారం కోసం ఎగుమతిదారులకు ఆక్వా కంపెనీల బ్యాంకుల నుంచి ఆర్థిక సహాయం, వడ్డీ చెల్లింపులపై 240 రోజులపాటు మారటోరియం విధించాలని సిఎం కోరారు. వడ్డీ రాయితీ కల్పించడంతోపాటు ఫ్రొజెన్ రొయ్యలపై ఉన్న 5 శాతం జిఎస్‌టిని తాత్కాలికంగా మినహాయించడం వంటి చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రులకు రాసిన లేఖలో సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ చర్యలతో అమెరికా కాకుండా ఇతర దేశాలకు ఆక్వా మార్కెట్‌ను విస్తరించే అంశంపై దృష్టి పెట్టాలని సూచించారు. యూరోపియన్ యూనియన్, దక్షిణ కొరియా, సౌదీ, రష్యా దేశాల్లో ఆక్వా ఎగుమతులు పెరిగేలా ఆయా దేశాలతో ఫ్రీటెడ్ ఒప్పందాలు కుదుర్చుకునే అంశాలను పరిశీలించాలని ప్రస్తావించారు. ఎగుమతిదారులకు మధ్యంతర ఆర్థికసాయం, ఎగుమతులపై విధించే సుంకాలు, పన్నుల ఉపశమనం పథకంపై మరింత స్పష్టతనివ్వాలని విజ్ఞప్తి చేశారు. యూరోపియన్ యూనియన్ దేశాలకు సీ ఫుడ్ సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఎగుమతిదారులు తనకు విజ్ఞప్తి చేశారని సిఎం పేర్కొన్నారు. దేశీయంగా ఆక్వా మార్కెటింగ్ పెంచుకోవడానికి అవసమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్ కేటాయించాలని కోరారు. కోల్డ్ స్టోరేజీలు, హైజినిక్ ఫిష్, సీ ఫుడ్ మార్కెట్లు ఏర్పాటు చేయాలని, రైతుల నుంచి నేరుగా ఆక్వా ఉత్పత్తులను మార్కెట్లకు తరలించేలా ఎపి రొయ్యల ఉత్పత్తిదారుల సమన్వయ కమిటీని ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు సిఎం లేఖలో పేర్కొన్నారు. ఆక్వా ఉత్పత్తుల్లో మంచి ప్రొటీన్ ఉంటుందని, ఇది మంచి బలవర్ధకమైన ఆహారమనే విషయాన్ని అవగాహన కలిగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం ఎన్‌ఎఫ్‌డిబి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలతో అవగాహన కుదుర్చుకోవాలని సూచించారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా మత్స్యకారులకు రూ.1 లక్ష వరకు వన్‌టైమ్ టాప్ అప్ రుణాలివ్వాలని కోరారు. ఐకార్-సిఐబిఎ, ఐకార్-ఎన్‌బిఎఫ్‌జిఆర్ వంటి సంస్థల ప్రాంతీయ కార్యాలయాలను రాష్ట్రంలో ఏర్పాటుచేయాలన్నారు. జాతీయ స్థాయిలో జరిగే రొయ్యల ఎరువుల్లో రాష్ట్రం నుంచి 80 శాతం వాటా ఉందని, సముద్రం ఉత్పత్తుల ఎగుమతుల్లో 34 శాతం వాటా రాష్ట్రం కలిగి ఉందని పేర్కొన్నారు.

ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా
జి వరలక్ష్మి, దయా రమాదేవి

జి.వరలక్ష్మి

దయా రమాదేవి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా జి.వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా దయా రమాదేవి తిరిగి ఎన్నికయ్యారు. అనంతపురంలోగల గణేనాయక్ భవన్‌లోని రంజనా నిరులా ప్రాంగణంలో రెండు రోజులపాటు జరిగిన ఆ సంఘం 5వ రాష్ట్ర మహాసభ ఆదివారం చైతన్యవంతంగా ముగిసింది.

41 మందితో రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. ఆఫీస్ బేరర్లగా 17 మంది ఎన్నికయ్యారు. కోశాధికారిగా ఎం.నాగమణి (అనంతపురం), ఉపాధ్యక్షులుగా ఎ.మహాలక్ష్మి (శ్రీకాకుళం), బి.సుధారాణి (విజయనగరం), ఎం.నాగమణి (ఏలూరు), శివకుమారి (పల్నాడు), ఎంసిహెచ్.సుప్రజ (ఎన్‌టిఆర్ జిల్లా), కల్పన (ప్రకాశం), ఎస్‌కె. రెహానా (నెల్లూరు), సహాయ కార్యదర్శులుగా వై.శాంతి (పార్వతీపురం మన్యం), మంగశ్రీ (విశాఖపట్నం), నాగవరలక్ష్మి (డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ), జి.సమ్మక్క (కృష్ణ జిల్లా), విజయమ్మ (తిరుపతి), పుష్ప (రంపచోడవరం) ఎన్నికయ్యారు. కర్నూలు జిల్లాకు కోఆప్షన్‌ను కేటాయించారు.

సమస్యల పరిష్కారమే అజెండాగా పోరాటాలు
- 'అనంత'లో ముగిసిన మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం రాష్ట్ర మహాసభ

2

ఉద్యమ శిబిరంలో ఆగిన గుండె
- పెందుర్తిలో పెను విషాదం
- రైల్వే బ్రిడ్జికి భూములిచ్చి.. పరిహారం కోసం పోరాటం
- ఆరు నెలలుగా పట్టించుకోని ప్రభుత్వం


నష్టపరిహారం చెల్లించాలంటూ దీక్ష చేపట్టిన రైతులతో చంద్రరావు (ఇన్‌సెట్‌లో ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి - పెందుర్తి (విశాఖపట్నం)

రైల్వే బ్రిడ్జి నిర్మాణం కోసం భూములు ఇచ్చి.. ప్రభుత్వం ఇస్తామని చెప్పిన పరిహారం కోసం పోరాడుతూ ఓ రైతన్న ఉద్యమ శిబిరంలోనే అసువులు బాశారు. పరిహార సొమ్ము వస్తే కూతురి వివాహం చేయాలని భావించిన రాపర్తి చంద్రరావు (55) అనే ఆ రైతన్న ఆశ తీరకుండానే నేలకొరిగారు. విశాఖ జిల్లి పెందుర్తి మండలం పొర్లుపాలెం గ్రామంలో ఆదివారం నాడు ఈ విషాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పెందుర్తి నుంచి గోపాలపట్నం నార్త్ సింహాచలం వరకు నిర్మించనున్న రైల్వే బ్రిడ్జి కోసం అధికారులు పొర్లుపాలెం గ్రామంలో పది ఎకరాల భూమి సేకరించారు. చిన్నచిన్న కమతాలు కావడంతో భూమి కోల్పోయిన రైతులు 70 మంది పైగా ఉన్నారు. వీరిలో రాపర్తి చంద్రరావు ఒకరు. ఈ బ్రిడ్జి కోసం ఆయన 10 సెంట్ల భూమి కోల్పోయారు. సొంత ఇల్లు కూడా లేదు. అద్దె ఇంట్లో ఉంటూ ఈ చిన్న కమతంలోనే కూరగాయలు వంటి సాగు చేసుకుంటూ..వ్యవసాయ పనులకు వెళ్తూ జీవనం సాగించేవారు. ఇప్పుడు ఆ చిన్న ఆదరవు కూడా కోల్పోయి..పరిహారం అందకపోవడంతో ఆయన తీవ్ర ఆందోళనతో ఉండేవారు. మిగిలిన రైతుల పరిస్థితి కూడా చంద్రరావు లాంటిదే. భూసేకరణ పూర్తి చేసిన అధికారులు.. పరిహారం చెల్లించడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. జీవనాధారమైన భూమి కోల్పోయి..సకాలంలో పరిహారం కూడా అందకపోవడంతో రైతులు అధికారులకు పదేపదే మొరపెట్టుకున్నారు. అధికార యంత్రాంగం వారి మొరను ఆలకించలేదు. దీంతో తమకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ అన్నదాతలు పోరుబాట పట్టారు. గ్రామంలోనే ఉద్యమ శిబిరాన్ని ఏర్పాటు చేసుకొని ఆరు నెలలుగా రిలే దీక్షలు నిర్వహిస్తున్నారు. ఆదివారం కూడా కొనసాగిన దీక్షాపోరులో రైతు రాపర్తి చంద్రరావు పాల్గొన్నారు. పరిహారం కోసం నినదిస్తూ ఉద్వేగానికి గురయ్యారు. శిబిరంలోనే కుప్పకూలిపోయారు. ఆసుపత్రికి తరలించేలోపే ఆయన కనుమూసినట్లు స్థానికులు తెలిపారు. చంద్రరావు మృతితో స్థానిక ప్రజానీకం శోకసంద్రంలో మునిగిపోయింది. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తెకు వివాహమైంది. చిన్న కుమార్తెకు ఈ పరిహారం వస్తే వివాహం చేయాలని చంద్రరావు భావించారు. ఆయన భార్య ఇదివరకే మరణించారు. ప్రభుత్వం ఇప్పటికైనా పరిహారం చెల్లించాలని, చంద్రరావు కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని రైతు సంఘాల నేతలు డిమాండ్ చేశారు.

నేడు, రేపు కలెక్టర్ల కాన్ఫరెన్స్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఈ నెల 15, 16 తేదీల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో కలెక్టర్ల కాన్ఫరెన్స్ జరగనుంది. పౌర సేవలు, ప్రభుత్వ పథకాల అమలు, వృద్ధి రేటుపై జిల్లాల వారీ అధికారుల జవాబుదారీ తనం ఉండేలా ఈ సమావేశం నిర్వహించనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. 15న ఉదయం 10 గంటలకు జిఎస్‌డిపై తొలుత అధికారులు ప్రెజెంటేషన్ ఇవ్వనున్నారు. రెండో అంశంగా 'సూపర్ సిక్స్' పథకాలు, అన్న క్యాంటీన్లు, పి-4 అంశాల అమలుపై, మూడో అంశంగా లాజిస్టిక్స్, మౌలిక సదుపాయాల కల్పన, రహదారులు, నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు, సాగునీటి పథకాలు, ఇంధనం తదితర అంశాలపై చర్చించనున్నారు. నాలుగో అంశంగా స్వచ్ఛాంధ్ర, సర్క్యులర్ ఎకానమీ, పంచాయతీ రాజ్, మున్సిపల్ అంశాలపై ప్రెజెంటేషన్ ఇవ్వనున్నారు. 16న ఐదో అంశంగా మానవ వనరుల అభివృద్ధి, వైద్యారోగ్యం, విద్య, స్కిల్ డెవలప్‌మెంట్ అంశాలపై ప్రెజెంటేషన్ ఉంటుంది. ఏడో క్యాటగిరిలో రెవెన్యూ, భూములు, స్టాంపులు, రిజిస్ట్రేషన్, ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, అటవీశాఖ, ట్రాన్స్ పోర్టు అంశాలపైనా.. 8వ అంశంగా శాంతి భద్రతలపై ఎస్‌పిలు, కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమీక్షించి దిశానిర్దేశం చేస్తారని అధికారులు పేర్కొన్నారు.

అల్పపీడనం ప్రభావంతో 4 రోజులు వర్షాలు
- విపత్తుల నిర్వహణ సంస్థ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరాల్లో అల్పపీడనం కొనసాగుతోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి ప్రఖర్‌జైన్ తెలిపారు. ద్రోణి ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు రోజులు పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 15న అల్లూరి జిల్లా, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందన్నారు.

గుంటూరులో 81 మిల్లీమీటర్ల వర్షం

రాష్ట్రంలో పలుచోట్ల ఆదివారం వర్షపాతాలు నమోదయ్యాయి. గుంటూరులో 81 మిల్లీమీటర్లు, పల్నాడు జిల్లా తుర్లపాడులో 54.5, పెద్దకూరపాడులో 40.2, గుంటూరు జిల్లా వంగిపురంలో 39.5, అంబేద్కర్ కోనసీమ జిల్లా ముక్కములలో 39 మిల్లీమీటర్ల చొప్పున వర్షపాతాలు నమోదయ్యాయి.

బెర్రీ బోరర్‌తో కాఫీ రైతు కుదేలు
- 3 వేల ఎకరాలకుపైగా పంటకు తెగులు
- ప్రైవేటు సంస్థల ప్రవేశం వల్లేనని అనుమానాలు
- అరకులోయ, డుంబ్రిగుడ గిరిజన రైతుల్లో ఆందోళన

బెర్రీ బోరర్ తెగులు సోకిన కాఫీ కాయలను గొయ్యి తీసి పాతుతున్న రైతులు

తెగులు సోకిన కాఫీ కాయలు

ప్రజాశక్తి- పాడేరు, అరకులోయ రూరల్/అల్లూరి జిల్లా

మన్యం కాఫీ రైతుకు పెద్ద కష్టమొచ్చింది. ఈ ఏడాది దిగుబడి వచ్చిన కాఫీ కాయలను బెర్రీ బోరర్ (కాఫీ కాయ తొలిచే పురుగు) తెగులు ఆశించింది. దీంతో, వేల ఎకరాల్లో పంటకు ఇప్పటికే నష్టం వాటిల్లింది. కాఫీ రంగంలోకి ప్రైవేటు సంస్థలు చొరబడడం, విత్తనాలు, మొక్కలు, సంచులు వంటివి పంపిణీ చేయడం, వాటిపై కాఫీ బోర్డు పర్యవేక్షణ కొరవడడం వంటి అంశాలు ఈ తెగులుకు కారణమని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పాడేరు ఏజెన్సీలో 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగవుతోంది. మరో లక్ష ఎకరాల్లో కాఫీ తోటల పెంపకానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ తరుణంలో కాఫీ పంటకు బెర్రీ బోరర్ రూపంలో ప్రమాదం ముంచుకొచ్చింది. అరకులోయ, డుంబ్రిగుడ మండలాల్లో పలుచోట్ల కాఫీ తోటల్లో ఈ ఏడాది కాఫీ కాయల్లో బెర్రీ బోరర్ వ్యాపించింది. పెదలబుడు, చినలబుడు, మాడగడ, తురాయిగుడ, పకనకుడి, కొర్రాయి ప్రాంతాల్లో కాఫీ తోటల్లో ఈ బెర్రీ బోరర్ ప్రభావం కనిపించింది. దీంతో, కాఫీ రైతులు ఆందోళనకు గురవుతున్నారు. పాడేరు కాఫీ బోర్డు సీనియర్ లైజన్ అధికారి రమేష్ కాఫీ తోటల్లో సర్వే, పరిశీలన జరిపారు. మొట్ట మొదట అరకులోయ మండలం పకనకుడి గ్రామంలో ఒక రైతు కాఫీ తోటలో గత నెల 11న బెర్రీ బోరర్ తెగులును నిర్ధారించారు. ఈ

మిగతా 7లో

జెవివి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా
కెఎస్ లక్ష్మణరావు, టి సురేష్
- 75 మందితో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

కెఎస్ లక్ష్మణరావు

టి.సురేష్

ప్రజాశక్తి- విజయనగరం టౌన్

జనవిజ్ఞాన వేదిక (జెవివి) రాష్ట్ర అధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శిగా టి.సురేష్ ఎన్నికయ్యారు. విజయనగరంలోని గురజాడ అప్పారావు ప్రాంగణం (జిల్లా పరిషత్ కార్యాలయ ప్రాంగణం)లో ఉత్సాహభరిత వాతావరణంలో రెండు రోజులపాటు జరిగిన జెవివి 18వ రాష్ట్ర మహాసభలో చివరి రోజు ఆదివారం 75 మందితో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. కోశాధికారిగా జి.మురళీధర్, ఉపాధ్యక్షులుగా కె.శ్రీనివాస్, డాక్టర్ కాలేషా, వైఎస్ నాగేశ్వరరావు, సిహెచ్ జయప్రకాష్, మాణిక్యం శెట్టి, రెడ్డప్ప, కార్యదర్శులుగా డాక్టర్ ఆదిశేషు, జిహెచ్ఎస్‌పి వర్మ, స్వరూపరెడ్డి, వైఎఆర్‌కె ప్రసాద్, శివరాం, బి.రవికుమార్ ఎన్నికయ్యారు. జెవివి సబ్ కమిటీ కన్వీనర్లుగా జి.నిర్మల (సమత), జి.గిరిధర్ (విద్య), కెఎంఎం (చెకుముకి), ఎంవి చలపతి (శాస్త్ర విజ్ఞానం), జి.మహేష్ (యువత), డి.బుజ్జిబాబు (పబ్లికేషన్)లను ఎన్నుకున్నారు

గురజాడ గృహాన్ని సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దాలి
- జెవివి రాష్ట్ర మహాసభలో పలు తీర్మానాలు

3

పెట్టుబడిదారుల దురాశ వల్లే పర్యావరణానికి విఘాతం
- జెవివి మహాసభలో మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ

ఇంటర్మీడియట్ ఇన్‌ఛార్జి డైరెక్టరుగా భరత్ గుప్తా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంటర్మీడియట్ విద్య ఇన్‌ఛార్జి డైరెక్టరుగా నారాయణ భరత్ గుప్తాను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఇందుకు సంబంధించిన జిఓ 283ను ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఆదివారం విడుదల చేశారు. ఇంటర్మీడియట్ డైరెక్టరుగా ఉన్న కృతికా శుక్లాను పల్నాడు జిల్లా కలెక్టరుగా ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. కళాశాల విద్య డైరెక్టరుగా ఉన్న భరత్ గుప్తాకు ఇంటర్మీడియట్ విద్య డైరెక్టరుగా, బోర్డు కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలు ప్రభుత్వం అప్పగించింది. వయోజన విద్య ఇన్‌ఛార్జి డైరెక్టరుగా కూడా భరత్‌నే నియమించింది.

ఎయిడెడ్ ఉపాధ్యాయులకు మెడికల్ రీయింబర్స్‌మెంట్

- టీచర్స్ గిల్డ్ విజ్ఞప్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎయిడెడ్ ఉపాధ్యాయులకు మెడికల్ రీయింబర్స్‌మెంట్ సదుపాయాం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ కోరింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి చిట్టిబాబు, ఎల్‌కె చిన్నప్ప ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కరోనా సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా 169 మంది ఎయిడెడ్ ఉపాధ్యాయులు మరణించారని తెలిపారు. వారి కుటుంబ సభ్యులు రూ.3 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ఖర్చు చేశారని పేర్కొన్నారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే ఎయిడెడ్ కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు.

మోడల్ స్కూల్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపి మోడల్ స్కూల్ అసోసియేషన్ (ఎస్‌టియు అనుబంధం) నూతన కమిటీ ఎన్నికైంది. ఎస్‌టియు అధ్యక్షులు సాల్ సాయిశ్రీనివాస్ అధ్యక్షతన ఆదివారం విజయవాడలో జరిగిన అసోసియేషన్ సమావేశంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పి మోహన్‌రెడ్డి, ఇ రమేష్‌బాబు ఎన్నికయ్యారు. ఆర్థిక కార్యదర్శిగా మునిరత్నం, అదనపు ప్రధాన కార్యదర్శులుగా టివి మార్కండేయులు, శ్రీలలిత ఎన్నికయ్యారు. పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలు చేపట్టాలని, టిజిటి పోస్టు అప్‌గ్రేడ్ చేయాలని, ప్రభుత్వ సర్వీస్ రూల్స్‌ను మోడల్ స్కూళ్లకు వర్తింపజేయాలని, డిఎ ఎరియర్స్, సిపిఎస్ కంట్రిబ్యూషన్ పెండింగ్ వెంటనే జమ చేయాలని సమావేశం తీర్మానించింది.

వైద్య కళాశాలలపై అవాస్తవాలు

- కోన రఘుపతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

17 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణానికి వైసిపి ప్రభుత్వం శ్రీకారం చుడితే కూటమి ప్రభుత్వం నిర్మాణాలను నిలిపివేసి, నేడు వాస్తవాలు చెప్పకుండా.. అసత్యాలు చెబుతోందని మాజీ డిప్యూటీ స్పీకరు కోన రఘుపతి పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. మెడికల్ కళాశాలల కోసం రూ.4 వేలకోట్లు ఖర్చు చేయలేరా? అని ఆయన ప్రశ్నించారు. విజ్ఞులైన ప్రజలు, మేధావులు క్షేత్రస్థాయిలో కాలేజీలను సందర్శించాలని ఆయన సూచించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ స్ఫూర్తి ప్రకారం సామాజిక బాధ్యతగా పేదవాడికి అందించాల్సిన విద్య, వైద్యం ఎప్పటికప్పుడు విజయవంతంగా పక్కదారి పట్టించడం సిఎం చంద్రబాబుకు అలవాటని విమర్శించారు.

సమస్యల పరిష్కారమే అజెండాగా పోరాటాలు

- 'అనంత'లో ముగిసిన మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం రాష్ట్ర మహాసభ

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్

మధ్యాహ్న భోజన పథకం కార్మికులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే అజెండాగా భవిష్యత్ పోరాటాలు నిర్వహిస్తామని ప్రజా కార్మిక సంఘాల నేతలు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంగా రెండు రోజులుగా జరిగిన ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ 5వ రాష్ట్ర మహాసభ ఆదివారం చైతన్య భరితంగా ముగిసింది. గణేనాయక్ భవన్‌లోని రంజనా నీరులా ప్రాంగణంలో ఆదివారం రెండో రోజు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. మహాసభకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి హాజరైన ప్రతినిధులు ఆయా ప్రాంతాల్లో మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. భవిష్యత్ పోరాటాలే అజెండాగా పలు తీర్మానాలు చేశారు. ఈ తీర్మానాలకు సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. మహాసభ ముగింపు సందర్భంగా పలు ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా కార్మిక, కర్షక సంఘాల నాయకులు మద్దతుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి దేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థ పరిష్కారం చూపలేకపోతోందన్నారు. సేవా రంగం ఉద్యోగులు, ఉత్పత్తి రంగాల కార్మికులు, కర్షకులతోనే సంపద సృష్టి జరుగుతోందని, అలాంటి సంపద సృష్టికర్తలకు ప్రోత్సాహం లేదని వివరించారు. మోడీ ప్రభుత్వం మాత్రం అదాని, అంబాని సంపద సృష్టికర్తలని గొప్పలు చెబుతోందని విమర్శించారు. సోషలిజంతోనే అన్నింటికీ పరిష్కారం లభిస్తుందన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు నెలకు రూ.3 వేలు మాత్రమే చెల్లించడం సరికాదన్నారు.

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జాతీయ ప్రధానకార్యదర్శి మాలినిమెస్త్రాతో పాటు, రాష్ట్ర కమిటీ సభ్యులు

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ ఆలిండియా ప్రధాన కార్యదర్శి మాలిని మెస్త్రా మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు 3 గంటలు మాత్రమే పనిచేస్తున్నారంటూ బడ్జెట్ కోతలు విధిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం అన్యాయమన్నారు. గతంలో రూ.13,900 కోట్లు కేటాయిస్తే 2025-26కు రూ.12,500 కోట్లు కేటాయించిందన్నారు. దేశ వ్యాప్తంగా కార్మికులకు రూ.15 వేలు కనీస వేతనం ఇవ్వాలని బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ కర్ణాటక తరహాలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కూడా 12 నెలలు వేతనాలు ఇవ్వాల్సిందేనన్నారు. డిమాండ్ల సాధనకు డిసెంబర్‌లో కేంద్ర మంత్రుల నివాసాల వద్ద దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి మాట్లాడుతూ కనీస వేతనాల అమలు, ప్రమాద బీమా, మృతి చెందిన వారికి ఎక్స్‌గ్రేషియా రూ.లక్ష, గాయాలైన వారికి వైద్య ఖర్చులకు రూ.75 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్యాస్, స్టౌవ్‌లు ప్రభుత్వమే సరఫరా చేయాలని, 2 జతల యూనిఫాం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయభాస్కర్, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు రమణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.క్రిష్ణమూర్తి, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

మహాసభ తీర్మానాలు

విద్యా రంగంలో ప్రయివేటీకరణ విధానాలు ఉపసంహరించాలి. మధ్యాహ్న భోజన పథకం కార్మికుల కనీస వేతనాలు రూ.15 వేలు అమలు చేయాలి. కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం, ఇఎస్ఐ అమలు చేయాలి. రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలి. నూతన విద్యా విధానం రద్దు చేయాలి.

టమోటా పంటను ప్రభుత్వమే కొనాలి

- ఎపి రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రైతులు పండించిన టమోటా పంటను కనీసం కిలో రూ.20 నుంచి రూ.25 చెల్లించి ప్రభుత్వమే మార్క్‌ఫెడ్, ఇతర ఏజెన్సీలతో కొనుగోలు చేయించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. కనీసం ఈ ధరైనా లేకపోతే రైతులకు టమోటా పంట గిట్టుబాటు కాదని పేర్కొంది. వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి రైతులకు కనీస ధర ఇవ్వకుండా మోసం చేస్తున్నారని సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకరరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరోవైపు మార్కెట్ అధికారులు, సిబ్బంది.. రైతులను పక్కనపెట్టి, వ్యాపారులకే సహకరిస్తున్నారని తెలిపారు. టమోటా వ్యాపారుల సిండికేట్‌ను ప్రభుత్వం అరికట్టాలని డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లా పత్తికొండ, తుగ్గలి, ఆస్పరి, దేవనకొండ తదితర ప్రాంతాల్లో టమోటాను పండించిన రైతులు కిలో రూ.1 నుంచి రూ.2లకే అమ్ముకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందన్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి, తంబళ్లపల్లి, పీలేరు, సత్యసాయి జిల్లా కదిరి తదితర ప్రాంతాల్లో టమోటా పండిస్తున్న రైతులకు కిలో రూ.5 నుంచి రూ.6 మాత్రమే దక్కుతుందన్నారు. దీంతో టమోటా రైతులు గిట్టుబాటు ధర లేక నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించక తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం కింద రైతులను ఆదుకునేందుకు నిధులు కేటాయిస్తున్నామని చెప్తుంది కానీ ఆచరణలో రైతులకు ఎటువంటి మద్దతు లభించడం లేదన్నారు.

నేడు డిఎస్‌సి సెలక్షన్ జాబితా విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మెగా డిఎస్‌సిలో ఎంపికైన అభ్యర్థుల జాబితా సోమవారం విడుదల కానుంది. రాష్ట్ర ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్న విషయం తెలిసిందే. అభ్యర్థుల తుది ఎంపిక జాబితాను సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని మెగా డిఎస్‌సి కన్వీనర్ ఎంవి కృష్ణారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మెగా డిఎస్‌సి అధికారిక వెబ్‌సైట్ https://apdsc.apcfss.in లో అందుబాటులో ఉంచుతామని వెల్లడించారు.

ఎపిఎస్‌ఇబి ఎఇఇ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికైంది. అధ్యక్షులుగా పి ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎవిఎస్ సత్యనారాయణ, సహాధ్యక్షులుగా జి మల్లికార్జున ఆదివారం ఎన్నికయ్యారు. ఈ కమిటీ కాలపరిమితి 2027 వరకు ఉంటుంది. విద్యుత్ రంగ సంస్థల అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, సంఘాన్ని బలపరిచే కార్యక్రమాలు వంటి అంశాల్లో కృషి చేస్తామని నూతన కమిటీ వెల్లడించింది.

కార్మికుల సంక్షేమం పట్టని ప్రభుత్వం

ప్రజాశక్తి - సామర్లకోట

అధికారంలోకి వచ్చి 14 నెలలైనా కార్మికుల సంక్షేమాన్ని టిడిపి కూటమి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి, ఎపిబిసిఎల్ ఐఎంఎల్ డిపో హమాలీల యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె ఉమామహేశ్వరరావు విమర్శించారు. ఆదివారం కాకినాడ జిల్లా సామర్లకోటలోని భీమేశ్వర లయన్స్ క్లబ్ భవనంలో ఎపి బేవరేజెస్ హమాలీ వర్కర్స్ యూనియన్ 5వ రాష్ట్ర మహాసభలో సిఐటియు పతాకాన్ని బేవరేజెస్ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. ఈ సభలో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని 6.5 లక్షల మంది కార్మికులు ప్రయివేట్, ప్రభుత్వ గోదాముల్లో పని చేస్తున్నారని, వారి శ్రమ ఫలితంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రూ.కోట్ల ఆదాయం చేకూరుతోందని తెలిపారు. కానీ కార్మికుల భవిష్యత్తు కోసం మాత్రం ఒక్క రూపాయి కూడా బడ్జెట్‌లో కేటాయించకపోవడం దారుణమన్నారు.

పని ప్రదేశాలలో ప్రమాదాలు జరిగినా పట్టించుకునే నాథుడు లేడని తెలిపారు. కనీసం పని గంటలు, సెలవులు లేని పరిస్థితుల్లో హమాలీ కార్మికులు వెట్టిచాకిరీ చేస్తూ జీవిస్తున్నారన్నారు. కార్మికులందరూ ఐక్యమై ఉద్యమిస్తే పరిస్థితుల్లో మార్పు వస్తుందని, కార్మికులందరినీ ఒక తాటిపై తీసుకువచ్చి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ మహాసభకు రాష్ట్రంలోని 17 డిపోల నుంచి కార్మికులు పాల్గొన్నారు.

మహా సభలో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషుబాబ్జి, ఎపి బేవరేజెస్ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం మదన్‌మోహన్, రాష్ట్ర కార్యదర్శి విప్పర్తి కొండలరావు, ఉపాధ్యక్షులు ఎన్ ప్రసాదరావు, రామారావు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షునిగా విప్పర్తి కొండలరావు, కార్యదర్శిగా ఎం మదన్‌మోహన్ ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా కె ఉమామహేశ్వరరావు, కోశాధికారిగా బత్తుల కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ఎన్‌వి సుబ్బిరెడ్డి, ఎన్ ప్రసాద్‌రావు, రామారావు, మూర్తి, రాముడు, మల్లికార్జున్, సాంబయ్య, కార్యదర్శివర్గ సభ్యులుగా కొండలరావు, తిరు షేక్, శ్రీనివాస్, సూర్యచంద్ర, మణిప్రసాద్, పవన్‌కుమార్, సభ్యులుగా వి అప్పలరాజు, ఆర్ సుబ్బారాయుడు, చిన్న, ప్రశాంత్, మోహన్ రాములు ఎన్నికయ్యారు.

బాలికలను భారంగా పరిగణించడమే బాల్య వివాహాలకు కారణం

- హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్

జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చాలా కుటుంబాల్లో బాలికను బాధ్యతగా కాకుండా, భారంగా పరిగణిస్తారని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పేర్కొన్నారు. అందువల్ల వీలైనంత త్వరగా ఆడపిల్లలకు వివాహం చేసి పంపేస్తారని తెలిపారు. ఈ కారణంగానే బాల్యవివాహాలు అధికంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బాలికల సంరక్షణపై రాష్ట్ర స్థాయి సదస్సును ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ.. హింసాత్మక క్రమశిక్షణ అనుభవించే పిల్లల్లో మూడింట రెండు వంతులు శారీరక శిక్షకు, మానసిక దూషణలకు గురవుతున్నారని తెలిపారు. ప్రతి నలుగురు చిన్న పిల్లల్లో ముగ్గురు తమ సంరక్షకుల ద్వారా క్రమం తప్పకుండా హింసకు గురవుతున్నారని పేర్కొన్నారు. విద్యాశాఖ పోక్సో చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ముఖ్యంగా 9, 10 తరగతుల్లోని బాలురుకు పోక్సో చట్టంలోని నిబంధనల తీవ్రత గురించి అవగాహన కల్పించడం అవసరమన్నారు. లింగ వివక్ష తగ్గాలన్నారు. ఆడపిల్లలు, మగ పిల్లల కంటే ఎక్కువగా తల్లిదండ్రులకు సేవ చేయగలదని పేర్కొన్నారు. బాలికలను సంరక్షించడానికి 1981 లేక 1098 నెంబర్ల ద్వారా సహాయం పొందొచ్చని తెలిపారు. బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రేవతి మోహితేదరే మాట్లాడుతూ.. ఆర్టికల్ 15(3) ప్రత్యేకించి ఆడ పిల్లలు, మహిళల కోసం రూపొందించబడిందన్నారు. బాలికల సంరక్షణకు రాజ్యాంగపరమైన చట్టాలు ఉన్నాయన్నారు. జువైనెల్ జస్టిస్ కమిటీ (జెజెసి) జస్టిస్ సుజాత, జస్టిస్ రావినాథ్ తిల్హారి, జస్టిస్ చల్ల గుణరంజన్ తదితరులు ప్రసంగించారు. హైకోర్టు న్యాయమూర్తులు, ఇతర న్యాయాధికారులు, ఎన్‌జిఒలు, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాధవ్ వ్యాఖ్యలు గర్హనీయం

- సిపిఎం రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సారథ్య యాత్ర ముగింపు సభ పేరుతో అబద్ధాలు, అర్ధసత్యాలు చెబుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ రాష్ట్ర ప్రజలను మభ్యపుచ్చేందుకు ప్రయత్నించడం గర్హనీయమని సిపిఎం రాష్ట్ర కమిటీ పేర్కొంది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల ప్రజలకు, కార్మికులకు జరుగుతున్న నష్టాన్ని ఎప్పటికప్పుడు వివరించి వాటిని ఎదుర్కొనేందుకు ప్రజలను పోరాట పంథాలో నిలబెడుతున్న వామపక్షాలపై మాధవ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడించారు. ప్రత్యేక హోదాను తిరస్కరించి, విభజన హామీలను అమలు చేయ నిరాకరించిన బిజెపి కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్రానికి తీవ్ర హాని కలగజేసిందని విమర్శించారు. రాష్ట్ర ప్రజలను వంచిస్తున్నారని పేర్కొన్నారు. వామపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని మాధవ్ ఆరోపించడం తన మోసాన్ని కప్పిపుచ్చుకోవడానికే అని పేర్కొన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రత్యేక ప్యాకేజ్‌తో పురోభివృద్ధి చెందుతుందని మాధవ్ బుకాయిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.11,440 కోట్లు జిఎస్‌టి బకాయిలు, ఇతర పన్ను బకాయిల పేరుతో కేంద్రమే తిరిగి తీసుకోగా, బ్యాంకు రుణాలకు ఇంకొంత పోయిందని వివరించారు. ప్లాంట్ వర్కింగ్ క్యాపిటల్ గానీ, ఉద్యోగుల జీతాల నిమిత్తం గానీ అందులో ఖర్చు చేసిందేమీ లేదన్న నిజం మాధవ్‌కు తెలియదా? అని ప్రశ్నించారు. ఈ ప్యాకేజీ మూలంగా రెగ్యులర్ ఉద్యోగులకు గానీ, కాంట్రాక్టు కార్మికులకు గానీ ఒరిగిందేమీ లేకపోగా, 5 వేల మంది కాంట్రాక్టు కార్మికులను ఇప్పటికే తొలగించారని వివరించారు. విఆర్ఎస్ పేరుతో పర్మినెంటు ఉద్యోగులను, అధికారులను ఇంటికి పంపిస్తున్నారని తెలిపారు. తాజాగా ఇఒఐ అని చెబుతూ ముక్కలు ముక్కలుగా ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేయాలని ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఉక్కు ఫ్యాక్టరీకి కీలకమైన సొంత గనులను ఇన్నేళ్లుగా కేటాయించకుండా విశాఖ ఉక్కుపై కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా ఎందుకు వ్యవహరిస్తుందో మాధవ్ గానీ, ఆయనను సమర్థించే పెద్దలు గానీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని చెబుతున్న మాధవ్.. లోపభూయిష్ట నిర్మాణం మూలంగా డయాఫ్రమ్ వాల్, గైడ్‌బండ్ వంటి కీలక నిర్మాణాలు దెబ్బతింటే ఇప్పటి వరకు అందుకు బాధ్యులెవరో నిర్ణయించడం గానీ, జరిగిన నష్టానికి పరిహారం వసూలు చేయడం గానీ కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని పోలవరం అథారిటీ చేయలేదని విమర్శించారు. పైపెచ్చు వాటి నిర్మాణానికి రూ.900 కోట్ల ప్రజాధనాన్ని కాంట్రాక్టర్లకు కట్టబెట్టిందని పేర్కొన్నారు. ప్రాజెక్టు మూలంగా సర్వస్వం కోల్పోతున్న నిర్వాసితులు అందునా లక్షలాది మంది గిరిజనుల గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పట్టించుకోవడమే లేదని పేర్కొన్నారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ నిమిత్తం నిధులు కేటాయించడం తన బాధ్యతే కాదన్నట్లు కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రైవేటీకరణ అన్ని దేశాల్లో జరుగుతున్నదేనని, ఇక్కడా అంతేనని చెప్పుకొచ్చిన మాధవ్ ప్రైవేట్‌లో ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి, మహిళలు, వికలాంగులకు ఎటువంటి ఉపాధి లభించడం లేదని పేర్కొన్నారు. సామాజిక న్యాయం మంటగలిసిపోతోందన్న వాస్తవాన్ని మాధవ్ దాచిపెడుతున్నారని విమర్శించారు. ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రభుత్వ రంగాన్ని తమ అధికారాన్ని అడ్డు పెట్టుకొని కొద్దిమంది సంపన్నులకు అదీ పాలకపార్టీ అనుయాయులకు కట్టబెడుతున్న వైనాన్ని నిస్సిగ్గుగా సమర్థించడం మాధవ్‌కే చెల్లిందని విమర్శించారు. వామపక్షాలపై బురదజల్లే పనులు మానుకోవాలని హితవు పలికారు. మాయమాటలు చెప్పి ఎల్లకాలం జనాన్ని మోసగించలేరని బిజెపి నాయకులు గుర్తెరగాలని సూచించారు.

విజిలెన్స్ నివేదిక బహిర్గతం అయ్యేనా?

- అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలకు మీనమేషాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైసిపి ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు, ఆప్షన్-3 గృహ నిర్మాణాల్లో పెద్దయెత్తున అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నాయని విజిలెన్స్ శాఖ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్లు సమాచారం. ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి నెలదాటినా అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకుండా ప్రభుత్వంలోని ఓ 'కీలకనేత' తమ శక్తి యుక్తులన్నింటినీ దారబోస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. విజిలెన్స్ నివేదికను బహిర్గతం చేస్తే అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతోపాటు వారి నుంచి పెద్ద మొత్తంలో రికవరీలు చేయాల్సి ఉంటుందని ఈ నివేదికను ఉద్దేశపూర్వకంగానే తొక్కిపెట్టినట్లు తెలిసింది. అక్కడక్కడ మొక్కుబడిగా ఒకరిద్దరు చిరు ఉద్యోగులపై చర్యలు తీసుకున్నప్పటికీ భారీ తిమింగళాల జోలికి వెళ్లడం లేదనే విమర్శలు వస్తున్నాయి. అక్రమాలకు సంబంధించిన సమాచారం సిఎంఒకు చేరిన నేపథ్యంలో ఈ నెల 15, 16 తేదీల్లో జరగనున్న కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో సిఎం సంబంధిత శాఖ అధికారులకు చర్యలకు సంబంధించి స్పష్టమైన ఆదేశాలిస్తారనే ప్రచారం నడుస్తోంది. ప్రధానంగా గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఆప్షన్-3 ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా కృష్ణా, ఎన్‌టిఆర్, నెల్లూరు జిల్లాలతో పాటు పలు జిల్లాల్లో అవినీతి వెలుగులోకి వచ్చింది. రాయలసీమకు చెందిన ఓ వైసిపి మాజీ ప్రజా ప్రతినిధి సన్నిహితులకు సంబంధించిన రాక్రీట్ సంస్థ చేపట్టిన ఇంటి నిర్మాణాల్లో కూడా భారీగా అవినీతి జరిగినట్లు విజిలెన్స్ నివేదికలో పేర్కొన్నట్లు తెలిసింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించినప్పటికీ కూటమిలోని ఓ కీలక నేత సహకారంతో క్షేత్రస్థాయి ఇంజినీరింగ్ అధికారులపై ఒత్తిడి తెచ్చి రికవరీలు లేకుండా మేనేజ్ చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

వివిధ దశల్లో నిర్మాణాలు

కూటమి ప్రభుత్వం ఆప్షన్-3 ఇంటి నిర్మాణాలను వేగవంతం చేసేందుకు 25 మేజర్ ఏజెన్సీలను ఏర్పాటు చేసింది. ఆప్షన్-3 కింద 3.5 లక్షల ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని భావించినప్పటికీ ఆ నిర్మాణాలు 75 శాతం దాటలేదని సమాచారం. ఇందులో కూడా నూటికి నూరు శాతం పూర్తయిన ఇళ్లు సగం కూడా లేవని తెలిసింది. అత్యధికంగా వివిధ దశల్లో నిర్మాణాలున్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. నిర్మాణాలు పూర్తయినా, ఆయా కాలనీలకు మౌలిక వసతులు, విద్యుత్, రవాణా సౌకర్యం వంటి వాటి విషయంలో పెద్దగా ఆశించిన ఫలితాలు కనబడలేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జనగణనతో కులగణన

- బిసి సంఘాలు, రాజకీయ పార్టీల రౌండ్ టేబుల్ డిమాండ్
- స్థానిక సంస్థల్లో బిసిలకు సీట్ల కోసం ఐక్య ఉద్యమాలు

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ , వేదికపై ఎన్ రఘువీరారెడ్డి, బి తులసీదాస్ తదితరులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జనగణనతో పాటు సమగ్ర కులగణన చేపట్టాలని, ఆ ప్రాతిపదికన స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు సీట్లు కేటాయించాలని బిసి సంఘాలు, రాజకీయ పార్టీల రౌండ్ టేబుల్ డిమాండ్ చేసింది. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి వెనుకబడిన కులాల హక్కుల సాధన కోసం రాష్ట్రస్థాయి ఉద్యమం చేయాలని పిలుపునిచ్చింది. విజయవాడలోని గాంధీనగర్‌లో ఒక ఫంక్షన్ హాలులో బిసి సంఘాలు, రాజకీయ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనగణనతో కులగణన ఉద్యమం ఉధృతం చేసే క్రమంలో జెఎసిల ఏర్పాటు, అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందించడం, జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సులు నిర్వహించాలని నిర్ణయించారు. రౌండ్ టేబుల్‌కు అధ్యక్షత వహించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ.. బీహార్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో జనగణన సందర్భంగా కులగణన చేపట్టనున్నట్లు అక్కడి ప్రభుత్వాలు వెల్లడించాయని తెలిపారు. ఎన్‌డిఎ కూటమిలో ప్రధాన భాగస్వామిగా ఉన్న చంద్రబాబు ప్రభుత్వం ఒకవైపు బిసిలకు పెద్దపీట వేస్తామంటూనే, మరోవైపు కులగణనను చేపట్టడానికి ముందుకు రావడం లేదన్నారు. సిఎం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానం రిజర్వేషన్లను పొందుతున్న వర్గాలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు, మాజీ మంత్రి ఎన్ రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటికే మూడు రాష్ట్రాల్లో జనగణనతో కులగణనకు ముందుకొచ్చాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన కులగణన హామీని నిలబెట్టుకోవాలన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి తులసీదాస్ మాట్లాడుతూ.. జనగణనతోపాటు కులగణన చేయాలని, అది శాస్త్రీయంగా, చట్టబద్ధత కలిగి ఉండాలన్నారు. అప్పుడే బిసిల అభ్యున్నతికి ప్రభుత్వ విధానాల రూపకల్పన, ఆయా తరగతులకు విద్యా, ఉద్యోగ, రాజకీయ పదవులు విషయంలో ఎంత శాతం, ఏ విధమైన రిజర్వేషన్‌లు కల్పిస్తే సరైన విధంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ విధంగా జరిగితేనే ఏ న్యాయస్థానాలు ఈ నిర్ణయాలను కొట్టివేసేందుకు అవకాశం ఉండదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జనగణనతో కులగణనను తప్పనిసరిగా చేపట్టాలని డిమాండ్ చేశారు. బిసి సంఘం రాష్ట్ర నాయకులు కేశన శంకరరావు మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా చట్ట సభల్లో బిసిలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేలా కేంద్రంపై సిఎం చంద్రబాబు ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. సమాజ్‌వాదీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి వెంకటేశ్వర్లు, ఎపి విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు హనుమంతరావు, పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొలనుకొండ శివాజీ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల్లో బిసిలకు రిజర్వేషన్లు అమలు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం నీరుగారుస్తుందన్నారు. అఖిల భారత యాదవ సంఘం నాయకులు లాకా వెంగళ్రావు యాదవ్, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ జెవి సత్యనారాయణ మూర్తి, వైద్యులు వెంకటేశ్వరరావు, రజక సంఘం జాతీయ అధ్యక్షులు అన్నవరపు నాగమల్లేశ్వరరావు, నాయీ బ్రాహ్మణ జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె హనుమంతరావు, పద్మశాలి యూత్ అధ్యక్షులు మహేష్, బిసి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ క్రాంతి కుమార్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు, పి దుర్గాభవాని, రామవరప్పాడు సర్పంచి శ్రీదేవి, బిసి సంఘం నాయకులు అంబటి రామకృష్ణ, బహుజన ఫ్రంట్ నాయకులు కొరివి వినయ్ కుమార్ తదితరులు ప్రసంగించారు. తీర్మానాన్ని చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామాంజనేయులు ప్రతిపాదించగా, సమావేశం ఆమోదించింది. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు జల్లి విల్సన్, అక్కినేని వనజ, చేతివృత్తిదార్ల సమన్వయ కమిటీ కన్వీనర్ ఎం భాస్కరయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయండి

- ముఖ్యమంత్రికి టిడిపి ఎమ్మెల్సీల లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఉన్నత విద్యాసంస్థలకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని టిడిపి ఎమ్మెల్సీలు కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆ పార్టీ ఎమ్మెల్సీలు బి రామ్‌గోపాల్ రెడ్డి, వేపాడ చిరంజీవిరావు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, కంచర్ల శ్రీకాంత్, పి రాజశేఖర్ ఉమ్మడిగా ఆదివారం లేఖ రాశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై కొన్ని నెలలుగా కళాశాల యాజమాన్యాలు కలుస్తున్నాయని, ఆ అంశాలను ప్రభుత్వం దృష్టికి తాము ఎప్పటికప్పుడు తీసుకొస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్నత విద్యాసంస్థలు ఆర్థికంగా, పటిష్టంగా ఉన్నప్పుడే నాణ్యమైన విద్యను అందించి, కంపెనీల అవసరాలకు తగ్గట్టు విద్యార్థులను తయారు చేయడమవుతుందని తెలిపారు. గత వారం నుంచి కళాశాల యాజమాన్యాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. 2024-25 ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని కోరారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫీజుల విడుదల కేలండర్‌ను ప్రకటించాలని కోరారు.

కరేడు రైతుల పోరాటం ఆగదు

- బిసివై అధినేత బొడే రామచంద్ర యాదవ్

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

కరేడు రైతుల కోసం గ్రామం నడిబొడ్డున ఆమరణ నిరాహారదీక్ష చేస్తానని బిసివై పార్టీ అధ్యక్షులు బొడే రామచంద్ర యాదవ్ తెలిపారు. కరేడు రైతులకు మద్దతుగా ఆయన ఆదివారం గ్రామంలో పర్యటించారు. పెద్ద ఎత్తున రైతులు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచంద్రయాదవ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలోనే కరేడులో అవినీతికి బీజం పడిందన్నారు. పోలీసులు ఎన్ని ఆంక్షలు పెట్టినా కరేడు ఉద్యమం ఆగదని తేల్చి చెప్పారు. రాష్ట్రంలో లక్ష ఎకరాల భూములు తీసుకున్నారని, అక్కడ ఎన్ని పరిశ్రమలు ఏర్పాటు చేశారో ముందు ప్రకటించాలని ప్రశ్నించారు. బాధితులకు అండగా నిలిచే హక్కును ప్రజాస్వామ్యం కల్పించినా అందుకు అనుమతి ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. పోలీసులను ప్రజల భద్రతకు, స్వేచ్ఛా వాయువులు పీల్చేందుకు ఉపయోగించాల్సింది పోయి దోపిడీదారులు, అరాచక శక్తులకు అండగా నిలిచేందుకు వినియోగించడం దారుణ మన్నారు. కరేడు రైతుల నుంచి బలవంతంగా సెంటు భూమిని కూడా తీసుకోలేరని హెచ్చరించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇండోసోల్ కంపెనీ వాళ్లను గజదొంగలుగా సిఎం చంద్రబాబు సహా కొందరు టిడిపి నేతలు అభివర్ణించారని, అధికారంలోకి రాగానే వారిపై ప్రేమ పుట్టుకువచ్చిందని ఎద్దేవా చేశారు.

గురజాడ గృహాన్ని సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దాలి

- జెవివి రాష్ట్ర మహాసభలో పలు తీర్మానాలు

ప్రజాశక్తి - విజయనగరంటౌన్, కంటోన్మెంట్

మహాకవి గురజాడ అప్పారావు నివాసాన్ని సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దాలని, తక్షణమే ప్రభుత్వం ఆ గృహాన్ని పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని, గురజాడ పేరుమీద సాంస్కృతిక విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని జెవివి రాష్ట్ర మహాసభ తీర్మానించింది. జన విజ్ఞాన వేదిక 18వ రాష్ట్ర మహాసభ ఆదివారం ముగిసింది. గురజాడ అప్పారావు ప్రాంగణం (జిల్లా పరిషత్ కార్యాలయం ప్రాంగణం)లో రెండు రోజుల పాటు ఘనంగా జరిగిన జరిగిన మహాసభలో జెవివి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గేయానంద్ అధ్యక్షతన పది తీర్మానాలు చేశారు. ప్రైవేటీకరణ, సరళీకరణ, కాషాయీకరణకు కారణమవుతున్న నూతన విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని, మహిళలకు రక్షణ కల్పించి, చట్టాలను పక్కాగా అమలు చేయాలని, ప్రజలకు మెరుగైన వైద్యమందించాలని, ప్రతి జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేసి నడిపించాలని, ప్రైవేటు, కార్పొరేట్ వైద్యశాలలు, వైద్య కళాశాలలపై నియంత్రణ ఉండాలని, వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని, మూఢనమ్మకాలు నిరోధక చట్టాన్ని తీసుకురావాలని, పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని పలువురు నాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాలను ప్రతినిధులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం పాలకులు కృషి చేయాలని, మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని తీర్మానించారు.

శాస్త్ర విజ్ఞాన ప్రచారం ఉధృతంగా సాగాలి : ఆశా మిశ్రా

సామాజిక, రాజకీయ, ఆర్థిక సాంస్కృతిక పరిణామాల నేపథ్యంలో శాస్త్ర విజ్ఞానం ప్రచారాన్ని మరింతగా ముందుకు తీసుకెళ్లాలని ఆల్ ఇండియా పీపుల్స్ సైన్స్ నెట్వర్క్ జనరల్ సెక్రెటరీ ఆషా మిశ్రా పిలుపునిచ్చారు. ఎఐపిఎస్‌ఎన్ ఆశించిన దాని కంటే జెవివి మరింత కృషి చేస్తోందన్నారు. సైన్సుపై దాడి జరుగుతున్న నేపథ్యంలో మన కార్యక్రమాలను మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. చెకుముకి ఎడిటర్, జెవివి ఉమ్మడి రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎ.రామచంద్రయ్య మాట్లాడుతూ డిజిటల్ మీడియా ద్వారా కుహనా సైన్స్ వేగంగా సాగుతోందన్నారు. దీన్ని అరికట్టాలని, డిజిటల్ మీడియా ద్వారా మన వాయిస్‌ను పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు పి.రామ్మోహన్ సౌహార్ధ సందేశాలు ఇచ్చారు.

ఆకట్టుకున్న సైన్సు వాక్

జెవివి రాష్ట్ర మహాసభలో భాగంగా విజయనగరంలో వందలాది మంది సైన్స్ వాక్ నిర్వహించారు. జెవివి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గేయానంద్, మాజీ ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణ రావు జెండా ఊపి వాక్‌ను ప్రారంభించారు. ఎంఆర్ కళాశాల సమీపాన గురజాడ అప్పారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురజాడ నివాసాన్ని ప్రభుత్వం పరిరక్షించి, సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దాలని డిమాండ్ చేశారు. లండన్‌లో షేక్ స్పియర్ స్మారక కేంద్రాన్ని నిర్మించినట్లు గురజాడ నివాసాన్ని కూడా తీర్చిదిద్దేందుకు విద్యాశాఖ మంత్రి లోకేశ్ చర్యలు తీసుకోవాలని కోరారు. గురజాడ అప్పారావు జయంతి, వర్ధంతులను రాష్ట్ర పండగగా జరపాలని డిమాండ్ చేశారు. ఆయన పేరు మీద గురజాడ సాంస్కృతిక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. గురజాడ నివాసాన్ని, సంగీత కళాశాలను ప్రతినిధులంతా సందర్శించారు. కార్యక్రమంలో జెవివి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎంవిఎన్ వెంకటరావు, రమణ ప్రభాత్, నాయకులు చీకటి దివాకర్, వి.రాజ్ గోపాల్, సమత విభాగం రాష్ట్ర కన్వీనర్ జి.నిర్మల, జెవివి రాష్ట్రనాయకులు, మహాసభకు వచ్చిన ప్రతినిధులు, విద్యావేత్తలు, మేధావులు, కవులు, కళాకారులు పాల్గొన్నారు.

జెవివి సైన్స్ వాక్‌ను ప్రారంభిస్తున్న మాజీ ఎంఎల్‌సిలు డాక్టర్ గేయానంద్, కెఎస్.లక్ష్మణరావు

బల్క్‌డ్రగ్ పార్కుకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న మత్స్యకారులు

బల్క్ డ్రగ్ పార్కుతో మా పొట్టకొట్టొద్దు

- రాజయ్యపేటలో మత్స్యకారుల ఆందోళన

ప్రజాశక్తి - నక్కపల్లి (అనకాపల్లి)

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలోని మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ మత్స్యకారులు మండుటెండలో ఆదివారం ఆందోళన చేశారు. బల్క్‌డ్రగ్ పార్కుకు వ్యతిరేకంగా శాంతియుతంగా రిలే నిరాహార దీక్షలు చేపట్టేందుకు ఆ గ్రామంలో ఆదివారం మత్స్యకారులు టెంటు వేసుకునేందుకు పూనుకున్నారు. పోలీసులు హుటాహుటిన అక్కడకు వచ్చి దీక్షలకు అనుమతి లేదంటూ టెంటు వేయడాన్ని అడ్డగించారు. టెంటు ప్రాంతంలో పోలీసు వాహనాన్ని నిలిపారు. ఈ క్రమంలో వాగ్వాదం చోటుచేసుకుంది. బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేస్తే తమ జీవనోపాధి పూర్తిగా దెబ్బతింటుందని, తమ ఉనికికే ప్రమాదమని, అందుకే తమ ఊరిలో ఆందోళన చేపడుతున్నామని, ఇక్కడకు మీరెందుకు వచ్చారంటూ పోలీసులను నిలదీశారు. వారికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం అప్పలరాజు మద్దతు తెలిపి మాట్లాడారు. పోలీసుల దౌర్జన్యం నశించాలన్నారు. బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటును ఆది నుంచీ మత్స్యకారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే హెటిరో డ్రగ్స్ కంపెనీ వెదజల్లే కాలుష్యం కారణంగా రాజయ్యపేట గ్రామంలో పలువురు కేన్సర్, ఇతర జబ్బుల బారిన పడి మృత్యువాత పడ్డారన్నారు. సముద్రపు నీరు కలుషితమవడంతో మత్స్య సంపద నశించి మత్స్యకారులు ఉపాధి కోల్పోయారని తెలిపారు. హోం మంత్రి అనిత నియోజకవర్గంలో పోలీసులు ప్రజా హక్కులను కాల రాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు పిక్కి సత్తయ్య, మత్స్యకార నాయకులు ఎరిపల్లి నాగేష్, ఎం మహేష్ బాబు, జి సోమేశ్వరరావు, ఎం సూరిబాబు, డి నానాజీ, బైరాగిరాజు పాల్గొన్నారు. నక్కపల్లి, ఎస్ రాయవరం సిఐలు కుమారస్వామి, రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసు బలగాలు పెద్ద సంఖ్యలో మోహరించినా ఆందోళనకారులు బెదరలేదు.

సచివాలయం పరిసరాల్లో బందోబస్తు పెంపు

- 18 నుంచి అసెంబ్లీ సమావేశాలు
- నేడు రేపు కలెక్టర్ల సదస్సు,19న డిఎస్‌సి సభ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

వెలగపూడి సచివాలయంలో సోమ, మంగళవారాల్లో జరగనున్న జిల్లా కలెక్టర్ల సమావేశం, 18 నుంచి అసెంబ్లీ సమావేశాలు, 19న డిఎస్‌సి అభ్యర్థుల అభినందన సభ జరగనున్న నేపథ్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాట్లను గుంటూరు జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ ఆదివారం పరిశీలించారు. రెండు రోజుల పాటు వెలగపూడి సచివాలయంలో జరగనున్న కలెక్టర్ల సదస్సుకు సంబంధించి 5వ బ్లాక్‌లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి, వివిఐపి, విఐపిలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఎక్కడికక్కడ భారీ కేడింగ్‌తో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ నెల 18న సచివాలయంలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మంత్రులు, ప్రజా ప్రతినిధుల రాకపోకల మార్గాలను, పార్కింగ్ ప్రదేశాలను, మీడియా పాయింట్ వంటి పలు ప్రదేశాలను పరిశీలించి, తగిన ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ నెల 19న వెలగపూడి సచివాలయం వెనుక భాగంలో నిర్వహించే డిఎస్‌సి అభ్యర్థులకు నియామక పత్రాల అందజేత కార్యక్రమ నిర్వహణ ప్రదేశాన్ని పరిశీలించి, కార్యక్రమానికి పలు ప్రాంతాల నుండి వచ్చే వాహనాల రాకపోకల మార్గాలను, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి తగిన బందోబస్తు ఏర్పాట్లను చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పలువురు డిఎస్‌పిలు, సిఐలు పాల్గొన్నారు.

సచివాలయంలో బందోబస్తును పరిశీలిస్తున్న గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

పెట్టుబడిదారుల దురాశ వల్లే పర్యావరణానికి విఘాతం

- అభివృద్ధి పేరుతో అటవీ, తీర ప్రాంతాల్లో విధ్వంసకర చర్యలు
- శాస్త్రీయ విజ్ఞానంతోనే వీటన్నింటికీ అడ్డుకట్ట
- జెవివి మహాసభలో మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

కార్పొరేట్ పెట్టుబడిదారుల అవధులులేని దురాశ వల్లే పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతోందని మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ అన్నారు. ప్రజల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించడం ద్వారానే వీటికి అడ్డుకట్ట వేయడం సాధ్యమౌతుందని వివరించారు. విజయనగరంలోని గురజాడ అప్పారావు ప్రాంగణం (జిల్లా పరిషత్ కార్యాలయ ప్రాంగణం)లో జరిగిన 18వ రాష్ట్ర మహాసభలో భాగంగా రెండో రోజు ఆదివారం 'పర్యావరణ పరిరక్షణ' అనే అంశంపై ఎంవిఎస్ శర్మ మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ అనగానే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ప్లాస్టిక్ నిషేధం, మరుగుదొడ్ల వినియోగం, మొక్కలు నాటడం వంటి చర్యలు మాత్రమే కాదన్నారు. అభివృద్ధి పేరిట అటవీ ప్రాంతాల్లో ఖనిజాలు తవ్వకం, నదుల్లో పరిమితికి మించి ఇసుక తవ్వకాలు చేపట్టడం వల్ల జీవన నదులు, గెడ్డలు అంతరించిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఒడిశా అడవుల్లో ఖనిజాల తవ్వకం వల్ల ఇప్పటికే శ్రీకాకుళం, పార్వతీపురం, విజయనగరం జిల్లాల్లో ఏనుగులు, పులులు జనావాసాల్లోకి వస్తున్నాయని. దీనివల్ల అటు వన్యప్రాణులు, ఇటు జనం అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.

విశాఖ మన్యంలో తలపెట్టిన బాక్సైట్ తవ్వకాలను 20 ఏళ్లగా స్థానిక గిరిజనులు అడ్డుకుంటున్నారని, లేకుంటే ఈ పాటికే ఉత్తరాంధ్రలోని అనేక జీవనదులు ఇంకిపోయేవని అన్నారు. ఎక్కడికక్కడ చెట్లు నరికేయడం, పారిశ్రామిక కాలుష్యం వంటి కారణంగా వాతావరణంలో వచ్చిన మార్పులు వల్ల ఒకేసారి 200 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైపోతోందని అన్నారు. కొన్ని పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యం వల్ల ఇప్పటికే ఓజోన్ పొర దెబ్బతినిందని, దీంతో అధిక వేడి అనుభవించాల్సిన పరిస్థితి వస్తోందని వివరించారు. ఇది పర్యావరణ పరిరక్షణకు సవాలుగా మారుతోందన్నారు. ఇది చాలదన్నట్టు తాజాగా తీర ప్రాంతంలో సిఎం చంద్రబాబు శాండ్ మైనింగ్‌కు అత్యుత్సాహం చూపుతున్నారని విమర్శించారు. ఇదే జరిగితే సముద్ర జలాలు పంట పొలాల్లోకి వచ్చేస్తాయన్నారు. వాటి గురించి ప్రశ్నించినవారి నోరు కట్టడిచేసేందుకు గ్రీన్ ఫీల్డ్ రహదారులు, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు, గ్రీనరీ డెవలప్ మెంట్ అంటూ ప్రభుత్వాలు ప్రజలను మభ్యపెడుతున్నాయని విమర్శించారు. దేశంలో సైన్స్ ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ దాన్ని ప్రకృతిపై ప్రయోగిస్తే, ప్రకృతి కూడా మానవాళిపై ప్రతికారం తీర్చుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా పీపుల్స్ సైన్స్ నెట్‌వర్క్ జనరల్ సెక్రెటరీ ఆషామిశ్రా జెవివి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

జెవివి మహాసభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ

IBPS REASONING QUESTION PAPER

P. Moulali reddy
Director...
Sri guru raghavendra bank coaching centre, nandyal,
9849546044

Directions-(1-3) Read the following data carefully and answer the given below.
Ram walked 4m east from his home. Then he turned right and walked 2m and turned left and walked 3m. Again, he turned left and walked 4m and turned right and walked 3m to reach the shop. From the shop, he walked 8m south and turned right and walked 10m. Finally, he turned left and walked 3m to reach the restaurant.

1) What is the direction of the restaurant from his home?
a) Southwest b) Southeast c) North
d) South e) Northeast

2) What is the distance travelled by Ram from the shop to the restaurant?
a) 22m b) 18m c) 23m d) 21m e) 20m

3) If Hospital is 5m to the north of the Restaurant, what is the distance between Ram's home and the hospital?
a) 5m b) 4m c) 6m d) 7m e) 3m

Directions-(4-8) Read the following data carefully and answer the given below.
Eight persons P, Q, R, S, T, U, V and W were seated around a circular table facing the centre. The distance between any two neighbouring persons was the same.P was seated opposite to Q who was 2nd to the left of W.T was 3rd to the left of S. S was seated beside W.V was neighbouring T and was opposite to P's neighbour.R was not neighbouring T.

4) What was the position of U with respect to the one seated opposite to R?
a) Immediate left b) Immediate right
c) Second to the left d) Second to the right
e) U was opposite to R

5) How many persons were seated between P and S when counted from the left of P?
a) None b) One c) Two
d) Three e) Cannot be determined

6) Who among the following was 2nd to the left of the one seated opposite to U?
a) Q b) R c) W d) V e) T

7) If all the persons were rearranged alphabetically from P, starting from the left of P in the clockwise manner then how many persons (apart from P) will remain at their original positions?
a) None b) One c) Two
d) Three e) More than three

8) In which of the following groups, is the 3rd person seated neighbouring the 1st and the 2nd person?
a) PWR b) URW c) VQS
d) TQU e) None of the above

9) In each of the questions below are given some statements followed by some conclusions. You have to take the given statements to be true even if they seem to be at variance from commonly known facts. Read all the conclusions and then decide which of the given conclusions logically follows from the given statements disregarding commonly known facts.
Statements: All shoes are mows.Some mows are pins. All pins are tins. Conclusions:
I. Some tins are shoes. II. Some tins are mows.
a) If only Conclusion I follows.
b) If only Conclusion II follows.
c) If either Conclusion I or II follows.
d) If neither Conclusion I nor II follows.
e) If both Conclusions I and II follow.

10) In each of the questions below are given some statements followed by some conclusions. You have to take the given statements to be true even if they seem to be at variance from commonly known facts. Read all the conclusions and then decide which of the given conclusions logically follows from the given statements disregarding commonly known facts.
Statements: Some guts are archs.
Some archs are paws. All backs are guts.
Conclusions: I. Some backs are archs.
II. No arch is a back.
a) If only Conclusion I follows.
b) If only Conclusion II follows.
c) If either Conclusion I or II follows.
d) If neither Conclusion I nor II follows.
e) If both Conclusions I and II follow.

11) In each of the questions below are given some statements followed by some conclusions. You have to take the given statements to be true even if they seem to be at variance from commonly known facts. Read all the conclusions and then decide which of the given conclusions logically follows from the given statements disregarding commonly known facts.
Statements: All guns are shoots.
No shoot is a boot. All boots are bulbs.
Conclusions: I. Some bulbs are boots.
II. No boot is a gun
a) If only Conclusion I follows.

b) If only Conclusion II follows.
c) If either Conclusion I or II follows.
d) If neither Conclusion I nor II follows.
e) If both Conclusions I and II follow

12) Using 3rd,6th,8th and 9th letter of the word 'APOCALYPTIC', a meaningful word is formed. What will be the first letter of the word? If no meaningful word can be formed, then mark 'X' and if more than one meaningful word is possible then mark 'Y'.
a) X b) Y c) A d) T e) P

Directions-(13-15) Read the following data carefully and answer the given below.
A certain number of persons were seated in a linear row facing north. The information about only a few of them is known. No two known persons were seated together according to the given information.
A was seated second to the right of D. F was seated exactly in between A and B. E was seated fourth to the left of A. Seven persons were seated between B and D. Two persons were seated between B and C. C was seated second from the end.

13) How many persons were seated to the right of E?
a) 15 b) 16 c) 14 d) 12 e) 13

14) What was the position of C with respect to F?
a) Seventh to the left b) Seventh to the right
c) Sixth to the left d) Sixth to the right
e) Fifth to the right

15) If one person was seated between A and K, then what is the position of F with respect to K?
a) Immediate left b) Immediate right
c) Second to the left d) Second to the right
e) Third to the left

16) If obey is related to comply then Prohibit is related to?
a) Allow b) Permit c) Forbid
d) Disagree e) Distinguish

Directions-(17-21) Read the following data carefully and answer the given below.
Nine friends - A, B, C, D, E, F, G, H, and I were born on different months from January to September in the same year. No two persons were born in the same month.
C was born in the month which has 30days. F was born before March. Two persons were born between G and F. Four persons were born between B and C. E was born before C. No one was born between A and G. Three persons were born between A and H. D was born immediately after H

17) How many persons were born between B and I?
a) Four b) Two c) Three d) One e) Five

18) The number of persons who were born before E was twice that of the number of persons who were born after _____
a) G b) I c) H d) A e) D

19) Four of the following pair were in a certain group, which of the following that does not belong to that group?
a) BE b) DI c) GE d) GI e) FB

20) Who was born immediately before H?
a) B b) I c) C d) F e) A

21) Which of the following statement is/are false?
a) Three persons were born between B and G
b) Other than the given options
c) Two persons were born between A and I
d) E was born immediately before A
e) G was born immediately after C

Directions-(22-24) Read the following data carefully and answer the given below.
G is the only daughter of B. E is the sister of C. C and F were of the same gender. A is father-in-law to E. D is the grandson of F. F is married but neither to G nor E. Every married couple in a family had a child.

22) How C is related to D?
a) Sister b) Brother c) Uncle
d) Aunt e) Niece

23) If B is nephew to J, then how A is related to J?
a) Son b) Brother
c) Brother-in-law d) Sister-in-law
e) Cannot be determined

24) Four of the following were in a certain group, which of the following that does not belong to that group?
a) B b) G c) F d) C e) E

25) If FIRE is written as EHQD then how SNOW would be written in the same code?
a) RMKV b) GJSF c) RMNV
d) GMSV e) RKMV

Directions-(26-30) Consider the alphanumeric string given below consisting of letters, numbers and symbols and answer the questions that follow based on the given steps:

26) based on the given steps: How many such letters which come before L in the English alphabetical series are there in the string which are immediately succeeded by a symbol?
a) Three b) One c) Two
d) None e) More than three

27) What is the sum of all the numbers which are immediately followed by a vowel?
a) 9 b) 17 c) 12 d) 5 e) 13

28) How many such symbols are there which are immediately preceded by a vowel and immediately followed by a number?
a) One b) Three c) More than three
d) Two e) None

29) Which of the following elements has as many letters to their right as the number of letters to the element '?' has its left?
a) P b) ? c) None of the given
d) ± e) X

30) Which of the following words can be formed by some of the letters to the right of the number '5' in the given string?
a) MAP b) FAX c) PEAR d) MOP
e) None of the given

Directions-(31-35) Study the following information and answer the given questions.
Six people are living in a three-storied building with floor numbered 1 to 3 from the bottom to the top. Each floor has two flats numbered 1 and 2 where flat 1 is to the left of flat 2 and only one person is living in each flat.
O lives in the even numbered flat on the topmost floor. X lives in a flat immediately above the flat in which K lives. A's flat is immediately above the flat in which V lives. C lives on the lower-most floor. X does not live on the topmost floor.

REASONING ABILITY					
1	a	11	e	21	e
2	d	12	e	22	d
3	b	13	c	23	c
4	c	14	d	24	a
5	c	15	b	25	c
6	d	16	c	26	c
7	b	17	e	27	a
8	a	18	c	28	d
9	b	19	e	29	e
10	c	20	b	30	e



ప్రజాశక్తి
www.prajasakti.com
facebook/prajasakti, twitter/prajasakti

అక్షరం

"తను చెప్పదలచుకున్న సంగతి తనకే స్పష్టంగా తెలీనప్పుడు, తన చాతగాని తనాన్ని, అర్థ అస్పష్టతనీ ఛందస్సు చీరల వెనకా, అలంకారాల మధ్యా, కఠిన పదాల బురఖాల్లోనూ దాచి మోసగించాలని చూస్తాడు కవి. ముఖ్యంగా సహజ సౌందర్యం తక్కువైనప్పుడు!"
– చలం

మూలాల్లోంచి ...

కొయ్యి నేను కొరివి నేను
అడివి నేను ఆయుధం నేను
మిన్ను నేను మన్ను నేను
వరివెన్ను నేను మెతుకు నేను
మట్టి బతుకు నేను
శక్తి నేను చెమట నేను
శత్రువు శృంగభంగం
చేయగల యుక్తి నేను
గళం నేను బలం నేను
అనాది దౌర్జన్యాలకు
చరమగీతం పాడే
తొలి శంఖారావం నేను!
అవును ...
కాలాన్నీ పరిగెత్తించే రౌతు నేను
మాగాణులు పండించే రైతు నేను
మరి దేశపు వెన్నెముక నేను
ఆది వాసీ నేను
ఈ దేశం మూలవాసి నేను
ఆయువు పట్టు నేను
అడిగే ప్రశ్న నేను
బిగిసిన పిడికిలినేను
ఒక జయ జయ
మహా నినాదం నేను ...

– లోసారి సుధాకర్
99499 46991

వేలు తెగింది!

కూరగాయలు తరుగుతుంటే
వేలు తెగింది!
లావాలా చిమ్మిన రక్తంతో
కళ్ళు భయాన్ని అద్దుకున్నాయి

వంట కుంటి నడక మొదలుపెట్టింది
మణికట్టుపై ముళ్ళు
పరుగాపలేదు
చిన్న గాయమే అయినా
బాధ గట్టిగా పొడిచింది

'వంట అయిందా?'
అన్న అరుపు
చెవులను పురుగులా కుట్టింది

వేలు చూపించినా
ముఖంలో భావం మారలేదు

కత్తికే కాదు, మీసానికీ
ఆమె అంటే లోకువే!

– పద్మావతి రాంభక్త
99663 07777

ఏరుకుంటూనే ఉన్నాను!

విడిపోతున్న మనుషుల్లో
కలిసుండే వారిని ఇష్టపడి
ఏరుకుంటూనే ఉన్నాను
పరుషమైన మాటల మధ్య
మృదువైన పదబంధాల కోసం కోసం
కష్టంగానైనా సరే
వెతుక్కుంటూనే ఉన్నాను
జీవితమనే అద్దంలో
మంచి దృశ్యాల కోసం
గాలిస్తూనే ఉన్నాను
దిగజారుతున్న విలువల్లో
ఎగబాకుతున్న మంచితనానికి
ఆసరా ఇచ్చి పైకి తెస్తున్నాను
రెండు కాళ్ళపై
నడుస్తున్న జీవుల్లో
మనుషుల్ని జల్లెడ పడుతున్నాను
రాళ్ళూ రప్పల మధ్య
అందమైన గులకరాళ్ళ కోసం
వేట కొనసాగిస్తున్నాను
జీవితంలో వడివడిగా
పరుగెడుతున్న రోజుల్లోంచి
నచ్చినవాటిని నిక్షిప్తం చేస్తున్నాను

– జంధ్యాల రఘుబాబు
98497 53298

ఇది విప్లవమేనా?!

ఆకలి
ఆగమంటే ఆగదు
మండుతున్న ప్రేవుల్లో
రణనినాదాలు చెలరేగుతాయి

ఉపాధి లేక
అసంతృప్తి అంతర్లీనంగా రగులుతుంటే
కప్పిపెట్ట ఎవరి తరం?

వ్యవస్థ నిండా
అవినీతి పేరుకుపోతుంటే
ఆమోదిస్తున్నారనుకునే పాలకులకు
హెచ్చరిక జారీ కాబోతుందనే సంకేతం

అహంకారం జూలు విదిల్చి
ప్రజాస్వామ్యాన్ని నీరుగార్చే ప్రయత్నాలు
కొద్దోగొప్పో సోషల్ మీడియా
బువ్వ పెడుతుందనుకున్న జనం
వ్యసనమో నిజమో తేల్చే సమయం లేదు
తెలిసిందల్లా యువతరం బుర్రల్లో
తిరుగుబాటు ధ్వని

రాజ్యమంతా వ్యాపించిన నిరసన జ్వాలలు
అధికార మదానికి చరమ గీతాలు
హింసా అహింసా మధ్యే మార్గాలు లేవు
అగ్ని కీలల్లో పాలక భవనాలు
తరిమి తరిమి కొట్టారు
రోజుల్లోనే ఎంతటి మార్పు!

అది మౌలిక మార్పో కాదో
ఇదమిత్థంగా తేలదు
ఆంక్షలు దాటిన తరం ఆకాంక్షలు నెరవేరునో లేవో
కాలం వంతెన మీద సయ్యాటలే!

– మంజుల.సిహెచ్
chmanjulagp@gmail.com

అభ్యుదయ కలం యోధుల గురువు

సందర్భం

జీవితం పట్ల, జీవితాన్ని విలువైనదిగా మార్చే మనుషుల పట్ల, భాషల పట్ల, కవిత్వం పట్ల ఆచార్య రోణంకి అప్పలస్వామిది అమితమైన ప్రేమ. మంచి కవిత్వానికి పులకించిపోయే హృదయం. అందుకేనేమో ఆయన భాషల పరిధులు దాటి జీవిత పర్యంతం ఉత్తమ కవిత్వాన్ని అన్వేషిస్తూ, ఆస్వాదిస్తూ, తాను అందుకున్న కవిత్వ రససిద్ధిని శిష్యులకూ, స్నేహితులకూ పరిచయం చేస్తూ పంచిపెడుతూ బతికారు. జ్ఞాన సముపార్జనలోనే అతనికి ఆనందం దక్కింది. సాహిత్యమే అతని జీవిత పరమావధిగా నిలిచింది.

ప్రొఫెసర్ వార్డ్ రాసిన 'ట్వంటీయత్ సెంచరీ లిటరేచర్' అనే గ్రంథంలో కవిత్వం నా మతం అన్న మాటొకటి చదివినప్పటి నుంచి ఆయన కూడా 'కవిత్వమే నా మతం' అని నిశ్చయించుకున్నారు. 1935లో వెలువరించిన తన తొలి ఆంగ్ల కవితా సంపుటి 'సాంగ్స్ అండ్ లిరిక్స్' కోసం తానే రాసుకున్న ముందుమాటలో ఈ విషయం ప్రకటించారు. టెన్నిసన్ రాసిన 'యులిసిస్' అనే పొడుగు పద్యంలో 'టు ఫాలో నాలెడ్జ్ లైక్ ఎ సింకింగ్ స్టార్' అంటాడు. ఈ కావ్యంలో నాయకుని పాత్ర జ్ఞాన పిపాసకు ప్రతీక. ఆచార్య రోణంకి కూడా అచ్చంగా అదే కోవకు చెందిన వ్యక్తిగా కనిపిస్తారన్నది ఆయన జీవిత గమనాన్ని దగ్గరగా పరిశీలించినవారి మాట.

ఆచార్య రోణంకి అప్పలస్వామి కళింగాంధ్రలో పుట్టిన ఒక గొప్ప సాహితీ తేజం. 1909 సెప్టెంబరు 15వ తేదీన ప్రస్తుత శ్రీకాకుళం జిల్లా టెక్కలి సమీపంలోని ఇజ్జువరం అనే గ్రామంలో జన్మించారు. సొంత గ్రామంలో తండ్రి స్థాపించిన పాఠశాలలో చదువు మొదలుపెట్టి, టెక్కలి బోర్డు హైస్కూల్లో చదివారు. విజయనగరం మహారాజా కళాశాలలో బిఏ పూర్తి చేశారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుంచి ఆంగ్ల సాహిత్యంలో ఎంఏ పట్టా అందుకున్నారు. 1934లో విజయనగరం మహారాజా కళాశాలలో తొలుత ఇంగ్లీష్ ట్యూటర్‌గా కెరీర్ ప్రారంభించారు. బోధకుడిగా సుమారు ముప్పయ్యేళ్లపాటు పనిచేసి శాఖాధిపతిగా రిటైరయ్యారు. ఆంగ్ల భాషలో ఉత్తమ బోధకుడిగా, పలు భాషల్లో నిష్ణాతుడిగా అప్పటికే ఖ్యాతి పొందిన రోణంకి వారికి ఆంధ్రా యూనివర్సిటీలో బోధన చేయమని ఆహ్వానం లభించింది. యుజిసి అమెచ్యూర్ (ఎమిరిషస్) ప్రొఫెసర్‌గా నియమించింది.

తెలుగు నేల మీద బహు భాషా కోవిదులుగా ప్రసిద్ధి పొందిన ముగ్గురు వ్యక్తులున్నారు. వారు : తెలంగాణలో పుట్టిన



రోణంకి అప్పలస్వామి

మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, రాయలసీమ గడ్డ మీద ఊపిరి పోసుకున్న పుట్టపర్తి నారాయణచార్యులు, కళింగాంధ్ర భాషా కేతనమై నిలిచిన ఆచార్య రోణంకి అప్పలస్వామి. ఆచార్య రోణంకి ఇంగ్లీషు, ఫ్రెంచ్, స్పానిష్, గ్రీక్, హిబ్రూ, ఇటాలియన్ మొదలైన ఆరు యూరోపియన్ భాషలను అధ్యయనం చేశారు. ఆయా భాషల్లో కొన్ని కవితలు రాశారు. కొన్ని అనువాదాలు కూడా చేశారు. గ్రామఫోన్ ప్లేట్లు పెట్టుకొని వింటూ పరభాషల్లో నైపుణ్యం సంపాదించగలిగారు. హిందీ, ఒడియా, కన్నడం, బెంగాలీ వంటి భారతీయ భాషల్లో సైతం అనర్గళంగా మాట్లాడే శక్తి సొంతం చేసుకున్నారు.

తెలుగు సాహిత్యంపై ముఖ్యంగా తన కాలపు తెలుగు కవిత్వంపై సాధికారికమైన వ్యాసాలు ప్రకటించారు. ఉపన్యాసాలు, పీఠికలు, ఆకాశవాణి ప్రసంగాలు అందించారు. అనేక దినపత్రికల్లోనూ, ప్రత్యేక సంచికల్లోనూ రోణంకి వారి వ్యాసాలు ప్రచురితమయ్యాయి. ఆయన రాసిన వాటిని గానీ, వినిపించిన వాటిని గానీ భద్రపరచడం పట్ల ఏనాడూ శ్రద్ధ చూపలేదు. ఆస్వాదిస్తూ కవిత్వం చదవడంలో ఆయన నిత్య విద్యార్థి. ఆంగ్లోపన్యాసకునిగా ఆయన తరగతులు నిర్వహించే తీరు ఎంతో ప్రత్యేకంగా ఉండేదని అతని శిష్యులు చెబుతుంటారు. కవిత్వ బోధనంటే ప్రతి పదార్థం చెప్పడం, తాత్పర్యం ప్రకటించడం కాదనీ, కవితా వైభవాన్ని ఆవిష్కరించాలని తపించేవారు. విద్యార్థుల్లో భాషాభిమానం అంకురించేలా వారిని ఆకట్టుకునే రీతిలో కవిత్వాన్ని లయబద్ధంగా గానం చేసేవారు. అభినయం చేసేవారు. సాహిత్యం, సంగీతం, నృత్యం ఒక్క తీరుగా ఆయన కవిత్వ బోధనలో సాక్షాత్కరించేవట. ఆయన తరగతి గదిలో కవిత్వ పాఠం అపూర్వ అనుభవం. ఆయన దగ్గర కవిత్వ పాఠం విన్న విద్యార్థులు ధన్యులు. సందర్భానుసారం సంస్కృత శ్లోకాలను ఉపయోగించిన తీరును బట్టి ఆయన సంస్కృత భాషలో కూడా ప్రావీణ్యం సంపాదించారని శిష్యులు భావించేవారు. ఇన్ని భాషల్లో ప్రఖ్యాతుడై ఆంగ్లభాషలో అంతర్జాతీయ కీర్తిని సొంతం చేసుకున్నారు ఆచార్య రోణంకి.

రోణంకికి శుద్ధ కవిత్వ లోలుడుగా, సాహిత్య పిపాసిగా, భౌతికవాదిగా, మార్క్సిస్టు అభిమానిగా గుర్తింపు ఉంది. వీటన్నింటికీ మించిందేమిటంటే, అభ్యుదయ సాహిత్యానికి ఆదినుంచి ఆచార్య రోణంకి వెన్నుదన్నుగా ఉన్నారు. అరసం తొలి తరం ప్రముఖుల్లో ఒకరై నిలిచారు. అరసం రాష్ట్ర శాఖకు అధ్యక్ష వర్గ సభ్యులుగా ఆఖరి ఊపిరి వరకు కొనసాగారు. అభ్యుదయ కవితా ఉద్యమం బలం పుంజుకోవడానికి తన వంతు మద్దతునిచ్చారు. ఆయన సాంగత్యంలో చాగంటి సోమయాజులుతో పాటు శ్రీశ్రీ, నారాయణ బాబు, ఆరుద్ర, చిర్రావూరి సర్వేశ్వర శర్మ వంటి సాహితీ ప్రముఖులు యూరప్‌లో ప్రాచుర్యం పొందిన నూతన కవితా రీతులు తెలుసుకొనేవారనీ, ప్రభావితులయ్యేవారనీ సాహిత్య చరిత్ర చెబుతోంది. చిత్రకారుడు అంట్యాకుల పైడిరాజు ఆయనకు బాగా సన్నిహితుడిగా మెలిగిన విషయం కూడా జగద్విదితం. ఆరుద్ర, ఆచార్య రోణంకి అప్పలస్వామికి స్వయానా శిష్యుడు. అందుకే తన తొలి కావ్యం 'త్వమేవాహం'ను గురుదక్షిణగా ఆయనకు అంకితమిచ్చారు. ఆచార్య రోణంకి అర్ధ శతాబ్దంపైగా తెలుగు భాషా సాహిత్య వికాసానికి ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ తన వంతు సేవ చేశారు.

నిజానికి సాహిత్యరంగంలో ఆచార్య రోణంకి ప్రత్యక్షంగా సృజించిన దానికంటే పరోక్ష పద్ధతిలోనే ఎక్కువ తోడ్పాటు అందించారని చెప్పాలి. ఆధునిక యూరోపియన్ సాహిత్య రీతుల్ని తెలుగు వారికి పరిచయం చేయడంలో ఆ కాలంలో ఆయనే ముందున్నారు. 'సాంగ్స్ అండ్ లిరిక్స్', 'సోల్ అండ్ అదర్ పోయెమ్స్' ఆయన ఆంగ్ల కవితా సంపుటాలు. 'ఇండియన్ లవ్ పోయెమ్స్' పేరుతో అతను చేసిన ప్రసిద్ధుల పద్యాల అనువాదాలను అమెరికాకు చెందిన ప్రచురణ సంస్థ ముద్రించింది. కేంద్ర సాహిత్య అకాడమీ కోరిన మేరకు మాకియవెల్లి 'ద ప్రిన్స్' గ్రంథాన్ని నేరుగా ఇటాలియన్ భాష నుంచి తెలుగులోకి అనువాదం చేశారు. ఆంధ్రప్రదేశ్ సమాచార శాఖ వారి కోసం ఇండియన్ హెర్క్యులస్‌గా వినుతికెక్కిన కోడి రామ్మూర్తి లైఫ్ స్కెచ్ రచించారు. అల్లసాని పెద్దన, భట్టుమూర్తి, క్షేత్రయ్య మొదలు శ్రీశ్రీ, నారాయణ బాబు, చావలి బంగారమ్మ, చాసో మొదలైన వారి రచనల్ని ఇంగ్లీషులోకి అనువదించి దేశ విదేశీ భాషా పత్రికల్లో ప్రచురించారు. గురజాడ పూర్ణమ్మ గేయాన్నీ, నండూరి సుబ్బారావు ఎంకి పాటల్లో కొన్ని, ఇంకా మన ప్రాచీన ప్రబంధాల నుంచి ఎంచుకున్న పద్యాలనూ బహు రమ్యంగా వీరు ఆంగ్లీకరించారు. మానేపల్లి, చిత్రభాను, మోహన ప్రసాద్, చాగంటి తులసి, రంధి సోమరాజు మొదలైన వారి పుస్తకాలకు ముందుమాటలు రాశారు. ఆచార్య రోణంకి పీఠికలలో దేశదేశాల సాహిత్య దిగ్దర్శనం కనిపిస్తుందని విశ్లేషకుల అభిప్రాయం. శ్రీరంగం నారాయణబాబుపై, గురజాడపై, శ్రీశ్రీపై ఆయన రాసిన వ్యాసాలు, కవిత్వ నిజస్వరూపం మొదలైన రచనలు తెలుగు విమర్శనా సాహిత్యానికి శాశ్వతాలంకారాలు. ఆ రచనలు ఎప్పటికీ మార్గ సూచికలు! నిజానికి ఏ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా పుచ్చుకోని రోణంకి వారిని మిత్రులు, శిష్యులు, అభిమానులు ఆచార్య అని పిలుచుకోవడం ఆయన విద్వత్తుకు తిరుగులేని సాక్ష్యం.

ఆచార్య అప్పలస్వామి భాషా ప్రవీణ్యాన్ని గురించి ఒక సంఘటన ప్రస్తావిస్తుంటారు. 1978లో కాకినాడలో జరిగిన అరసం సభలకు ఒక జర్మన్ దేశీయుడు హాజరయ్యారట. అతనితో సంభాషించిన అప్పలస్వామి గారికి ఆ విదేశీయుడు, 'మీరు జర్మనీలో ఎన్నేళ్లపాటు ఉన్నార'ని ప్రశ్నించాడు. భారతదేశ పొలిమేరలు తాను ఎన్నడూ దాటలేదన్నారు మన రోణంకి. ఆ సమాధానం విని అతను ఆశ్చర్యపోయాడట. అది తడవు ఆ జర్మన్ దేశస్థుడు రోణంకి వారికి అభిమానిగా మారిపోయాడు అని చెబుతారు.

జి.జె.రామారావు గారు మరో సంఘటన ప్రస్తావించారు. అసలు ఆచార్య రోణంకి అప్పలస్వామి గారికి ఇన్నిన్ని దేశ విదేశీ భాషలు వచ్చునా? లేక కొందరు అంటున్నట్లు అతను ఆయా భాషలు వచ్చినట్లు నటిస్తున్నాడా? అన్న ధర్మ సందేహం స్వయానా అతనికే కలిగిందట. ఒకసారి తాను విన్సెంట్ స్మిత్ రచించిన భారతదేశ చరిత్రకు సంబంధించిన గ్రంథాన్ని లైబ్రరీలో కూర్చుని చదువుతున్నప్పుడు– ఒక పేజీలో ఫుట్‌నోట్ జర్మన్ భాషలో ఉండడంతో ఇదే అదను అనుకొని నేరుగా రోణంకి వారి దగ్గరికి వెళ్లి ఆ ఫుట్‌నోట్ చూపించి వివరించమని కోరారట. అది చూసిన వెంటనే వారు జర్మన్ భాషలో ఉన్న ఆ ఫుట్ నోట్‌ని చదివి వినిపించి దాన్ని తెలుగులో చక్కగా వివరించి చెప్పేసరికి అతనికి ఉన్న అనుమానం పటాపంచలైందని అరసం వెలువరించిన సంస్మరణ సంచికలో రామారావు ఒక వ్యాసంలో రాశారు.

రోణంకి రాసిన వ్యాసాల్లో సగానికి పైగా శ్రీశ్రీ కవిత్వాన్ని గురించినవే కావడం, ఆయనకు శ్రీశ్రీ కవిత్వం పట్ల ఎంత ప్రేమ ఉందో తెలియ జేస్తుంది. అయితే 'శ్రీశ్రీ తర్వాత అంతా శూన్యం" అని అజంతా అంటే దాన్ని వ్యతిరేకించారు. ఆధునిక తెలుగు కవితా పితామహుడు శ్రీశ్రీ అని వేగుంట మోహన ప్రసాద్ ప్రకటించినప్పుడు ఆచార్య రోణంకి దాన్ని ఖండించారు. 'ఇరవయ్యవ శతాబ్దం నిర్ద్వంద్వంగా గురజాడదే తప్ప, శ్రీశ్రీది కానేరదు. ఇప్పటి కవులందరూ గురజాడకు ఋణపడి ఉండడం చేత, నిస్సందేహంగా గురజాడ ఆధునిక సాహిత్య జనకుడు. ఇలా నేను అనడం శ్రీశ్రీ అన్నట్లు నా అవగాహనా లోపం కాదు." అని ఒక చారిత్రక సత్యాన్ని ప్రకటించడంలో తన ముక్కుసూటి నైజాన్ని చాటుకున్నారు.

తెలుగు సాహిత్యంలో ఇంత ప్రభావశీల వ్యక్తిత్వం అయి ఉన్నప్పటికీ ఆచార్య రోణంకి అప్పలస్వామి గారి రచనలు మొత్తంగా ఒకచోట లభ్యం కాకపోవడం ఒక వెలితిగా ఉంది. దీన్ని తీర్చడానికి శ్రీమతి చిగురుపల్లి చంద్రకళ స్మారక వేదిక తరపున ఆచార్య రోణంకి సర్వ లభ్య రచనల సంకలనం తీసుకురావాలనేది చిగురుపల్లి ప్రభాకరరావు సంకల్పం. వారి రచనలు గాని, ఉత్తరాలు గాని, వ్యాసాలు గాని, ఇంకేరూపంలో ఉన్న వాటినైనా మాకు అందించగలరని సాహితీ లోకానికి మా విన్నపం. వచ్చే జయంతి నాటికి ఆ పుస్తకాలు సాహిత్య లోకానికి కానుక చేయాలన్నది మా ప్రయత్నం. ఈ నిమిత్తం ఇప్పటికే కొన్ని రచనలు సేకరించాం. ఆచార్య రోణంకి అప్పలస్వామి గారికి నిండు మనసుతో నివాళులు.

– కంచరాన భుజంగరావు
94415 89602

ఇనాక్, మణిబాబులకు శిఖామణి సాహితీ పురస్కారాలు

'కవిసంధ్య' సాహిత్య సాంస్కృతిక సంస్థ ప్రతి ఏటా సాహిత్యంలో జీవన సాఫల్య కృషికి ఇచ్చే 'శిఖామణి సాహితీ పురస్కారం–2025'కు ప్రముఖ కవి, కథకుడు, నాటక రచయిత, విమర్శకుడు, కేంద్ర సాహిత్య అకాడెమీ, మూర్తిదేవి అవార్డుల గ్రహీత, పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, కవిత్వంలో యువకవులకు ఇచ్చే 'శిఖామణి యువ పురస్కారం–2025'కు ప్రముఖ యువ కవి,విమర్శకుడు అవధానుల మణిబాబు ఎంపిక అయ్యారు. కవిసంధ్య ప్రతిభా పురస్కారాలకు వివిధ రంగాలకు చెందిన ఎనిమిది మంది ప్రముఖులు పి.ఆర్.ఎల్.స్వామి (వచన కవిత్వధారణ), డా. కోయి కోటేశ్వరరావు (దళిత సాహిత్య విమర్శ), డా.వరుగు భాస్కర్ రెడ్డి (పరిశోధన), పచ్చిమాల శివనాగరాజు (పద్యం), పుప్పాల సూర్య కుమారి (నవల) పొనుగుమట్ల అశోక్ కుమార్ (వచన కవిత) పెనుమాక రత్నాకర్ (కథ), మిరప మహేష్ (దళిత కవిత) ఎంపికయ్యారు. దాట్ల దేవదానం రాజు అధ్యక్షతన ఏర్పాటైన కమిటీలో కె.శివారెడ్డి, శిఖామణి, వాడ్రేవు చిన వీరభద్రుడు, పాయల మురళీకృష్ణ సభ్యులుగా వ్యవహరించారు. అక్టోబర్ చివరి వారంలో యానాంలో జరిగే కవి సంధ్య పదవ వార్షికోత్సవ సభలో ఈ అవార్డులు ప్రదానం చేస్తారు.

– దాట్ల దేవదానం రాజు,
అధ్యక్షులు, పురస్కార కమిటీ

అలుపెరుగని కార్యశీలి

ఆకాశవాణి తొలి తెలుగు వార్తా మహిళాకంఠం జోలెపాళెం మంగమ్మ

శత జయంతి

నిండైన లక్ష్యం, నిరంతర కృషి, నిలకడైన పట్టుదల, కఠోర క్రమశిక్షణ, అవిచ్ఛిన్న అధ్యయనం, అలుపెరుగని పరిశోధనం, చలించని శాంతం, అందరినీ కలుపుకుపోగల చాకచక్యం, అవసరమైతే ఒంటరిగానే పయనం... ఇలా చాలా రకాలుగా డా.జోలెపాళెం మంగమ్మ గారిని వర్ణించవచ్చు. వారు ఒక దశాబ్దం పాటు ఢిల్లీ నుంచి తెలుగు వార్తలు చదివిన తొలి మహిళగా చరిత్రలో నిలిచిపోయారు. విద్యా వ్యాప్తి, తెలుగులో పుస్తక ప్రచురణ, అల్లూరి సీతారామరాజు, సీమ పాలెగాళ్ళ ఇలా విభిన్న అంశాల గురించి లోతైన పరిశోధన చేసిన విశిష్ట వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. గ్రామీణ ప్రాంతమైన మదనపల్లె నుంచి వచ్చిన వ్యవసాయ కుటుంబపు వ్యక్తి ఎన్నో జీవన విజయాలు సాధించి మొక్కవోని వ్యక్తిగా మనకు స్ఫూర్తినిస్తారు డా. జె.మంగమ్మ.

1925 సెప్టెంబర్ 12న మదనపల్లె గ్రామంలో జోలెపాళెం సుబ్బన్న, లక్ష్మమ్మ దంపతులకు ఐదుగురు సంతానంలో రెండవ బిడ్డగా జన్మించారు. ఆమె శత జయంతి సంవత్సరం ఇప్పుడు ముగుస్తోంది. మంగమ్మకి ఒక అన్న, ఒక తమ్ముడు, ఇద్దరు చెల్లెళ్ళు. యోజన ఆంగ్లమాసపత్రిక ఎడిటర్‌గా పనిచేసిన రచయిత్రి డా.జె.భాగ్యలక్ష్మి వారి చెల్లెలే. మదనపల్లెలో బి.టి.కళాశాల ఉండటం అక్కడి వారి అదృష్టం. 1946లో ఆ కళాశాల నుంచి బి.ఎ. డిగ్రీ పొందారు మంగమ్మ. వారికి తొలి నుంచి రుషివ్యాలి విద్యాసంస్థతో అనుబంధం ఉంది. గుంటూరులోని సెయింట్ జోసఫ్ ట్రైనింగ్ కళాశాలలో బి.ఇడి. చేశారు. మదరాసు బాలభారతిలోను, తిరువూరులోనూ ప్రయోగాత్మక విద్యాబోధనలో ఎంతో ఆసక్తి కలిగి పనిచేశారు. 1962లో ఆకాశవాణిలో ఢిల్లీ నుంచి వార్తలు చదివే ఉద్యోగానికి ఎంపిక అయ్యారు. తను ఒంటరిగానే ఢిల్లీ వెళ్ళి, ఉద్యోగంలో చేరానని ఆవిడ తన యువ మిత్రురాళ్ళకు చెప్పేవారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ఎం.ఎ., ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి పిహెచ్.డి. పొంది తన విద్యాపరమైన ఆర్తిని తీర్చుకున్నారు. 1962లో ఢిల్లీ చేరినప్పటి నుంచి మొదలైన నిజమైన పరిశోధన చివరి వరకు సాగింది.

పదేళ్ళు ఆకాశవాణిలో తన కంచుకంఠంతో వార్తలు చదివిన తర్వాత ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్‌కు ఎంపిక అయ్యారు. తద్వారా ఆకాశవాణిలోనూ డి.ఎ.వి.పి.లోనూ ఎడిటర్‌గా, కాంపెయిన్ ఆఫీసర్‌గా పనిచేశారు. కొన్ని దశాబ్దాల క్రితం పోస్టల్ శాఖ వారి ప్రకటన పత్రికల్లో ఆకర్షించేది – నులక మంచం మీద కుటుంబ యజమాని, మంచం చుట్టూ కుటుంబ సభ్యులుండగా, ఉత్తరాలు తీసుకువచ్చిన పోస్టుమన్ ఉత్తరం చదివి వినిపిస్తున్నట్టుగా. ఈ సృజనాత్మక ప్రకటన గ్రామీణ వాస్తవానికి ప్రతిబింబం. దీని రూపకర్త మంగమ్మ. పదవీ విరమణకు ముందు వారు విదేశాంగ శాఖకు చెందిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్‌లో ఛీఫ్ ఎడిటర్‌గా పనిచేశారు. పిమ్మట 1984లో మదనపల్లెకు తిరిగి వచ్చి అక్కడ తన కుటుంబ పర్యవేక్షణ, విద్యావ్యాప్తి, సాహిత్య అభిరుచి, సామాజిక సేవ వంటి ఇష్టమైన పనులు చేస్తూ 2017 ఫిబ్రవరి 1వ తేదీన 92 ఏళ్ల వయసులో కన్నుమూశారు. వివాహం చేసుకోకుండా అన్నదమ్ముల, అక్కాచెల్లెళ్ళ సంతానం తన సంతానంగా సాకిన త్యాగి ఆవిడ. మంగమ్మ గారిది జగమంత కుటుంబం. స్వాతంత్ర్య ఉద్యమం రక్తంగా కలిసిన ఆవిడకు గాంధీ అన్నా, సమాజ ఉద్ధరణ అన్నా చాలా ఇష్టం. ఆవిడ నిరంతర చైతన్య వాహిని.

టెక్నికల్, ఇండస్ట్రియల్ అండ్ అగ్రికల్చరల్ ఎడ్యుకేషన్ ఇన్ ది మద్రాస్ ప్రెసిడెన్సీ (1854–1921)కి సంబంధించి ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి పిహెచ్.డి పొందారు. మంగమ్మ 'ది రేట్ స్కూల్స్ ఆఫ్ గోదావరి డీలింగ్ విత్ సెన్ ఆన్ ఇంగ్లీషు ఎడ్యుకేషన్ అప్ టు 1871' గురించి చేసిన పరిశోధనా గ్రంథాన్ని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్కైవ్స్ ప్రచురించింది. 'బుక్ ప్రింటింగ్ ఇన్ ఇండియా విత్ స్పెషల్ రిఫరెన్స్ టు ది కాంట్రిబ్యూషన్ ఆఫ్ యూరోపియా స్కాలర్స్ టు తెలుగు' (1746–1857) గ్రంథం తెలుగు సాహిత్య లోకంలో బహుళ ప్రసిద్ధి చెందింది. దీనిని ప్రసిద్ధ పరిశోధకులు బండి గోపాలరెడ్డి (బంగోరె) శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి ప్రచురించారు. 'ఏజెన్సీ రిబిలియన్ (1922–24) అండర్ అల్లూరి సీతారామరాజు' అనే పరిశోధనా గ్రంథాన్ని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్కైవ్స్ ప్రచురించింది. 'సీమ పాలెగాళ్ళు', 'తెలుగునాట క్రైస్తవ మిషనరీ సేవలు' వంటి ఇతర పరిశోధక గ్రంథాలతోపాటు అనిబిసెంట్, అరవిందుడు, సరోజిని నాయుడు, తెలుగు సాహిత్యానికి సిపి బ్రౌన్ సేవలు వంటి గ్రంథాలు కూడా రచించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హిస్టరీ కాంగ్రెస్ సమావేశాల్లో ఎన్నోసార్లు పాల్గొని ప్రసంగించారు, పరిశోధనలను ప్రభావితం చేశారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ద్రావిడ విశ్వవిద్యాలయం, ఆకాశవాణి కేంద్రాలలో పలుసార్లు ప్రసంగించారు.

అధికార బాధ్యతలలో భాగంగా రష్యా బృందానికి 'అల్లూరి సీతారామరాజు' సినిమా గురించి వివరించి, పిమ్మట ఆ మన్నెం వీరుడి గురించి విశేష పరిశోధన చేశారు. ఆయన సంచరించిన ప్రదేశాలను కాలినడకన తిరిగి వివరాలు సేకరించారు. ఇదీ మంగమ్మ జీవన శైలి. ప్రైమరీ సోర్స్ ద్వారా శోధించడం ఆవిడ పరిశోధనా విధానం. ఢిల్లీలో రెండు దశాబ్దాలకు పైగా ఉన్నా, నగర ప్రభావాలకు, ప్రలోభాలకు లోను కాకుండా పదవీవిరమణ తర్వాత తన సొంతూరు మదనపల్లికి వచ్చి స్థిరపడ్డారు. 1984 నుంచి మదనపల్లెలో విద్యావ్యాప్తికి, సామాజిక సేవకు, రచనా వ్యాసంగానికి ఎనలేని కృషి చేశారు. వారు నెలకొల్పిన విద్యాసంస్థ, ప్రారంభించిన మదనపల్లె రచయితల సంఘం, చేయూత పొందిన స్వచ్ఛంద సంస్థలు, చేసిన పరిశోధనలు దర్పణాలు. తమ్ముడు చిన్న వయసులో కాలం చేయగా, వారి కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలచి చివరి వరకూ అదే గౌరవంతో వారి అశేష ప్రేమాభిమానాలు పొందుతూ జీవనం సాగించారు. నిండు సంతోషంతో జీవితం గడిపారు. వారు చాలాసార్లు ఉటంకించే ఈ కింది మాటలు వారి జీవన విధానానికి దీపికలు, మనకు స్ఫూర్తి కారణాలు :

"ఒక్కసారి నవ్వుతూ చూడు – నీ ముందు ఉన్న ప్రపంచం ఇంకెంత అందంగా కనబడుతుందో..."

"రచయితలు వక్తలుగా కాక సమాజానికి హితకరమైన వ్యక్తులుగా ఎదగాలి, ప్రజలకు తోడ్పడాలి."

(ఇది జోలపాలెం మంగమ్మ గారి శతజయంతి ముగింపు సంవత్సరం)

– డా.నాగసూరి వేణుగోపాల్,
ఆకాశవాణి పూర్వ సంచాలకులు
94407 32392

20న 'ప్రజాశక్తి' కథా, పాటల సంకలనాల ఆవిష్కరణ

మేడే సందర్భాన్ని పురస్కరించుకుని ప్రజాశక్తి సాహితీ సంస్థ నిర్వహించిన రచనల పోటీలో ఎంపికైన కథలు, పాటల సంకలనాల ఆవిష్కరణ సభ ఈనెల 20వ తేదీ శనివారం సాయంత్రం విజయవాడలోని బాలోత్సవ భవన్ (రాఘవయ్య పార్క్ ఎదురు సందు)లో జరగనుంది. ఈ సందర్భంగా కథలు, పాటల పోటీ విజేతలకు బహుమతీ ప్రదానం జరుగుతుంది. 'డప్పు' పేరిట ప్రచురించిన కథల సంకలనాన్ని ప్రజాశక్తి దినపత్రిక సంపాదకులు బి.తులసీదాస్, 'మేడే పాటలు' పుస్తకాన్ని ప్రజాశక్తి బుక్‌హౌస్ సంపాదకులు ఎంవిఎస్ శర్మ ఆవిష్కరిస్తారు. సభకు సాహిత్య ప్రస్థానం వర్కింగ్ ఎడిటర్ సత్యాజీ అధ్యక్షత వహిస్తారు. కథా సంకలనాన్ని డాక్టర్ ఎం.ప్రగతి, పాటల సంకలనాన్ని దేవేంద్ర పరిచయం చేస్తారు. సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ ఆత్మీయ అతిథులుగా హాజరవుతారు. పోటీ విజేతలు, ఇతర రచయితలు, రచయిత్రులు హాజరవుతారు.

– ప్రజాశక్తి సాహితీ సంస్థ

మల్లెతీగ కథలు, కవితల పోటీ

ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం – ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖ సౌజన్యంతో, మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ నిర్వహణలో కథలు, కవితల పోటీ నిర్వహిస్తోంది. ఈ పోటీకి సమకాలీన సామాజిక సమస్యల్ని, మానవతా విలువల్ని స్పృశిస్తూ, తెలుగువారి జీవన సంస్కృతిని ప్రతిబింబించే భిన్నమైన కథల్ని, కవితల్ని ఆహ్వానిస్తున్నాం. కథలు, కవితలు డీటీపీ చేసి గానీ, యూనికోడ్ ఫాంట్‌లో గాని పంపాలి. రాత ప్రతులు పరిశీలించబడవు. కథలు 3 – 5 పేజీలకు, కవితలు 40 లైన్లకు మించకూడదు. ఉత్తమ కథకు రూ.5,000 ల చొప్పున 8 ఉత్తమ కథలు, రూ.1,000ల చొప్పున 10 కన్సొలేషన్ కథలను, ఉత్తమ కవితకు రూ.2,500ల చొప్పున 8 ఉత్తమ కవితలు, రూ.5000ల చొప్పున 10 కన్సొలేషన్ కవితలను ఎంపిక చేస్తారు. కథలు, కవితలు అక్టోబరు 15వ తేదీలోగా malleteega.sss@gmail.com ఈమెయిల్ కు అందాలి. ఎంపికైన కవులు, కథకులకు నవంబరు 22, 23 తేదీల్లో విజయవాడలో జరిగే 'జాతీయ సాంస్కృతిక ఉత్సవాల్లో నగదు బహుమతులతోపాటు సత్కారం వుంటుంది. సంప్రదింపులకు – 92464 15150.

– కలిమిశ్రీ, మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ

ఉత్తమ నానీలు, నవలల ఫలితాలు

పెళ్ళకూరు జమున నానీ సంపుటి, పెళ్ళకూరు జయప్రద సోమిరెడ్డి గారి నవలల బహుమతి ఫలితాలు ప్రకటిస్తున్నాం. కంచనపల్లి రవికాంత్ గారి నానీ సంపుటి 'నానీ కిరణాలు'; కె.వి మేఘనాథ్ రెడ్డి గారి 'పాయి దరువులు' నవల బహుమతికి ఎంపికయ్యాయి. నానీలకు కవి, రచయిత ఎంవి రామిరెడ్డి; నవలలకు డాక్టర్ జి.వెంకట రమణ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. త్వరలో నిర్వహించే సభలో రచయితలకు బహుమతి ప్రదానం ఉంటుంది.

– పెళ్లకూరు జయప్రద సోమిరెడ్డి, అవ్వారు శ్రీధర్ బాబు

డా. చిటికెన కిరణ్ కుమార్‌కు డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ సాహిత్య పురస్కారం

కవిగా, రచయితగా, విమర్శకుడిగా ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన సిరిసిల్ల వాస్తవ్యులైన డా. చిటికెన కిరణ్ కుమార్‌ని డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ జాతీయ సాహిత్య పురస్కారం తొలి గ్రహీతగా అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం ఎంపిక చేసింది. డా. కిరణ్ కుమార్ పత్రికలలో అనేక కవితలు, వ్యాసాలు, సమీక్షలు రాశారు. సుప్రసిద్ధ సినీ గేయరచయిత, జాతీయ మహాకవి డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ స్మారకార్థం సంస్థ స్థాపించింది. ఈ అవార్డును మొదటిసారిగా డా. చిటికెన కిరణ్ కుమార్‌కి అందజేయడం తమ సంఘానికి గర్వకారణమని సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుమ్మ సత్యనారాయణ, సూరేపల్లి రవికుమార్ తెలిపారు.

వైద్య శిబిరంలో చికిత్స పొందుతున్న బాధితులు

వైద్య శిబిరంలో బాధితులను పరామర్శిస్తున్న మధు

తగ్గని అతిసార తీవ్రత

వైద్య శిబిరానికి బాధితుల తరలింపులో అలసత్వం

ప్రజాశక్తి- విజయవాడ

ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలోని సింగ్‌నగర్ 57వ డివిజన్ న్యూఆర్‌ఆర్‌పేటలో అతిసార తీవ్రత తగ్గలేదు. ఆదివారం కేర్ అండ్ షేర్ వైద్యశిబిరంలో పది మందికి చికిత్స అందిస్తున్నారు. జిజిహెచ్‌లో మూడు వార్డుల్లో 51 మంది చికిత్స పొందుతున్నారు. 17 మందిని డిశ్చార్జి చేశారు. రోజుల తరబడి వాంతులు, విరేచనాలతో బాధపడుతూ అస్వస్థతకు గురైన వారిలో ముగ్గురిని ఆదివారం అంబులెన్స్‌లో జిజిహెచ్‌కు తరలించారు. ఉచిత వైద్యశిబిరంలో సరైన వైద్యం అందదనే భావనతో అప్పు చేసి మరీ ప్రైవేటు వైద్యశాలలకు బాధితులు వెళ్తున్నారు. 12 సంవత్సరాల వయసు ఉన్న డి.నిశ్వంత్ విరోచనాల కారణంగా తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చారు. దీంతో, రూ.1.40 లక్షలు ఖర్చు అయినట్లు తండ్రి ప్రభుదాస్ తెలిపారు. నిశ్వంత్ తల్లి దార పుష్పకు జ్వరం, కడుపులో నొప్పి రావడంతో కేర్ అండ్ షేర్ వైద్యశిబిరంలో చికిత్స పొందుతున్నారు.

అతిసార నియంత్రణలో ప్రభుత్వం విఫలం : పి.మధు

విజయవాడ న్యూ ఆర్‌ఆర్‌పేటలో అతిసారను నిలువరించడంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సిపిఎం రాష్ట్ర పూర్వ కార్యదర్శి, మాజీ ఎంపి పి.మధు అన్నారు. ఇప్పటికైనా తక్షణమే మరో నాలుగు వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

57వ డివిజన్‌లోని కేర్ అండ్ షేర్ పాఠశాలలో నిర్వహిస్తోన్న వైద్యశిబిరాన్ని సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీతో కలిసి ఆదివారం ఆయన పరిశీలించారు. అనంతరం మీడియాతో మధు మాట్లాడుతూ మృతుల కుటుంబానికి రూ.పది లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

న్యూఆర్‌ఆర్‌పేటలో కొత్త మంచినీటి పైప్‌లైన్లు వేయాలని, శానిటేషన్ మెరుగుపరచాలని కోరారు. కొత్త ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న అతిసార బాధితులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పరామర్శించారు. ప్రత్యేక వార్డులు పెంచాలని, అతిసార తీవ్రత పెరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా విఎంసి ఆధ్వర్యంలో కొత్త రాజరాజేశ్వరిపేటలో దాదాపు 10 వేల పరిశుభ్రత కిట్లను ఆదివారం పంపిణీ చేశారు.

భోజన కేంద్రం ఏర్పాటుకు అధికారుల అభ్యంతరం

స్థానిక ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సిపిఎం నేతలు పి.మధు, సిహెచ్ బాబూరావు భోజన కేంద్రం డివిజన్‌లో ఏర్పాటు చేయాలని నిర్ణయించి పనులు పూర్తి చేశారు. ఎసిపి స్రవంతిరామ్, సిఐలు లక్ష్మీనారాయణ, మురళీకృష్ణ, ఆహార కల్తీ నిరోధక శాఖ జిల్లా అధికారి బి.శ్రీనివాస్, ఎఎంఒహెచ్ డాక్టర్ బాబూశ్రీనివాస్‌తోపాటు 30 మందికిపైగా పోలీసులు అక్కడికి వచ్చి వారితో వాగ్వివాదానికి దిగారు.


కర్నూలు మార్కెట్ నిండిగా ఉన్న ఉల్లి

కిలో ఉల్లి 50 పైసలు

- కర్నూలులో దారుణంగా పడిపోయిన ధర

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

కర్నూలు మార్కెట్లో ఆదివారం కిలో ఉల్లి ధర 50 పైసలకు పడిపోయింది. వ్యాపారులు క్వింటాలుకు రూ.50 నుంచి రూ.300 మించి కొనలేదు. ఉల్లి ధర ఇంతలా పతనం కావడం కర్నూలు చరిత్రలో ఇదే తొలిసారి. గత సంవత్సరం ఉల్లి పంటకు క్వింటాలుకు సుమారు రూ.6,000 వరకు ధర వచ్చింది. దీంతో, ధర ఆశాజనకంగా ఉంటుందని రైతులు ఈ ఏడాది సాగు చేశారు. ప్రస్తుత ధర వారికి కన్నీరు తెప్పిస్తోంది. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో పంట కుళ్లిపోతుంది. ఉల్లిని కర్నూలు మార్కెట్‌కు తీసుకెళ్తున్నా కొనేవారు కరువయ్యారు. దీంతో, సరుకును తిరిగి తీసుకెళ్లలేక అక్కడే వదిలి వెళ్లిపోతున్న ఘటనలూ ఉన్నాయి. కలెక్టర్ ఆదేశాలకు శని, ఆదివారాలు సెలవు ఉన్నప్పటికీ వ్యాపారులు ఉల్లిని కొనుగోలు చేశారు. శనివారం ఎనిమిది క్వింటాళ్లు బహిరంగ వేలం ద్వారా మార్కెట్ యార్డ్ కార్యదర్శి ఆర్.జయలక్ష్మి కొనుగోలు చేయించారు. ఆదివారం కూడా బహిరంగ వేలం ద్వారా వ్యాపారస్తులు కొన్నారు. అయితే, నాణ్యత లేదనే సాకుతో క్వింటాలును రూ.50 నుండి రూ.300 వరకు మాత్రమే కొనుగోలు చేశారు. దీంతో, తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు రైతులు ఆటోల్లో ఉల్లిని గ్రామాలకు తీసుకెళ్లి వంద రూపాయలకు ఏడు కిలోల చొప్పున అమ్ముకున్నారు.

వెనిజులా ఓడను అడ్డుకున్న అమెరికా

కారకాస్ : అమెరికా, వెనిజులా మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. వెనిజులాకు చెందిన ప్రత్యేక ఆర్థిక మండలిలో చేపల వేటకు వెళ్లిన ఓ నౌకను అమెరికా స్వాధీనం చేసుకోవడం ఉద్రిక్తతలకు కారణమైంది. అమెరికా చర్యను వెనిజులా తీవ్రంగా ఖండించింది. వెనిజులా ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ శనివారం ఒక ప్రకటన చేస్తూ తొమ్మిది మంది మత్స్యకారులతో ప్రయాణిస్తున్న ఓడను అమెరికాకు చెందిన యూఎస్‌ఎస్ జాసన్ దన్‌హమ్ (డిడిజి-109) డిస్ట్రాయర్ అడ్డుకున్నదని విమర్శించింది.

శ్రీవారి సేవలో ప్రముఖులు

ప్రజాశక్తి- తిరుమల

శ్రీవారిని లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్‌సింగ్ ఆదివారం దర్శించుకున్నారు. టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్యచౌదరి వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, రాజ్యసభ ఎంపి సుధా నారాయణమూర్తి పాల్గొన్నారు.

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
TATA
రిజిస్టర్డు ఆఫీసు: 11వ అంతస్తు, టవర్-ఏ, పెనిసులా బిజినెస్ పార్క్, గణ్‌పత్‌రావ్ కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013. సిఐఎన్ నం. U67190MH2008PLC187552. Contact No. (022) 61827414, (022) 61827375

సాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

ఏదైతే, క్రింది సంతకందారు **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ విధంగా తేది నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలను సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీత, మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత, ప్రత్యేకించి ప్రజలకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని **స్వాధీనంచేసుకున్నారు.**
ప్రత్యేకించి, రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు డిమాండ్ నోటీసు తేది నుండి దిగువ పేర్కొన్న మొత్తాలు తోపాటు దానిపై వడ్డీ& పెనల్ వడ్డీ, చార్జీలు, ఖర్చులు మొ॥వాటితోసహా చెల్లించుటకులోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ అసెట్స్ విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

క్ర. సం.	రుణ ఖాతా నం.	బాధ్యులు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధుల పేరు	మొత్తాలు & డిమాండ్ నోటీసు తేది	స్వాధీనతా తేది
1.	TCHHF08030 00100090261 & 9970729	1. బొందాడ శ్రీకాంత్ (రుణగ్రహీత) మరియు 2. బి. భాస్కర రావు, 3. బి. హరి నాగేశ్వర రావు (సహ-రుణగ్రహీత)	16.06.2025 నాటికి మొత్తాలు **రూ.29,47,856/-** (రూపాయలు ఇరువై తొమ్మిది లక్షల నలభై ఏడు వేల ఎనిమిది వందల యాభై ఆరు మాత్రమే), డిమాండ్ నోటీసు తేది: **16.06.2025**	10 సెప్టెంబర్, 2025
సెక్యూర్డ్ అసెట్స్/ స్థిరాస్తి వివరణ: రిజిస్టర్డు సేల్ డీడ్ నం.5883/1989 ఆధారంగా శ్రీ బొందాడ హరి నాగేశ్వర రావు పేరున గల, కన్నూరు గ్రామం, కన్నూరు గ్రామపంచాయతి బోర్డు ఏరియా, విజయవాడ సబ్-రిజిస్ట్రీ-520003, కృష్ణా జిల్లా, ఆం.ప్ర. వద్దగల ఆర్.ఎస్.నం.215/4 లోగల అన్ని ఈజిమెంట్ & ఫిక్షర్స్ హక్కులతో 172.65చ.గ.లు లేదా 144.335 చ.మీ.ల విస్తీర్ణంతో నివాసిత సైటు యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** నడక దారి 28.3అ.లు, **దక్షిణం:** అర్జున రావుకు చెందిన ఆస్తి-55.0అ.లు, **పడమర:** ధనెకుల శివనారాయణ ఇతరులకు విక్రయించిన ఆస్తి-28.3అ.లు, **ఉత్తరం:** దోనెపుడి మల్లికార్జున రావుకు చెందిన ఆస్తి-55.0అ.లు.				
2.	TCHHF0803000 100212340 & 9789812.	1. శ్రీ దేవనబోయిన వీర వెంకటేశ్వర రావు (రుణగ్రహీత) మరియు 2. శ్రీమతి దేవనబోయిన వెంకటేశ్వరమ్మ (సహ-రుణగ్రహీత)	19.06.2025 నాటికి మొత్తాలు **రూ.39,37,605/-** (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల ముప్పై ఏడు వేల ఆరు వందల ఐదు మాత్రమే), డిమాండ్ నోటీసు తేది: **20.06.2025.**	11 సెప్టెంబర్, 2025
సెక్యూర్డ్ అసెట్స్/ స్థిరాస్తి వివరణ: సెటిల్‌మెంట్ డీడ్ నం.700/2007 ఆధారంగా, శ్రీ దేవనబోయిన వీర వేంకటేశ్వర రావు పేరునగల, గుంటూరు జిల్లా, రేపల్లె వద్దగల డెమార్కేషన్ నం.202/1, మున్సిపల్ వార్డు నం.12, బ్లాక్ నం.18, డోర్ నం.12-18-5 దగ్గర లో 170చ.గ.లు లేదా 142.8చ.మీ.ల విస్తీర్ణపు సైటు మరియు దానిలో ఆర్‌సిసి రూఫ్ నిర్మాణాలు. మరియు **సరిహద్దులు: తూర్పు:** ఉమ్మడి దారి, **దక్షిణం:** తెల్లప్రోలు నాంచారమ్మ & బెల్లంకొండ సరస్వతి ఆస్తులు, **పడమర:** మున్సిపల్ రోడ్, **ఉత్తరం:** నల్లూరు పుష్పావతి, పర్చూరి వేంకటేశ్వర రావు ఆస్తులు.				

తేది: 15.09.2025, ప్రదేశం: విజయవాడ.
సం/- అధీకృత అధికారి, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున.

గుంటూరు, ఏలూరు జిల్లాల్లో కుండపోత

పలుచోట్ల నిలిచిన రాకపోకలు, పల్నాడులో మునిగిన వరి, పత్తి పంటలు

ప్రజాశక్తి - యంత్రాంగం

బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో గుంటూరు, పల్నాడు, ఏలూరు జిల్లాల్లో ఆదివారం కూడా భారీ వర్షం కురిసింది. రెండు గంటల పాటు కుండపోతగా వర్షం కురిసింది. దీంతో, పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. ఆదివారం సాయంత్రం సరదాగా బయటకు వెళ్లాలనుకున్న ప్రజలకు భారీ వర్షం, ట్రాఫిక్ సమస్యలు తీవ్ర ఇబ్బందిని కలిగించాయి. ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన వర్షంతో దాదాపు రెండు గంటల పాటు వర్షం బీభత్సం సృష్టించింది. గుంటూరులోని మూడు వంతెనల రహదారి, కంకర గుంట ఆర్‌యుబిలో, పల్లపు ప్రాంతాల్లో నీరు నిలిచి రాకపోకలకు అంతరాయం కలిగింది. పలు ప్రాంతాల్లో పైర్లు నీట మునిగాయి. తెనాలి, పొన్నూరు, మంగళగిరి, గుంటూరు సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల్లోని పొలాల్లోకి నీరు చేరడంతో వరి, పత్తి పంటలకు నష్టం జరుగుతుందని రైతులు వాపోతున్నారు. పల్నాడు జిల్లాలోని అమరావతి, సత్తెనపల్లి, నర్సరావుపేట, చిలకలూరిపేట ప్రాంతాల్లో కూడా భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో చప్టాలపై నీరు ప్రవహించడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఏలూరు నగరంపై మేఘాలు కమ్ముకుని కుండపోత వర్షం కురిసింది. భారీ వర్షం కారణంగా ప్రధాన రహదారులు, లోపల వీధులు వర్షపు నీటితో నిండిపోయాయి. నగరంలోని పలు ప్రాంతాలు చెరువులను తలపించాయి. రోడ్లపై నీరు నిల్వ ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏలూరు వన్‌టౌన్, ఆర్‌ఆర్.పేట, పవర్‌పేట స్టేషన్ రోడ్డు ప్రాంతాల్లో రహదారులు జలమయం అయ్యాయి. మురుగునీటి కాలువలు ఉప్పొంగడంతో చెత్త మొత్తం రహదారులపైకి వచ్చింది. వర్షం కారణంగా ప్రజలు ఇళ్లకే పరిమితమవ్వడంతో కొనేవారు లేక ఆర్‌ఆర్.పేటలో సండే మార్కెట్ వ్యాపారులు లబోదిబోమన్నారు.

గుంటూరు నగరం బ్రాడీపేటలో నిలిచిన వర్షపు నీటిలో పాపను బుజాలపై ఎత్తుకుని వెళ్తున్న వ్యక్తి

గోదావరికి వరద ఉధృతి

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టుల్లో సామర్థ్యానికి మించి ఉన్న నీటిని గేట్లు ఎత్తి దిగువకు వదలడంతో గోదావరికి వరద ఉధృతి కొనసాగుతోంది. భద్రాచలంలో శనివారం 32 అడుగులు ఉన్న గోదావరి ఆదివారం నాటికి 36.6 అడుగులకు చేరుకుంది. ఇప్పటికే రెండు రోజులుగా కుక్కునూరు - దాచారం మధ్య గుండేటి వాగుపై కాజ్‌వే ముంపులోనే ఉండడంతో వాగు అవతల 12 గిరిజన గ్రామాలకు రాకపోకలు స్తంభిస్తాయి. ఆయా గ్రామాల ప్రజలు, రైతులు, విద్యార్థులు వ్యాపారులు మండల కేంద్రానికి రావాలంటే చుట్టూ 15 కిలోమీటర్లు తిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆదివారం సాయంత్రానికి గోదావరి నీటిమట్టం అనూహ్యంగా పెరగడంతో పోలవరం నుంచి 6,05,754 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసినట్లు జల వనరుల శాఖ అధికారులు తెలిపారు. ప్రాజెక్టు స్పిల్‌వే ఎగువన 30.700, స్పిల్‌వే దిగువన 21.600 మీటర్ల ఎగువన కాఫర్ డ్యాం ఎగువన 31.100 మీటర్లు, దిగువ కాఫర్ డ్యాం దిగువన 21.150 మీటర్లు, ఎగువ దిగువ కాఫర్ డ్యాం మధ్య 15.970 మీటర్ల నీటి మట్టం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

ఇజ్రాయిల్‌తో ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందం వద్దు

- కేంద్రాన్ని కోరిన హక్కుల సంఘాలు

న్యూఢిల్లీ : ఇటీవల కుదిరిన భారత్ - ఇజ్రాయిల్ ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందాన్ని (బిట్) వంద హక్కుల సంఘాలు, పలువురు ప్రముఖులు తీవ్రంగా ఖండించారు. గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమానికి భారత్ సహకరిస్తోందనడానికి ఇది స్పష్టమైన సంకేతమని విమర్శించారు. ఒప్పందం నుంచి వైదొలగాలని, ఇజ్రాయిల్‌తో అన్ని రకాల రక్షణ సహకారాన్ని, ఆయుధ వాణిజ్యాన్ని రద్దు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇజ్రాయిల్‌తో కుదుర్చుకున్న ద్వైపాక్షిక ఒప్పందం పెట్టుబడులను పెంచుతుందని, మదుపుదారులకు రక్షణ కల్పిస్తుందని, వాణిజ్యాన్ని వృద్ధి చేస్తుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ చెబుతోంది. ఈ ఒప్పందంపై ఈ నెల 8వ తేదీన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఇజ్రాయిల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మాట్రిచ్ సంతకాలు చేశారు. ఇజ్రాయిల్‌తో ఒప్పందం కుదుర్చుకోవడమంటే పాలస్తీనియన్లపై ఆ దేశం సాగిస్తున్న దారుణమైన మారణహోమాన్ని సమర్థించడమే అవుతుందని హక్కుల గ్రూపులు అభిప్రాయపడ్డాయి. ఈ మేరకు శనివారం కేంద్ర ప్రభుత్వానికి ఓ లేఖ రాశాయి. దీనిపై ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్, పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్, సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ అకౌంటబులిటీ, సిపిఐ (ఎంఎల్)తోపాటు పలువురు హక్కుల కార్యకర్తలు, రీసెర్చ్ స్కాలర్లు, రిటైర్డ్ ప్రొఫెసర్లు సంతకాలు చేశారు.

అర్కా ఫిన్‌క్యాప్ లిమిటెడ్
ARKA
రిజిస్టర్డు ఆఫీస్: 2504, 25వ అంతస్తు, వన్‌లోధా ప్లేస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్, ముంబై-400013 మహారాష్ట్ర, ఇండియా,
Email: customercare@arkaholdings.com.

స్వాధీనతా ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(2) ప్రకారం)

ఏదైతే, దిగువ సంతకందారు **అర్కా ఫిన్ క్యాప్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60రోజుల్లోపు నోటీసులో పేర్కొన్న దిగువ మొత్తాలను తిరిగి చెల్లించమని రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.
రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు మొత్తాలను తిరిగిచెల్లించుటలోవిఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరించిన ఆస్తిని క్రింద ఇచ్చిన తేదీలలో స్వాధీనంలోకి తీసుకున్నారు.
ప్రత్యేకించి రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేనిలావాదేవీలు జరపదలచిన వారు **అర్కా ఫిన్‌క్యాప్ లిమిటెడ్** కు చెల్లించుటకు లోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ అసెట్స్ విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి, సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(8) నియమాల క్రింద రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ తనఖాదారులు శ్రద్ధ వహించవలసిందిగా కోరబడుచున్నది.

రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు	డిమాండ్ నోటీసు తేదీ	స్వాధీనతా తేదీ	స్వాధీనం నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)
మెసర్స్ వంశీ ట్రేడర్స్ (రుణగ్రహీత) శ్రీ అరిమండ వంశీధర్ రెడ్డి (సహ-రుణగ్రహీత) శ్రీమతి అరిమండ రాజ్యలక్ష్మి (సహ-రుణగ్రహీత)	జూలై 07, 2025	12 సెప్టెంబర్, 2025	రూ.41,06,320.83/- (రూపాయలు నలభైఒక లక్షల ఆరువేల మూడు వందల ఇరవై & ఎనభైమూడు పైసలు మాత్రమే),
ఆస్తి యొక్క వివరణ: నల్లపాడు, గుంటూరు మునిసిపల్ ఏరియా, నల్లపాడు, గుంటూరు జిల్లా పరిధిలోని ప్లాట్ నెం.లు26 నుండి 33, డి.నెం. 175/ఏ లోగల అనుబంధించిన ఈస్‌మెంట్స్ మరియు ఫిక్సర్లతో అందులోని ఆర్‌సిసి రూఫ్ నివాస బిల్డింగ్ యొక్క ఉమ్మడి ఏరియాతోసహా 868.4 చ.గ.లకుగాను 513.936చ.గ.ల పూర్తి విస్తీర్ణంలోని నివాస స్థలంలోని 39.75 చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని మరియు పేర్కొనబడని వాటా భాగంతోకలిపి 950 చ.అ.ల ప్లింత్ ఏరియాతో "పద్మజ టవర్స్"లోని 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.403 కలిగిన నివాస ఆస్తి మొత్తం భాగం మరియు **సరిహద్దులు:** తూర్పు: ఉమ్మడి కారిడార్; దక్షిణం: ఉమ్మడి లిఫ్ట్ మరియు కారిడార్; పడమర: ఒపెన్ టు స్కై. ఉత్తరం: ఒపెన్ టు స్కై.			

* అనువాదంలో వ్యత్యాసం ఉన్నచో, ఇంగ్లీష్ వెర్షన్‌ను పరిగణలోకి తీసుకోబడును.
ప్రదేశం: విజయవాడ
తేదీ: 15 సెప్టెంబర్, 2025
సం/- (అధీకృత అధికారి) అర్కా ఫిన్‌క్యాప్ లిమిటెడ్
A Kirloskar Group Company
స్టేటస్ లైన్‌లోని 'కిర్లోస్కర్' గుర్తు కిర్లోస్కర్ ప్రొప్రైటరీ లిమిటెడ్ యాజమాన్యంలో ఉంది మరియు అర్కా ఫిన్‌క్యాప్ లిమిటెడ్ అనుమతించబడిన వినియోగదారు.

SMFG IndiaCredit Pragati Ki Nayi Pehchaan
ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: 10వ అంతస్తు, ఆఫీసు నం.101, 102 & 103, 2వ నార్త్ అవెన్యూ, మేకర్ మాక్సిటీ, బంద్ర కుర్ల కాంప్లెక్స్, బంద్ర (ఈస్ట్), ముంబయి-400051.

డిమాండ్ నోటీసు
ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్") యొక్క నియమాల క్రింద.

క్రింది సంతకందారు **ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్) యొక్క అధీకృత అధికారిగా,** వ్యవహరిస్తూ చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులు జారీచేసి రూల్ 3తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజుల్లోగా** సదరు నోటీసుల్లో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీతలను కోరబడినది. క్రింది సంతకందారు భావించునది ఏమనగా, రుణగ్రహీతలు డిమాండ్ నోటీసులను పొందుటకు నివారించారు, అందుకుగాను రూల్స్ ప్రకారం నోటీసును ఇంటి పరిసరాల్లో అతికించుట & ప్రచురించుట జరిపినారు. డిమాండ్ నోటీసులోని విషయాలు ఇందు దిగువ వివరించబడినవి:

రుణగ్రహీత(ల) పేరు & రుణ ఖాతా నంబరు	డిమాండ్ నోటీసు తేది & మొత్తాలు
1. సాయి సింధు టీ ప్యాలేస్, 2. పగడాల సుధాకర్ రెడ్డి, 3. పగడాల రమా దేవి, 4. పగడాల సుబ్బులు, LAN – 212121311207162	**26 ఆగస్టు, 2025,** 05 మార్చి, 2025 నాటికి **రూ.66,95,807/-** (రూపాయలు అరవై ఆరు లక్షల తొంబై ఐదు వేల ఎనిమిది వందల ఏడు మాత్రమే)

తాకట్టుపెట్టిన స్థిరాస్తి వివరణ
రాణిగారి తోట, చలసాని నగర్, కృష్ణలంక, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మరియు ఎస్.ఆర్.ఒ పటమట పరిధి, కృష్ణా జిల్లా, ఆం.ప్ర. లోగల ఎన్.టి.ఎస్.నం.368/3, 369/1, ప్లాట్ నం.128, ఎల్.పి.నం.11/85, రెవెన్యూ వార్డు నం.10, బ్లాక్ నం.11, బ్లాక్ నం.ఎఫ్, పన్ను రసీదు ప్రకారం డోర్ నం.41-28/1-66, అసెస్మెంట్ నం.1073117950తో 72.0చ.గ.లు లేదా 60.0చ.మీ.లలో నిర్మించిన ఒక పాత ఆర్.సి.సి.రూఫ్ భవనము. సరిహద్దులు: షెడ్యూలు: తూర్పు: జె. ఆది లక్ష్మి ఆస్తి, దక్షిణం: కె. పాపయ్య ఆస్తి, పడమర: రోడ్డు, ఉత్తరం: వి. రమణయ్య ఆస్తి.

రుణగ్రహీతలను డిమాండ్ నోటీసులతో అనుసరించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది మరియు చెల్లింపుల రియలైజేషన్ తేదీ వరకు వర్తించబడు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ చార్జీలు, ఖర్చులు మరియు వ్యయాలతోపాటు ఈ ప్రచురణ తేది నుండి **60 రోజుల్లోగా** ఇందు పై పేర్కొన్న డిమాండ్ చేసిన మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడుచున్నది. రుణగ్రహీతలు గమనించాల్సింది: రుణగ్రహీతలచే తాకట్టుపెట్టిన సెక్యూర్డ్ అసెట్స్‌గా స్థిరాస్తి/ఆస్తుల పై సెక్యూర్డ్ డెట్స్‌ను రుణగ్రహీతలచేత సెక్యూర్డ్ క్రెడిటర్ **ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్స్** నుండి రుణ మొత్తాలను పొందియున్నారని దయచేసి గమనించండి. రుణగ్రహీతలు నిర్ణీత సమయంలోగా పూర్తిగా బకాయిలను చెల్లించుటలో విఫలంచెందినందున, **ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్స్** సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనంచేసుకొనుటకు, చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద హక్కులన్నింటిని వినియోగించుకొనుటతో రియలైజ్ చెల్లింపుల క్రింద చట్టం మరియు రూల్ క్రింద అందుబాటులోగల ఇతర రెమిడీ యొక్క ఇన్‌వోకింగ్ ద్వారా లేదా అమ్మకం రూపేనా దానిని బదిలీచేయుటకు అరుమతించబడరు. **ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్స్** అమ్మకం లేదా బదిలీకు అధికారాలను వినియోగించుటకు ముందు సెక్యూర్డ్ అసెట్స్‌ను అటాచ్& లేదా సీలు చేయు అధికారాలు కూడా కలిగియున్నారు. అదే విధంగా సెక్యూర్డ్ అసెట్స్ అమ్మకం జరుపబడును. మిగతా బకాయిల ను రాబట్టుటకు విడిగా లీగల్ ప్రొసీడింగ్స్ ప్రారంభించుటకు కూడా **ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్స్** అధికారాలు కలిగియుంటుంది. తాకట్టుపెట్టిన ఆస్తుల విలువ విషయంను **ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్స్** కు బకాయిల క్రింద చెల్లించబడును. దీనికి తోడు ఏదేని ఇతర చట్టం క్రింద **ఎస్ఎంహెచ్ఎఫ్‌సి** కు అందుబాటులోగల అన్ని ఇతర రెమెడీసును స్వతంత్రను పాటించును.
సెక్యూర్డు అసెట్సును విడిపించుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షను 13(8)పై మరియు తదుపరి చట్టం యొక్క సెక్షను 13(13)కు తదుపరి రుణగ్రహీత శ్రద్ధవహించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది, ఏదైతే **ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్స్** యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేనిదే, సెక్యూర్డు అసెట్సు దేనినైనా అమ్మకం, లీజు లేదా ఇతర రూపాల (వ్యాపారం యొక్క సాధారణ కోర్సులో ఇతరత్రా) రూపేనా బదిలీచేయుట లేదా సెక్యూర్డు అసెట్సుతో లావాదేవీలు జరుపుట లేదా కూల్చుట నుండి రుణగ్రహీత నిషేదింపబడినారు మరియు పై విధానాన్ని పాటించనియో, సదరు చట్టం యొక్క సెక్షన్ 29 క్రింద శిక్షకు గురికాగలరు. డిమాండ్ నోటీసు కాపీని క్రింది సంతకందారు నుండి సేకరించవచ్చును మరియు రుణగ్రహీతలు దానిని అవసరమనుకొంటే క్రింది సంతకందారు నుండి ఏదేని పనిదినమున పనివేళల్లో సేకరించవచ్చును.

ప్రదేశం: ఆం.ప్ర.
తేది: 12.09.2025.
సం/- అధీకృత అధికారి, ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్

జైళ్ల కంటే దారుణంగా బెగ్గర్స్ హోమ్స్ : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : ప్రభుత్వాలు నిర్వహిస్తున్న బెగ్గర్స్ హోమ్స్ జైళ్ల కంటే దారుణంగా ఉన్నాయని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. బెగ్గర్స్ హోమ్స్‌ను దాతృత్వ సంస్థలుగా ప్రభుత్వాలు నడుపుతున్నాయని విమర్శించింది. ఇలాంటి హోమ్స్‌ను వ్యక్తి పునరుద్ధరణ, నైపుణ్యాభివృద్ధి, సమాజంలో తిరిగి విలీనం చేసే కేంద్రాలుగా భావించాలని కోర్టు స్పష్టం చేసింది. బెగ్గర్స్ హోమ్స్‌లో 'అధిక రద్దీ, అపరిశుభ్ర పరిస్థితులు, ఏకపక్షం లేదా అసంకల్పిత నిర్బంధం, వైద్య చికిత్స నిరాకరణ, మానసిక-శారీరక అవసరాలను నిర్లక్ష్యం చేయడం, వ్యక్తిగత స్వేచ్ఛపై పరిమితులు, జైలు లాంటి వాతావరణం' వంటివి కేవలం విధాన వైఫల్యం కాదని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (జీవించే హక్కు)ను ఉల్లంగించడమేనని సుప్రీంకోర్టు పేర్కొంది. దేశవ్యాప్తంగా ఉన్న బెగ్గర్స్ హోమ్స్ నిర్వహణను మెరుగుపర్చాలని దాఖలైన పిటిషన్‌పై ఇచ్చిన తీర్పులో సుప్రీంకోర్టు ఈ విషయాలను వెల్లడించింది. పిటిషన్‌ను విచారించిన జస్టిస్ జెబి పార్థివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌ల ధర్మాసనం ఈ నెల 12న తీర్పును వెలువరించింది. ఆదివారం తీర్పు పూర్తి పాఠం అందుబాటులోకి వచ్చింది. నిరుపేదలు, జైళ్లలో ఖైదీలకు అందే ప్రాథమిక రాజ్యాంగ రక్షణలను కూడా బిచ్చగాళ్లు కోల్పోతున్నారని తీర్పులో కోర్టు పేర్కొంది. బెగ్గర్స్ హోమ్స్ రాజ్యాంగబద్ధమైన ట్రస్ట్ అని, వీటి ద్వారా అత్యంత దుర్బల వర్గాలకు అధిక రక్షణ, గౌరవం, ఆరోగ్యం, ఆశ్రయం, గోప్యత, మానవీయ ఓదార్పు వంటి హక్కులకు ప్రభుత్వం హామీ ఇస్తుందని కోర్టు తెలిపింది. ఇవి సమగ్ర పునరావాస సేవలతో నిండిన స్వభావంతో ఉండాలని, సామాజిక న్యాయం లభించే స్థలాలుగా గుర్తించాలని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా బెగ్గర్స్ హోమ్స్‌లో ఆరోగ్య పరీక్షలు, ఆడిట్‌లను నిర్వహించాలని ఆదేశించింది. బెగ్గర్స్ హోమ్‌లో ప్రవేశం పొందిన వ్యక్తులకు 24 గంటలలోపు తప్పనిసరి తనిఖీలు, ఈ గృహాలలో అందించే ఆహారం యొక్క పోషక ప్రమాణాలను ధ్రువీకరించడానికి అర్హత కలిగిన డైటీషియన్, కనీసం రెండు సంవత్సరాలకు ఒకసారి మౌలిక సదుపాయాలను సమీక్షించడం, రద్దీ- అంటు వ్యాధుల వ్యాప్తిని నివారించడానికి అధికారులు, వృత్తి శిక్షణ లభ్యత, మహిళలు లేదా పిల్లలకు గోప్యత, భద్రత, విద్య-కౌన్సెలింగ్‌ను కల్పించడానికి ప్రత్యేక సౌకర్యాలు ఉండాలని సుప్రీంకోర్టు తెలిపింది.

Home First Finance Company India Limited
homefirst We'll take you home
CIN: L65990MH2010PLC240703
Website: homefirstindia.com Phone No.: 18003008425
Email ID: loanfirst@homefirstindia.com

అనుబంధం-IV-A (రూల్ 8(6) నియమాలను చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతకు ప్రకటన ఇవ్వడమేమనగా, కాలం నెం.(3) ప్రకారం దిగువ నిర్ణీత ఆస్తులను కాలంనెం.(2) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు పెట్టబడినది/చార్జ్ చేయబడినది, ఇందు దిగువ వివరించిన దాని బకాయి ప్లస్ వడ్డీ రియలైజేషన్ కొరకు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకోబడినది మరియు ఆ విధంగా బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలంచెందినట్లైతే, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు ఆస్తులు అమ్మకం ద్వారా బకాయిలను రాబట్టుటకు ప్రతిపాదిస్తున్నారు మరియు దిగువ వివరించినట్లు **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది మరియు అది అక్కడ అలాగే"** ప్రాతిపదికన విక్రయించబడును. **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**కు బకాయి కాలం(1) ప్రకాం రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత నుండి బకాయిల మొత్తాల రికవరీకొరకు **"ఆన్ లైన్"** ద్వారా వేలం నిర్వహించబడును.

క్ర సం.	రుణగ్రహీతలు మరియు సహ-రుణ గ్రహీతలపేరు	ఆస్తి చిరునామా	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు మొత్తం	స్వాధీనతా తేది	రిజర్వు ధర	ధరావత్తు మొత్తం	వేలం యొక్కతేది & సమయం	ధరావత్తు & పత్రాలు దాఖలుచేయుటకు చివరి తేది& సమయం	అధీకృత అధికారి నెంబరు
1.	పరుపల్లి జ్యోతి బాబు-, పరుపల్లి సబేర	డోర్ నెం:4-8, డో.నెం:38,మూల్యాంకనం నెం:403, ఎల్.పి.నెం.345, పీసపాడు గ్రామ పంచాయితీ ఏరియా, క్రోసూర్ మండలం, పెదకూరపాడు ఉప జిల్లా ఇల్లక, నరసారావుపేట రి జిల్లా, పల్నాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్,522410 సరిహద్దులు: తూర్పు-పంచాయితీ బజారు-38', దక్షిణం-పరుపల్లి ప్రసాద్ రావు ఆస్తి-35',పడమర-పరుల్లి త్రిడసు ఆస్తి-38', ఉత్తరం-పంచాయితీ బజార్-35'.	03-Dec-24	6,17,957	08-Feb-25	7,84,000	78,400	30-09-2025 (11am-2pm)	28-09-2025 (Upto 5pm)	8686845725
2.	నల్లపాటి రమేష్, తనూజా చింత,	డోర్ నెం:105, క్రొత్త డో.నెం:32-9-40,పాత డోర్ నం. 32-8-6, డోర్ నం.105, డోర్ నం. 105/2, తెనాలి, తెనాలి టౌన్ ఏరియా, తెనాలి మండలం, తెనాలిఎస్ఆర్ఒ, గుంటూరు జిల్లా : ఆంధ్రప్రదేశ్ 522201	04-Mar-24	35,43,291	02-Jan-25	31,38,000	3,13,800	30-09-2025 (11am-2pm)	28-09-2025 (Upto 5pm)	8686845725
3.	మోటూరి అదృష్టం, మోటూరి శ్రీకాంత్	ఇంటి నం. 824/57, డోర్ నం. 11-371, మూల్యాంకనం నెం. 2148, బ్లాక్ నం.11, కొల్లిపర జిపి & గ్రామం, కొల్లిపర మండలం, ఉప-డివిజన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్-522304	03-Oct-23	11,10,889	13-May-25	18,23,000	1,82,300	30-09-2025 (11am-2pm)	28-09-2025 (Upto 5pm)	8686845725

నియమ & నిబంధనలు

ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్	వివరాలు, ఇతర నియమనిబంధనల కొరకు ఇ-వేలం వెబ్‌సైట్	ధరావత్తు/ ఇతర మొత్తాలను డిపాజిట్ చేయుటకు ఖాతా నెం:	బ్రాంచ్ ఐఎఫ్ఎస్‌సి కోడ్	లబ్దిదారు పేరు
కంపెనీ పేరు : ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్) హెల్ప్‌లైన్ నెం.: 079-35022160/ 149/ 812 సంప్రదించు వ్యక్తి: రామ్ శర్మ-8000023297 e-mail id:- ramprasad@auctiontiger.net and Support@auctiontiger.net.	http://www.homefirstindia.com https://homefirst.auctiontiger.net	912020036268117- హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్-యాక్సిస్ బ్యాంక్‌లిమిటెడ్, ఎంఐడిసి, అంధేరి ఈస్ట్.	UTIB0000395	అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

బిడ్ పెంపుదల మొత్తం-రూ.10,000/-. వెబ్‌పోర్టల్: (https://homefirst.auctiontiger.net) వద్ద సమకూర్చిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా క్రింది సంతకందారుచే విక్రయించబడుతుంది. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధరణ నియమ & నిబంధనలు కలిగియున్న ఇ-వేలం టెండరు పత్రం పోర్టల్ సైటు వద్ద అందుబాటులో ఉంటాయి. అధీకృత అధికారి తెలిసినంత వరకు ఆస్తులపై రుణభారాలు ఏవీ లేవు. అయితే, ఆసక్తిగల బిడ్డరుదారులు రుణభారాలకు సంబంధించి వారి స్వతంత్ర విచారణ జరుపుకోవలెను. వేలంకు వుంచబడు ఆస్తి యొక్క టైటిల్ మరియు వారి బిడ్ దాఖలుకు ముందు ఆస్తికి సంబంధించిన క్లెయింలు/ హక్కులు/బకాయిలును సరిచూసుకోవలెను. ఇ-వేలం ప్రకటన హోమ్ ఫస్ట్ యొక్క ఏదేని భరోసా ఏదేని బాధ్యతను తీసుకోదు. హోమ్ ఫస్ట్‌కు తెలిసిన లేదా తెలియని ప్రస్తుత మరియు తదుపరి రుణభారాలు అన్నింటితో విక్రయించబడుతుంది. అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదేని థర్డ్ పార్టీ క్లెయింలు/ హక్కులు/ బకాయిలకు బాధ్యత వహించరు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సిఫారసు చేసిన నియమ& నిబంధనల ప్రాతిపదికన విక్రయించబడుతుంది. ఏదేని వ్యత్యాసం విషయంలో ఇంగ్లీష్ వర్షన్ నోటీసును పరిగణలోకి తీసుకోబడును.
గమనిక: SARFAESI చట్టం, 2002 క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు ప్రకటన.
రుణగ్రహీత/ హామీదారులు ఇ-వేలం తేదికి ముందు తాజా వడ్డీ మరియు అన్సిలరీ వ్యయాలతోపాటు డిమాండ్ నోటీసులో పేర్కొన్నట్లుగా చెల్లించవలసిందిగా గమనించగలరు, విఫలం చెందినచో, వడ్డీ మరియు ఖర్చులతో వసూలు చేయుట కొరకు ఆస్తి వేలం వేయబడుతుంది / విక్రయించబడుతుంది.

తేది: 15-09-2025, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్.
సం/- అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

జీవన సౌరభం

ఏ పొరపాటూ చేయట్లేదంటే.. కొత్తగా ఏదీ ప్రయత్నించట్లేదన్న మాట.

మీ కోసం

కర్పూరాన్ని నువ్వులనూనెలో కరిగించి తల, ఛాతీ, పాదాలకు మర్దన చేస్తే జలుబు, దగ్గు నుంచి ఉపశమనం కలుగుతుంది.

మంత్రం మందు కాదు

'రాముూ.. నువ్వు బడికి రాక వారం రోజులు అయింది. ఏదైనా ఊరు వెళ్ళావా?' అడిగారు మాస్టారు. 'లేదు సార్. నాకు ఒంటి మీద మంత్రం పొక్కులు వచ్చాయి. వాటితో పాటు జ్వరం కూడా వచ్చింది. అందుకే రాలేదు' అని సమాధానం చెప్పాడు రాము. 'అవి మంత్రం పొక్కులు అని ఎవరు చెప్పారు రాముూ?' అని మాస్టారు అడిగారు. 'మా నానమ్మ చెప్పింది సార్' అని చెప్పాడు రాము.

'అవి తగ్గడానికి ఏం చేశారు రాముూ?' అని మాస్టారు అడిగారు. 'మా ఇంటి దగ్గర్లో ఒకామె ఉన్నారు. మా నానమ్మ రోజూ ఆమె దగ్గరకు తీసుకెళ్లి మంత్రం పెట్టించింది సార్' అని సమాధానం చెప్పాడు రాము.

'రాముూ.. మీ నానమ్మ అంటే చదువుకోలేదు. నువ్వైనా చెప్పాలి కదా! నిజానికి అవి మంత్రం పొక్కులు కాదు. శరీరం మీద అలాంటి పొక్కులు ఎక్కువగా వస్తే మనకు పొంగు లేదా ఆటలమ్మ వచ్చినట్లు అనుకోవాలి. వీటితో పాటు జ్వరం వస్తే వెంటనే వైద్యుల దగ్గరికి వెళ్ళాలి. మంత్రం మందు కాదు. సాధారణంగా వైరస్ వల్ల అవి వస్తాయి. అవి ఒకరి నుంచి వేరొకరికి కూడా వస్తాయి. కాబట్టి వైద్యుల సూచనలు పాటిస్తూ, జాగ్రత్తగా ఉండాల'ని వివరంగా మాస్టారు చెప్పారు.

– యం.రాం ప్రదీప్,
జెవివి సభ్యులు, తిరువూరు,
94927 12836.

విందాం.. నేర్చుకుందాం

అమ్మమ్మ చెప్పే
కమ్మని కథలు
విందాం.. నేర్చుకుందాం

తాతయ్య చెప్పే
చక్కని సామెతలు
విందాం.. నేర్చుకుందాం

అమ్మ చెప్పే
మంచి మాటలు
విందాం.. నేర్చుకుందాం

నాన్న చెప్పే
గురుతర బాధ్యతలు
విందాం.. నేర్చుకుందాం

అత్త చెప్పే
ముద్దు ముచ్చట్లు
విందాం.. నేర్చుకుందాం

మామయ్య చెప్పే
నీతి పద్యాలు
విందాం.. నేర్చుకుందాం

అందరి మన్ననలు
పొందుతూ
కలసి ఉంటే కలదు
సుఖమని ఉందాం..
చక్కగా ఎదుగుదాం

– కయ్యూరు
బాలసుబ్రహ్మణ్యం,
77802 77240.

నేను గీసిన బొమ్మ

– ఇ.పవన్‌రాజ్, 10వ తరగతి,
జెడ్‌పిహెచ్‌ఎస్ అండ్ ఆర్ కాలనీ గజ్వేల్,
సిద్ధిపేట.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఆరోగ్య కేరళ దేశానికే ఆదర్శం..

దేశం అభివృద్ధి మార్గంలో నడుస్తోంది అనడానికి ప్రత్యక్ష ఉదాహరణ ఆ దేశంలో ప్రతి బిడ్డా జీవించే హక్కుని కాపాడడం. దేశంలో పుట్టిన ప్రతి చిన్నారి ఎదుగుదల పట్ల ప్రభుత్వాలు చూపే శ్రద్ధకి అది కొలమానం. తల్లీబిడ్డా సంరక్షణ కోసం పాలకులు తలపెట్టిన చర్యలు అందులో కీలకం. అయితే ఇది సాధించేందుకు 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశం నేటికీ ఆపసోపాలు పడుతోంది. కానీ ప్రజల అక్షరాస్యత, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపే కేరళ రాష్ట్రం ఆ మైలురాయిని సునాయాసంగా అధిగమించింది. అక్కడ ఏలుబడిలో ఉన్న వామపక్ష ప్రభుత్వం దశాబ్దాల తరబడి అవలంబించిన ప్రజారోగ్య విధానాలు ఆ లక్ష్యం సాధించేలా చేశాయి. ఈ విజయం ఏ స్థాయిదంటే, అమెరికా వంటి దేశాల శిశుమరణాల రేటుని అధిగమించేంతగా.. ఒక రాష్ట్రం తన దేశ సగటుని మించిపోయేంతలా చేసిన ఆ కృషి గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి.

కేరళ రాష్ట్రం శిశు మరణాల రేటు (ఐఎంఆర్)ని ప్రతి వెయ్యి ప్రసవాలకి, 5కి తగ్గించింది. ఇది అమెరికా(5.6) కంటే తక్కువ. మన దేశ సగటు (25) కంటే ఐదు రెట్లు తక్కువని 2023 సాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్(ఎస్ఆర్ఎస్) గణాంకాల నివేదిక తెలిపింది. ఈ రాష్ట్రంలో నవజాత శిశు మరణాల రేటు కూడా 4 కంటే తగ్గింది. దేశ సగటు(18) కంటే ఇది చాలా మెరుగ్గా వుందని నివేదిక పేర్కొంది. అభివృద్ధి చెందిన దేశాల స్థాయిలో కేరళ ఈ విజయం సాధించినట్లు భారత రిజిస్ట్రార్ జనరల్ విడుదల చేసిన నివేదిక కొనియాడింది.

సర్వే ప్రకారం భారత శిశు మరణాల రేటు 2013లో 40 ఉంది. 2023లో 25కి తగ్గింది. తల్లీపిల్లల ఆరోగ్యం విషయం అంచనా వేసేందుకు ఈ సూచిక ఎంతో కీలకమైంది. కేరళలో 2021లో ఈ రేటు 6 ఉంటే, 2023 వచ్చేసరికి 5కి తగ్గింది. 'ఇది రాష్ట్ర ఆరోగ్యవిభాగం చేసిన విశిష్ఠ కృషి వల్లే సాధ్యమైందని కేరళ ఆరోగ్యశాఖా మంత్రి వీణా జార్జ్ అంటున్నారు. ఇంకా ఆమె ఏం చెప్పారంటే..

'2010లో ఐఎంఆర్ సూచిక వద్ద కేరళ 12 దగ్గర నిలబడింది. అప్పటి నుండీ కేరళ ప్రభుత్వం ఆరోగ్యశాఖలో శిశు మరణాల గణాంకాలు, క్లినికల్ ప్రోటోకాల్స్, గర్భిణీ–నవజాత శిశు సంరక్షణ సేవలని విస్తరించింది. దీంతో క్రమంగా మరణాల రేటు తగ్గుతూ వచ్చింది.

ఆస్పత్రులని జాతీయ ప్రమాణాలకు తగినట్లు అప్‌గ్రేడ్ చేశాం. ప్రసవం జరిగే ఆస్పత్రులన్నింటిలోనూ ప్రమాణాలు మెరుగుపర్చేలా చర్యలు తీసుకున్నాం. రాష్ట్రంలో 16 ఆస్పత్రులు నేషనల్ టార్గెట్ క్వాలిటీ సర్టిఫికెట్లు పొందాయి. ఆరు హాస్పటళ్లు నేషనల్ ముస్కాన్ గుర్తింపుని దక్కించుకున్నాయి. మాతాశిశువుల ఆరోగ్య సంరక్షణ కోసం అనుకూల ఆస్పత్రి పథకాన్ని దేశంలో తొలిసారి కేరళ రాష్ట్రమే అమలుచేసింద'ని వీణా చెప్పారు.

కిశోర నోడల్ అధికారి డాక్టర్ అమర్ ఫెట్టల్ ఈ విషయంపై మాట్లాడుతూ 'ఈ పురోగతి సాధించడానికి కిందిస్థాయి ఉద్యోగి నుండి ఎంతో శ్రమించారు. ఈ విజయంలో మహిళల అక్షరాస్యత ముఖ్యపాత్ర పోషిస్తుంది. సరైన టీకాలు, తల్లిపాలు, గర్భ సంరక్షణ, గర్భిణీ సంరక్షణ ఇవన్నీ సజావుగా నిర్వహించాలంటే ప్రతి అమ్మ విద్యావంతురాలై ఉండాలి. ఆ దిశగా ప్రతి అమ్మకి అవగాహన కల్పించేలా ఫీల్డ్ సిబ్బంది, ఆశా వర్కర్లు, కిందిస్థాయి కార్మికులు మహిళల్లో అక్షరాస్యత పెంచేలా కృషిచేశారు. ఆ తరువాతే శిశు సంరక్షణపై దృష్టి పెట్టారు' అని అమర్ చెప్పారు. ఇంకా ఆయన దీని గురించి మరింత వివరించారు.

'శిశు సంరక్షణను మూడు దశలుగా విభజించాలి. మొదటి 28 రోజులు అత్యంత కీలక దశ. దీనిని క్రిటికల్ కేర్ అంటాం. ఆ తరువాత బిడ్డకి ఏడాది వయసు వచ్చేవరకు రెండో దశ. ఇక ఐదేళ్ల వరకు సంరక్షించడం మూడో దశ. మా ప్రయత్నాలు మొదటి దశలోనే అద్భుత విజయాలు సాధించాయి. ప్రాథమిక దశలో బిడ్డల ఆరోగ్యాన్ని కీలకంగా సంరక్షిస్తే మరణాల రేటుని గణనీయంగా తగ్గించవచ్చు. అలాగే జన్యుపరమైన గుండె వ్యాధుల వంటి సమస్యలకి తక్షణమే పరిష్కారం చూపాం.

ప్రతి ప్రసూతి ఆస్పత్రిలో న్యూ బోర్న్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్ అమలు చేశాం. దీని ద్వారా జన్యు లోపాలను ముందుగానే గుర్తించగలుగుతున్నాం. చికిత్స అందిస్తున్నాం. దీని కోసం 'హృదయం ప్రాజెక్టు(2017 ఆగష్టు నుండి) సమర్థవంతంగా అమలవుతోంది. ఈ పథకం ద్వారా ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించుకున్న చిన్నారుల సంఖ్య ఇప్పటివరకు 8,450కి చేరింది. దీంతో గుండె సంబంధిత మరణాలను 41 శాతానికి తగ్గించాం. అలాగే 'మాతృయానం' పథకం ద్వారా ప్రసవానంతర తల్లి–శిశువు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాం. ఉచిత రవాణా దగ్గర నుండి, గిరిజన–తీర ప్రాంతాల్లో నవజాత శిశువుల కోసం ఐసీయులు, అరుదైన జన్యు వ్యాధుల చికిత్స కోసం ప్రభుత్వ నిధులు అమలు చేస్తున్నాం. అలాగే ప్రతి శిశువు జీవితంలో తొలి 1000 రోజుల్లో పోషణ, మానసిక, ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింద'ని డాక్టర్ అమర్ చెప్పారు.

పల్లెలు, పట్టణాలు తేడాలేకుండా మరణాల రేటు తగ్గించేందుకు కేరళ కృషి చేస్తోంది. గిరిజన, తీర ప్రాంతాల్లో కూడా నవజాత శిశువుల కోసం అక్కడ ఐసీయులు ఏర్పాటు చేశారు.

దేశంలో వివిధ రాష్ట్రాల్లో నమోదైన ఈ గణాంకాలను ఒకసారి పరిశీలిద్దాం. ఉత్తరప్రదేశ్ (37), దక్షిణ భారత రాష్ట్రాలైన తమిళనాడు(12), కర్నాటక(14), తెలంగాణ(18), ఆంధ్రప్రదేశ్(19)గా నమోదైంది. అలాగే గ్రామీణ–పట్టణ ప్రాంతాల తేడాలు లేకుండా సమాన స్థాయి ఐఎంఆర్‌ని సాధించిన ఏకైక రాష్ట్రంగా కేరళ నిలిచిందని నివేదిక పేర్కొంది.

వీణా జార్జ్

సరికొత్తగా.. వినూత్నంగా ...

సినిమా ఈ శతాబ్దంలోనే పుట్టి పరిమళించిన సమాహార కళారూపం. జన సామాన్యానికి అందుబాటులో ఉండి వారిని అమితంగా ఆకర్షిస్తున్న ఏకైక సాహితీ రూపం కూడాను. అలాంటి సినిమాల్లో యువతను ఆకట్టుకునే కథలతోపాటుగా యువత ఎదుర్కొనే సామాజిక, భావోద్వేగ, సృజనాత్మక అంశాలను పట్టిచూపుతూ కూడా చాలా సినిమాలు వస్తున్నాయి. మొదట్లో నిరుద్యోగం, చదువు సంధ్యలు, వివాహాలు, కుల, మతపరమైన భావనలతోనూ కొన్ని కథనాలు వచ్చాయి. దర్శకుల ప్రతిభ, నటీనటుల అనునయం వెరసి చాలా సినిమాలు సందేశాత్మకంగా ముందుకు సాగుతూ ఆబాల గోపాలాన్ని ఆకట్టుకుంటూనే ఉన్నాయి. నాటి పాతతరం నుంచి నేటి కొత్తతరం వరకూ కూడా ప్రేమ కథా చిత్రాలకు కొదవే లేదు. ప్రేమ అంశాలను ఇతివృత్తంగా తీసుకుని వచ్చిన సినిమాలు సైతం బాక్సాఫీసు వద్ద రికార్డులు కొల్లగొట్టాయి. సామాజిక సమస్యను పట్టిచూపిన 'కోర్టు' సినిమా సరికొత్త విజయాన్ని సొంతం చేసుకుంది. తొలిప్రేమ (1998)లో పవన్ కల్యాణ్, కీర్తి రెడ్డి పాత్రలకు తగ్గట్టుగా నటించారు. ఒక్కడు (2003)లో మహేష్‌బాబు, భూమిక మంచిగానే నటించారు. బొమ్మరిల్లు (2006) కొడుకు పట్ల తండ్రి 'పొజెసివ్‌నెస్'ని ఒక కథాంశంగా తీసుకుని తండ్రీ కొడుకుల మధ్య ఉండాల్సిన 'స్పేస్'ని డిస్కస్ చేసిన సినిమా. హీరోగా సిద్ధార్థ, హీరోయిన్‌గా జెనీలియా పోటీపడి నటించారు. నువ్వు నాకు నచ్చావ్ (2001) సినిమా వెంకటేష్, ఆర్తి అగర్వాల్ నటించిన ప్రేమ కథా చిత్రం. 'గమ్యం 2008' సినిమా పైకి ప్రేయసిని వెతుక్కుంటూ ప్రియుడు చేసే మోటార్ సైకిల్ యాత్రగా కనిపించినా ఒక రకంగా అది అతడి అంతర్గత ప్రయాణం. శర్వానంద్, కమలినీ ముఖర్జీ సినిమాలో జంటగా నటించారు. ఘాజీ సినిమా ద్వారా యువ దర్శకుడు సంకల్ప్‌రెడ్డి జాతీయ అవార్డును సైతం కైవసం చేసుకున్నారు.

కోచింగ్ సెంటర్‌లో ప్రేమే 'లిటిల్‌హార్ట్స్'

తాజాగా 'లిటిల్ హార్ట్స్' సినిమా ప్రేక్షకుల ఆదరాభిమానాలను చూరగొంటోంది. ఈటీవీ విన్ ప్రొడక్షన్ నుంచి వచ్చిన మొట్ట మొదటి థియేట్రికల్ కూడా ఇదే కావటం విశేషం. '90స్ మిడిల్‌క్లాస్ బయోపిక్'తో యువతకు చేరువైన మౌళి తనూజ్ ఇందులో కథానాయకుడిగా నటించారు. దర్శకుడు ఆదిత్య హసన్ దీనికి నిర్మాత. ఈనెల ఐదోతేదీన విడుదలైన ఈ సినిమా పెద్ద సినిమాలను సైతం పక్కకు నెట్టేసి అప్రతి హతంగా ముందుకు సాగుతోంది.

కథలోకి వెళ్తే అఖిల్ (మౌళి తనూజ్) చదువుల్లో అంతంత మాత్రమే. అందుకే ఎంసెట్‌లో ర్యాంక్ రాదు. పేమెంట్ సీట్‌తో ఏదో ఒక కాలేజీలో ఇంజినీరింగ్ చేరాలనుకుంటాడు. కానీ, తండ్రి గోపాలరావు (రాజీవ్ కనకాల) మాత్రం లాంగ్ టర్మ్ కోచింగ్‌కి పంపిస్తాడు. కాత్యాయని (శివానీ నాగారం)ది కూడా అదే కథే. ఆమె తల్లిదండ్రులిద్దరూ డాక్టర్లే. తమ కూతురిని కూడా డాక్టర్‌గా చూడాలనేది వాళ్ల లక్ష్యం. అందుకే కాత్యాయని కూడా ఇంటర్ తర్వాత లాంగ్‌టర్మ్ కోచింగ్‌లో చేరుతుంది. అక్కడే అఖిల్, కాత్యాయని పరిచయమవుతారు. ఆ పరిచయం ప్రేమకు దారి తీస్తుంది. అఖిల్ తన మనసులో మాటని బయట పెడతాడు. అప్పుడు కాత్యాయని తనకు సంబంధించిన ఓ విషయాన్ని బయట పెడుతుంది. దాంతో ఈ జంట ప్రేమకథలో ఓ పెద్ద మలుపు. ఇంతకీ కాత్యాయని చెప్పిన ఆ విషయం ఏమిటి? వీళ్లిద్దరి మధ్య ప్రేమకి ఎదురైన సమస్య ఏమిటి? ఆ ప్రేమ కథ కంచికి చేరిందా లేదా? అనేది మిగతా కథ.

అడుగడుగునా ఫన్

క్యాంపస్ స్టోరీలుగా, ప్రేమ, వినోద కథలుగా అవి తెలుగు ప్రేక్షకులకు సుపరిచితం. కోచింగ్ సెంటర్ నేపథ్యంలో సాగే ప్రేమకథే ఈ చిత్రం. అంతగా చదువు అబ్బని ఓ అబ్బాయి, అమ్మాయి చుట్టూ తిరిగే కథ ఇది. చాలా సింపుల్‌గానూ, కావాల్సినంత ఫన్‌ను పండించిందనే చెప్పాలి. యువతరం నేపథ్యంలో బోలెడన్ని నవ్వులను పూరిస్తూ అందరికీ కనెక్ట్ అయ్యే కథ. పాత్రలతో పాఠశాల, కళాశాల జ్ఞాపకాల్లోకి తీసుకెళుంది. జియో సిమ్ రాక ముందు అంటూ నాయకా నాయికలు, వాళ్ల కుటుంబ నేపథ్యాల పరిచయంతో ఈ సినిమా కథ మొదలవుతుంది. హీరోకి ముందే ఓ ప్రేమకథ ఉన్నా...హీరోయిన్‌కి దగ్గర య్యేందుకు అతను చేసే ప్రయత్నాలే ప్రధానంగా ప్రథమార్ధం సాగుతుంది. తన కొడుకు గురించి ఐఐటీ, ఎన్ఐటీ అంటూ పెద్ద పెద్ద కలలు కని, నిరాశ చెందే ఓ ఫ్రస్ట్రేటెడ్ తండ్రిగా రాజీవ్ కనకాల ఆ పాత్రలో ఒదిగిపోయారు. అంతే ఫ్రస్ట్రేషన్‌తో కనిపించే హీరో ఫ్రెండ్ మధు (జయకృష్ణ) చేసే సందడి ప్రథమార్ధానికి హైలైట్. హీరోయిన్‌కి మళ్లీ దగ్గరయ్యేందుకు హీరో చేసే ప్రయత్నాలు, దగ్గరయ్యాక హీరో ఇచ్చే సర్‌ప్రైజులు, అవి ఇంట్లో వాళ్లకు తెలిసిపోవడంతో ఎదురయ్యే చిక్కులతో నవ్వులే నవ్వులు. కాత్యాయని పాట చుట్టూ అల్లిన సన్నివేశాలు ద్వితీయార్ధానికి మరింత బలాన్ని ఇచ్చాయి. ఆ పాట సినిమాలో చాలాసార్లు వినిపిస్తుంది. ప్రతిసారీ నవ్వులు పండుతాయి. రచనలో ఉన్న బలం అది. హీరోయిన్ ఇంట్లో సన్నివేశాలు, హీరో తమ్ముడు చేసే అల్లరి, బాహుబలి రిజల్ట్‌ని హీరోహీరోయిన్ల ప్రేమకథతో ముడిపెడుతూ సినిమాని నడిపించిన తీరు... ఇలా ప్రతి ప్రయత్నం, ప్రతి పాత్ర నవ్వులు పంచేదే. చుంచుమామని పికప్ చేసుకోవడం అంటూ హీరో చెప్పే సంభాషణలు, ఆ నేపథ్యం లోని సన్నివేశాలు నవ్వించినా, వాటితో ఓ మంచి సందేశం కూడా చెప్పాడు దర్శకుడు. పతాక సన్నివేశాలూ అలరిస్తాయి. ఒకట్రెండు సంభాషణలు మినహా... ఇంటిల్లిపాదీ కలిసి ఆస్వాదించే స్వచ్ఛమైన హాస్యం ఈ సినిమాకి కలిసొచ్చే మరో అంశం. అఖిల్ పాత్రలో మౌళి తనూజ్ చేసిన సందడి ఆకట్టుకుంటుంది. తన వయసుకు తగ్గ ఆ పాత్రని అలవోకగా చేశాడు. సోషల్ మీడియా కంటెంట్‌తోనూ, '90స్ మిడిల్‌క్లాస్ బయోపిక్'తోనూ నవ్వించి అందరికీ చేరువైన ఆయన... వెండితెరపై కూడా అంతే ప్రభావం చూపించాడు.కాత్యాయని పాత్రకి తగ్గ ఎంపిక అనిపిస్తుంది శివానీ నాగారం. ఆమె ఇలాంటి ఓ పాత్రని చేయడానికి ముందుకు రావడం మెచ్చుకోదగ్గ విషయమే. హీరో స్నేహితుడిగా కనిపించిన జయకృష్ణ పంచిన కామెడీ సినిమాకి ప్రధానబలం. తన టైమింగ్ బాగుంది. మరో స్నేహితుడిగా నిఖిల్ కనిపిస్తాడు. రాజీవ్ కనకాల, అనిత చౌదరి, ఎస్.ఎస్.కాంచి, సత్యకృష్ణన్ హీరో హీరోయిన్ల తల్లిదండ్రులుగా కథలో ప్రాధాన్యమున్న పాత్రల్లో కనిపిస్తారు. సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. సింజిత్ పాటలు చిత్రానికి ప్రధానబలం. కథలో భాగంగా వచ్చే పాటలు కూడా నవ్విస్తూ ఉంటాయి. విజువల్స్ మెప్పించేలా వచ్చాయి. బలమైన రచనతో రూపొందిన చిత్రమిది. దర్శకుడు సాయి మార్తాండ్ తెలిసిన కథనే, అందంగా, మంచి హాస్యంతో తెరపైకి తీసుకొచ్చిన తీరు ఆకట్టుకునేలా సాగింది.

భారత్ జయభేరి

- కుల్‌దీప్, అక్షర్ మాయ
- పాకిస్తాన్‌పై భారత్ అలవోక విజయం
- పాకిస్తాన్ 127/9, భారత్ 131/3

బ్యాటింగ్ చేస్తున్న సూర్యకుమార్

దుబాయ్ : ఆసియా కప్‌లో భారత్ వరుసగా రెండో విజయం సాధించింది. ఆదివారం దుబాయ్‌లో జరిగిన గ్రూప్–ఏ మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై 7 వికెట్ల తేడాతో గెలుపొందిన టీమ్ ఇండియా సూపర్4 బెర్త్ ఖాయం చేసుకుంది. 128 పరుగుల లక్ష్యాన్ని భారత్ 15.5 ఓవర్లలోనే ఛేదించింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (47 నాటౌట్, 37 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) అజేయ ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. ఓపెనర్లు అభిషేక్ శర్మ (31, 13 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు), శుభ్‌మన్ గిల్ (10, 7 బంతుల్లో 2 సిక్స్‌లు) ధనాధన్ ఆరంభాన్ని అందించారు. అభిషేక్ శర్మ నాలుగు ఫోర్లు, రెండు సిక్సర్లతో పాక్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. సూర్యకుమార్ యాదవ్, తెలుగు తేజం తిలక్ వర్మ (31, 31 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) స్పిన్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. పిచ్ నుంచి టర్న్ లభించగా.. స్పిన్నర్లపై భారీ షాట్లకు వెళ్లకుండా స్ట్రయిక్ రొటేషన్‌తో స్కోరు బోర్డును ముందుకు నడిపించారు. ఆఖర్లో తిలక్ వర్మ నిష్క్రమించినా..శివం దూబె (10 నాటౌట్, 7 బంతుల్లో 1 సిక్స్) తోడుగా సూర్య లాంఛనం ముగించాడు. ఛేదనలో ఏ దశలోనూ భారత్‌పై పాకిస్తాన్ బౌలర్లు ఒత్తిడి తీసుకురాలేకపోయారు. పాక్ బౌలర్లలో సయీం అయుబ్ (3/35) మూడు వికెట్లు పడగొట్టాడు. అంతకుముందు, టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్తాన్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 127 పరుగులే చేసింది. భారత స్పిన్నర్లు కుల్‌దీప్ యాదవ్ (3/18), అక్షర్ పటేల్ (2/18), వరుణ్ చక్రవర్తి (1/24) పాకిస్తాన్ బ్యాటర్లు చేతులెత్తేశారు. ఆ జట్టులో ఓపెనర్ ఫర్హాన్ (40, 44 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు), టెయిలెండర్ షహీన్ షా అఫ్రిది (33 నాటౌట్, 16 బంతుల్లో 4 సిక్స్‌లు) రాణించారు. ఆఖర్లో షహీన్ మెరుపులతో పాకిస్తాన్ మూడంకెల స్కోరు దాటగలిగింది. భారత పేసర్లు జస్‌ప్రీత్ బుమ్రా (2/28), హార్దిక్ పాండ్య (1/34) సైతం వికెట్ల వేటలో ఆకట్టుకున్నారు. తొలుత బంతితో, ఛేదనలో బ్యాట్‌తో అద్భుత ప్రదర్శన చేసిన భారత్ మరో 25 బంతులు మిగిలి ఉండగానే 7 వికెట్ల తేడాతో అలవోక విజయం సాధించింది. భారత స్పిన్ ద్వయం కుల్‌దీప్, అక్షర్ పటేల్‌లు 8 ఓవర్లలో 36 పరుగులకే ఐదు వికెట్లు పడగొట్టడం మ్యాచ్‌ను ఏకపక్షంగా మార్చివేసింది.

రన్నరప్‌తో సరి

డబుల్స్‌లో సాత్విక్–చిరాగ్, సింగిల్స్‌లో లక్ష్యసేన్

హాంగ్‌కాంగ్ ఓపెన్ సూపర్ 300

సాత్విక్–చిరాగ్

హాంగ్‌కాంగ్ సిటీ : హాంగ్‌కాంగ్ ఓపెన్ సూపర్ 500 టోర్నమెంట్‌లో భారత షట్లర్లు సాత్విక్–చిరాగ్, లక్ష్యసేన్ రన్నరప్‌గా నిలిచారు. పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టిలు రజత పతకం సాధించగా.. పురుషుల సింగిల్స్ విభాగంలో లక్ష్యసేన్ సిల్వర్ మెడల్ దక్కించుకున్నాడు. ఈ ఏడాది తొలిసారి ఫైనల్లో ఆడిన సాత్విక్ జోడీ, లక్ష్యసేన్‌లు పసిడి పతకానికి అడుగు దూరంలో ఆగిపోయారు. ఆదివారం జరిగిన మెన్స్ డబుల్స్ ఫైనల్లో వరల్డ్ నం.7 చైనా షట్లర్లు లియాంగ్ కెంగ్, వాంగ్ చెంగ్‌లు 19–21, 21–14, 21–17తో మూడు గేమ్‌ల మ్యాచ్‌లో సాత్విక్, చిరాగ్‌పై గెలుపొందారు. హోరాహోరీగా సాగిన తొలి గేమ్‌లో 19–19తో స్కోరు సమం కాగా.. వరుసగా రెండు పాయింట్లతో సాత్విక్, చిరాగ్‌లు పైచేయి సాధించారు. రెండో గేమ్ పూర్తిగా ఏకపక్షంగా సాగింది. ఏ దశలోనూ సాత్విక్,చిరాగ్ జోడీ పోటీ ఇవ్వలేకపోయింది. నిర్ణయాత్మక మూడో గేమ్‌లోనూ చైనా షట్లర్లు ఉత్తమ ప్రదర్శన చేశారు. 2–11తో విరామ సమయానికే చేతులెత్తేసిన సాత్విక్, చిరాగ్‌లు ద్వితీయార్ధంలోనూ పుంజుకోలేదు. పురుషుల సింగిల్స్ ఫైనల్లో వరల్డ్ నం.4 చైనా షట్లర్ లీ షి ఫెంగ్ 21–15, 21–12తో లక్ష్యసేన్‌పై విజయం సాధించాడు. 45 నిమిషాల్లోనే ముగిసిన ఫైనల్లో.. తొలి గేమ్‌లో 10–10 వరకు పోటీనిచ్చిన లక్ష్యసేన్ ఆ తర్వాత వెనుకంజ వేశాడు. రెండో గేమ్‌లో 4–4 తర్వాత లక్ష్యసేన్‌పై ఆధిపత్యం చెలాయించిన లీ షి ఫెంగ్‌కు ఆ తర్వాత పెద్దగా ప్రతిఘటన ఎదురుకాలేదు. డబుల్స్‌లో సాత్విక్, చిరాగ్‌లు.. సింగిల్స్‌లో లక్ష్యసేన్ రన్నరప్‌గా నిలిచి సిల్వర్ మెడల్స్ సొంతం చేసుకున్నారు.

జైస్మిన్, మీనాక్షి పసిడి పంచ్

- నుపుర్‌కు రజతం, పూజకు కాంస్యం
- ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్స్

లివర్‌పూల్ (ఇంగ్లాండ్) : వరల్డ్ బాక్సింగ్ (డబ్ల్యూ) ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో భారత్ రెండు బంగారు పతకాలు సహా నాలుగు మెడల్స్ సాధించింది. 20 మంది బాక్సర్లతో వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో పోటీపడిన భారత్.. నాలుగు పతకాలు మహిళల విభాగంలోనే సాధించటం విశేషం. మహిళల 48 కేజీల విభాగంలో మీనాక్షి, మహిళల 57 కేజీల విభాగంలో జైస్మిన్ లంబోరియలు పసిడి పంచ్ విసిరారు. ఆదివారం జరిగిన ఫైనల్స్‌లో తొలుత జైస్మిన్ బంగారు పతకంతో మెరిసింది. తొలి రౌండ్లో ఐదుగురు న్యాయమూర్తులు 3–2తో పొలాండ్ బాక్సర్, పారిస్ ఒలింపిక్స్ సిల్వర్ మెడలిస్ట్ జూలియ వైపు మొగ్గు చూపారు. డిఫెన్స్‌ను పక్కనపెట్టిన జైస్మిన్.. తర్వాతి రెండు రౌండ్లలో ఎదురుదాడి చేసింది. దీంతో న్యాయనిర్ణేతలు 4–1తో జైస్మిన్‌ను విజేతగా ఎంచుకున్నారు. మహిళల 48 కేజీల విభాగంలో కజకిస్తాన్ బాక్సర్ నజీమ్ రెండో రౌండ్లో 3–2తో మీనాక్షిపై పైచేయి సాధించినా.. తొలి, మూడో రౌండ్లో మీనాక్షి 4–1తో ఆధిపత్యం చెలాయించింది. 4–1తో పసిడి పోరులో నెగ్గిన మీనాక్షి ప్రపంచ చాంపియన్‌గా అవతరించింది. మహిళల విభాగంలో 80 కేజీల విభాగం సెమీఫైనల్లో పూజ రాణి పరాజయం పాలైంది. ఇంగ్లాండ్ బాక్సర్ చేతిలో 1–4తో ఓటమి పాలైంది. దీంతో పూజ రాణి కాంస్య పతకంతో సరిపెట్టుకుంది. మహిళల 80 కేజీల విభాగం ఫైనల్ హోరాహోరీగా సాగింది.

చెస్‌లో దేవాన్ష్‌కు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తనయుడు దేవాన్ష్ చెస్‌లో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డును అందుకున్నారు. అత్యంత క్లిష్టమైన 175 పజిల్స్‌ను వేగంగా పరిష్కరించడం ద్వారా ఫాస్టెస్ట్ చెక్‌మేట్ సాల్వర్‌గా ప్రపంచ రికార్డు సాధించారు. లండన్‌లోని వెస్ట్ మినిస్టర్ హాల్‌లో జరిగిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఈ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి లోకేష్ కూడా హాజరయ్యారు. దేవాన్ష్ ఈ గౌరవాన్ని అందుకోవడం ప్రత్యేకమైందని లోకేష్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆమె సతీమణి భువనేశ్వరి.. దేవాన్ష్‌కు సామాజిక మాధ్యమం ద్వారా అభినందనలు తెలిపారు.

ఎరువుల కర్మాగారంలో పేలుడు.. ఇద్దరు మృతి

- గుజరాత్‌లో ఘటన

అహ్మదాబాద్ : గుజరాత్‌లో ఎరువుల కర్మాగారంలో ఆదివారం తెల్లవారుజామున పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఇద్దరు కార్మికులు సజీవదహనం కాగా, పలువురికి గాయాలైనట్టు అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించి పోలీసులు, అగ్నిమాపక శాఖాధికారుల వివరాలిలా ఉన్నాయి. మెహ్సానా జిల్లాలో సమేత గ్రామ సమీపంలోని యూనిట్‌లో తెల్లవారుజామున 3.00గంటల ప్రాంతంలో మంటలు చెలరేగాయి. మంటలు అదుపు చేసేందుకు అగ్నిమాపక సిబ్బందికి సుమారు గంట సమయం పట్టింది. ప్రమాద సమయంలో ప్లాంట్‌లో ఆరుగురు కార్మికులున్నారు. నైట్ షిఫ్ట్‌లో పనిచేస్తున్న ఇద్దరు వ్యక్తులు మంటల్లో చిక్కుకుని మరణించారు. మరో ఇద్దరు గాయపడ్డారు. వారిని సమీప ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణంపై ఇంకా స్పష్టత రాలేదు. మృతులు బీహార్, మహారాష్ట్రకు చెందిన మనీశ్, పుల్‌చంద్‌లుగా గుర్తించాం. మతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించాం. ఘటనపై దర్యాప్తుకు ఆదేశించినట్టు పోలీసు ఉన్నతాధికారి వెల్లడించారు.

థానే అల్లర్ల కేసులో నిందితులంతా నిర్దోషులే

- థానే కోర్టు తీర్పు

థానే : సరైన సాక్ష్యాలు సమర్పించకపోవడం, లోపభూయిష్టమైన దర్యాప్తు కారణంగా మహారాష్ట్రలోని థానేలో 2015 నాటి అల్లర్ల కేసులో 17 మంది నిందితులనూ స్థానిక కోర్టు నిర్దోషులుగా విడుదల చేసింది. ఈ అల్లర్లలో పోలీసు సిబ్బంది గాయపడటంతోపాటు ప్రజల ఆస్తులకు తీవ్ర నష్టం జరిగింది. ఈ కేసులో నిందితుని నేరంపై సందేహం తప్ప నిరూపించేందుకు ప్రాసిక్యూషన్ ప్రవేశపెట్టిన సాక్ష్యం సరిపోలేదని అదనపు సెషన్స్ జడ్జి వసుధ ఎల్.బోసలే ఈ ఏడాది సెప్టెంబర్ 8న ఇచ్చిన తీర్పులో పేర్కొన్నారు. తీర్పు కాపీని ఆదివారం కోర్టు పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉంచింది.

ప్రాసిక్యూషన్ వాదనల ప్రకారం 2015, జనవరి 2న థానే జిల్లా దివా రైల్వేస్టేషన్‌లో సాయుధ దుండగుల బృందం రైల్వే ఆస్తుల విధ్వంసానికి పాల్పడింది. అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసు అధికారులపై దాడులకు పాల్పడింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు 19మందిని అరెస్ట్ చేశారు. నిందితుల్లో ఇద్దరు విచారణ సమయంలో మరణించారు. ప్రాసిక్యూషన్ సమర్పించిన ఆధారాలు లోపభూయిష్టంగా ఉన్నాయని, ఆస్తి నష్టంపై నిపుణులు అంచనా వేయలేదని, ఎఫ్ఐఆర్‌లో జాప్యంపై ఎటువంటి వివరణ లేదని కోర్టు పేర్కొంది. గుర్తింపులో పూర్తిగా వైఫల్యం, వైద్య, స్వతంత్ర ఆధారాలు లేకపోవడం, దర్యాప్తులో తీవ్రమైన లోపాలు ఉన్నాయని కోర్టు పేర్కొంది. 17మంది నిందితులను వారిపై ఉన్న అన్ని అభియోగాల నుండి నిర్దోషులుగా ప్రకటించింది.

అమెరికాకు చైనా షాక్

- చర్చల వేళ రెండు దర్యాప్తులు మొదలు..

బీజింగ్ : ఎప్పుడూ చైనాపై ఏదో ఒక దర్యాప్తు మొదలుపెట్టామని అమెరికా చెప్పడం సర్వసాధారణంగా చూస్తుంటాం. ఈ సారి సీను రివర్స్ అయింది. వాషింగ్టన్ రెండు అంశాల్లో తప్పుడు విధానాలు అవలంభిస్తోందంటూ.. బీజింగ్ రెండు దర్యాప్తులు మొదలుపెట్టింది. అది కూడా స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో రెండు దేశాల మధ్య చర్చలు మొదలుకానున్న వేళ కావడం గమనార్హం. ఈ సమావేశంలో జాతీయ భద్రత, టిక్‌టాక్ సోషల్ మీడియా యాజమాన్య హక్కుల వంటివి చర్చకు రానున్నాయి.

అమెరికా సెమీ కండక్టర్లను లక్ష్యంగా చేసుకొని చైనా ఈ దర్యాప్తులు చేపట్టింది. కొన్ని ఐసీ చిప్స్‌లో అమెరికాపై యాంటీ డంపింగ్ ఇన్వెస్టిగేషన్‌ను మొదలుపెట్టింది.

వీటిని అమెరికాలోని టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్, ఆన్ చిప్స్ సంస్థలు తయారు చేస్తుంటాయి. చైనాలో తయారైన సెమీకండక్టర్లపై వివక్ష చూపుతోందంటూ మరో దర్యాప్తును చేపట్టింది.

ఆదివారం మాడ్రిడ్‌లో చైనా వైస్‌ప్రీమియర్ లిఫెంగ్, అమెరికా ట్రెజరీ సెక్రెటరీ స్కాట్ బెస్సెంట్ భేటీ జరిగింది. అమెరికా ఎగుమతి నియంత్రణలు, టారిఫ్‌లు వంటి వాటిని ఈ సందర్భంగా చైనా బలంగా ప్రస్తావించే అవకాశం ఉంది. శుక్రవారం అమెరికా ప్రభుత్వం 23 సంస్థలను ఆంక్షల పరిధిలోని జాబితాలో చేర్చడంతో చైనా ప్రతీకారంగా ఈ నిర్ణయం తీసుకుంది. వీటిల్లో చైనా చిప్స్ తయారీ సంస్థ ఎస్ఎంఐసి కూడా ఉంది.

కొత్త ఓటర్ల జాబితాలో తప్పులు లేవని అఫిడవిట్ ఇస్తారా?

- ఇసి ఆత్మపరిశీలన చేసుకోవాలి
- రాహుల్ ఆరోపణలపై దర్యాప్తు చేయాలి : మాజీ సిఇసి ఎస్‌వై ఖురేషి



న్యూఢిల్లీ : కొత్త ఓటర్ల జాబితాలో తప్పులు లేవని ఎన్నికల సంఘం అఫిడవిట్ ఇవ్వగలదా? అని మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎస్‌వై ఖురేషీ ప్రశ్నించారు. ఎన్నికల విషయంలో 'ఏం చేస్తున్నాం, ఎలా చేస్తున్నాం' అనే అంశంపై ఎన్నికల సంఘం ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. ఓట్ల చోరీ ఆరోపణలు చేస్తున్న రాహుల్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడానికి బదులు.. ఇసి వాటిపై దర్యాప్తునకు ఆదేశించి ఉండాల్సిందని చెప్పారు. 2010 - 12 మధ్య ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా ఖురేషి బాధ్యతలు నిర్వహించారు. తాను రచించిన 'డెమొక్రసీస్ హర్ట్‌ల్యాండ్' పుస్తకావిష్కరణ సందర్భంగా పిటిఐకి ఆదివారం ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలను ఆయన ప్రస్తావించారు. ప్రతిపక్ష నేత స్థానంలో ఉన్న రాహుల్ లేవనెత్తిన ప్రశ్నలు, చేసిన ఆరోపణలపై క్షుణ్ణంగా దర్యాప్తు చేయాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌దేనని అన్నారు. బీహార్‌లో ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)ను నిర్వహించిన విధానాన్ని కూడా ఆయన తప్పుబట్టారు. సరైన విధంగా విధులు నిర్వహించక పోవడం వల్ల ఎన్నికల కమిషన్ (ఇసి)పై విమర్శలు వస్తుంటే మాజీ కమిషనర్‌గానే కాకుండా భారత పౌరుడిగానూ తాను తీవ్ర వేదనకు గురవుతానని ఖురేషీ అన్నారు. ఎన్నికల విషయంలో 'ఏం చేస్తున్నాం, ఎలా చేస్తున్నాం' అనే విషయాలను ఇసి ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. నిర్ణయాలను ప్రభావితం చేసే అన్ని శక్తులు, ఒత్తిళ్లను ఎదుర్కొనే విధంగా అధికారులు ఉండాలని చెప్పారు. ఎన్నికల కమిషన్ ప్రజలు, ప్రతిపక్షాల విశ్వాసాన్ని గెలుచుకునేలా ఉండాలని ఆయన అన్నారు. ప్రతిపక్షాలతో మాట్లాడితేనే చాలా సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. తాను ఎన్నికల కమిషనర్‌గా ఉన్న సమయంలోనూ ప్రతిపక్షాలు తనను కలవడానికి వస్తే తప్పకుండా వారి వాదనలు వినేవాడినని, తన సిబ్బందికి కూడా అదేవిధమైన ఆదేశాలిచ్చానని గుర్తుచేశారు. 'ఎన్నికల సమయంలో తీసుకొస్తున్న కొత్త ఓటర్ల జాబితాలో కూడా ఎటువంటి తప్పులు లేవని అఫిడవిట్ ఇవ్వగలరా' అని ఎన్నికల కమిషన్ (ఇసి)ను ఖురేషీ ప్రశ్నించారు. ఒకవేళ అందులో తప్పులున్నాయని తేలితే ఎన్నికల అధికారులు సైతం శిక్ష అనుభవించాల్సి వస్తుందని, దానికి మీరు సిద్ధమేనా అని ఆయన నిలదీశారు. ఖురేషీ వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ స్పందిస్తూ.. రాజకీయ పార్టీలతో తాము క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తున్నామని, ఇంత నిర్మాణాత్మక పద్ధతిలో మరెక్కడా సమావేశాలు జరగవని పేర్కొంది. 23 ప్రతిపక్ష పార్టీలు తమకు ఇసి అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని, ఎవరూ తమ మాట వినడం లేదని సుప్రీంకోర్టులో వాదనలు వినిపిస్తుండగా, ఇసి ఈ విధంగా సమాధానం ఇవ్వడం గమనార్హం.

మేజర్ జైపాల్‌సింగ్ భవనం శంకుస్థాపన సభలో మాట్లాడుతున్న సిపిఎం సీనియర్ నాయకురాలు బృందాకరత్, చిత్రంలో ఎంఎ బేబీ తదితరులు

ప్రజాపోరాటాలకు వేదిక కావాలి

మేజర్ జైపాల్‌సింగ్ భవన్ శంకుస్థాపనలో సిపిఎం నేతలు బృందాకరత్, ఎంఎ బేబీ

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

ప్రముఖ సిపిఎం నేత మేజర్ జైపాల్‌సింగ్ పేరిట నిర్మించనున్న భవనానికి ఆదివారం నాడిక్కడ పార్టీ సీనియర్ నాయకురాలు బృందాకరత్ శంకుస్థాపన చేశారు. సీనియర్ నాయకురాలు బిమన్ బసు జెండా ఆవిష్కరించారు. శంకుస్థాపన అనంతరం బృందాకరత్ మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటం తరువాత మేజర్ జైపాల్ సింగ్ పేరుతో నిర్మించతలపెట్టిన భవన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం భూమిని కేటాయించిందని తెలిపారు. ఢిల్లీకి చెందిన ప్రముఖ నాయకుడి పేరిట తలపెట్టిన భవన నిర్మాణ కార్యక్రమం వాస్తవరూపం దాల్చడం చాలా ఆనందంగా ఉందన్నారు.

ఈ భవనం ప్రజా పోరాటానికి కేంద్రంగా ఉంటుందని వెల్లడించారు. సిపిఎం ఢిల్లీ మాజీ రాష్ట్ర కార్యదర్శిగా మేజర్ జైపాల్ సింగ్ పని చేశారని, ఢిల్లీ, పశ్చిమ ఉత్తర ప్రదేశ్, హర్యానాల్లో పార్టీ నిర్మాణంలో ఆయన కీలకభూమిక పోషించారని తెలిపారు. ఆయన స్వాతంత్ర్య సమరయోధుడని గుర్తుచేశారు.

సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ మాట్లాడుతూ ఈ కార్యాలయం పార్టీ నిర్మాణానికి, విస్తరణకు కేంద్రం కావాలని, ప్రజా ఉద్యమానికి వేదిక కావాలని ఆకాంక్షించారు. నాలుగంతస్తుల భవనంలో సిపిఎం ఢిల్లీ రాష్ట్ర కమిటీ, అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్), అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యుయు) కార్యాలయాలుంటాయని వెల్లడించారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ప్రకాశ్ కరత్, హన్నన్ మొల్లా, సుభాషిణి అలీ, పుష్పేందర్ సింగ్ గ్రేవాల్, పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, ఎ. విజయరాఘవన్, అశోక్ ధావలే, ఎంవి గోవిందన్, శ్రీదీప్ భట్టాచార్య, అమ్రారామ్, ఆర్. అరుణ్‌కుమార్, విజ్జూ కృష్ణన్, మరియం ధావలే, కేంద్ర కమిటీ సభ్యులు మహ్మద్ యూసఫ్ తరిగామి, కె.రాధాకృష్ణన్, ఎఆర్ సింధు, విక్రమ్ సింగ్, పూతలత్ దినేషన్, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, సిఐటియు కార్యదర్శి ఎం.సాయిబాబు, రాజ్యసభ ఎంపీ డాక్టర్ వి. శివదాసన్ తదితరులు పాల్గొన్నారు.

దేశ వ్యతిరేక శక్తులకు కాంగ్రెస్ రక్షణ

- రాజకీయాల కోసం భారత్‌పై వ్యతిరేక భావజాలం : మోడీ

దరంగ్ : దేశ వ్యతిరేక శక్తులకు కాంగ్రెస్ రక్షణ కల్పిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగా ప్రధాని ఆదివారం దరంగ్ జిల్లాలో బహిరంగ సభలో కాంగ్రెస్‌పై కీలకవ్యాఖ్యలు చేశారు. '1962లో చైనాతో యుద్ధం తర్వాత అప్పుడు ప్రధానిగా ఉన్న నెహ్రూ ఈశాన్య ప్రాంత ప్రజలకు చేసిన గాయాలు నేటికీ మానిపోలేదు. ప్రస్తుత తరం కాంగ్రెస్ ఆ గాయాలపై ఉప్పు చల్లుతోంది' అని మోడీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ తన రాజకీయాల కోసం భారత్‌పై వ్యతిరేక భావజాలం ఉన్న వ్యక్తులతో జట్టు కట్టిందని విమర్శించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ ఆ విషయం బయటపడిందన్నారు. పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులను మన సైన్యం మట్టుబెట్టిందన్నారు. కానీ, హస్తం పార్టీ మాత్రం మన సైన్యానికి కాకుండా దాయాది దేశంలోని సైన్యానికి మద్దతిచ్చిందన్నారు. పాక్ అబద్ధాలు కాంగ్రెస్ ఎజెండాలుగా మారుతున్నాయన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటన్నారు.

ఈ కార్యక్రమానికి ముందు దరంగ్ జిల్లాలోని మంగల్‌దోయ్‌లో రూ.6,300 కోట్ల విలువైన ఆరోగ్య, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. దరంగ్ మెడికల్ కాలేజీ, హాస్పిటల్ నిర్మాణంతో పాటు, నర్సింగ్ కాలేజీ, జీఎన్ఎం పాఠశాలను ప్రారంభించారు.

రాబిన్‌సన్ నాయకత్వంలో జరిగిన ర్యాలీ

ఫాసిజాన్ని తిరస్కరించాలంటూ ర్యాలీ నిర్వహిస్తున్న వామపక్ష, ప్రజాస్వామిక వాదులు

లండన్‌లో పోటాపోటీ ర్యాలీలు

- రాబిన్‌సన్ నేతృత్వంలో మితవాదుల హింసాత్మక ర్యాలీ
- విద్వేష జాఢ్యాన్ని వ్యతిరేకిస్తూ ప్రజాస్వామ్యవాదుల శాంతియుత ప్రదర్శనలు

లండన్ : బ్రిటన్ రాజధాని లండన్ నగరం పోటాపోటీ ర్యాలీలతో హోరెత్తింది. ఇమ్మిగ్రేషన్ వ్యతిరేక కార్యకర్త, మితవాది టామీ రాబిన్‌సన్ నాయకత్వంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు.

'యునైట్ ది కింగ్‌డమ్' పేరిట జరిగిన ఈ ర్యాలీలో హింస చెలరేగింది. కొందరు ప్రదర్శకులు పోలీసులతో ఘర్షణకు దిగడంతో 26 మంది అధికారులు గాయపడ్డారు. వీరిలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఆందోళనకారులు పాలస్తీనా జెండాను ముక్కలు చేసి తమ అక్కసును వెళ్లగక్కారు. విద్వేషాన్ని, హింసను ప్రేరేపించడమే లక్ష్యంగా ఈ ర్యాలీ సాగినట్లు లండన్ అసిస్టెంట్ కమిషనర్ మాట్ ట్విస్ట్ తెలిపారు. హింసాత్మక ఘటనలకు సంబంధించి 25 మంది ఆందోళనకారులను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. పోలీస్ అధికారులపై మితవాదుల దాడిని హోం శాఖ సహాయ మంత్రి షబానా మహమూద్ ఖండించారు.

ప్రజాస్వామిక వాదుల కౌంటర్ నిరసనలు...

రాబిన్‌సన్ విద్వేషర్యాలీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీలు, ప్రజాస్వామిక వాదులు శాంతియుత ప్రదర్శనలు నిర్వహించారు. రస్సెల్ స్క్వేర్ నుండి టౌన్‌హాల్ వరకు 'స్టాండప్ అప్ టు రేసిజం' పేరుతో నిర్వహించిన ప్రదర్శనలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మితవాదుల విద్వేష జాఢ్యాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. 'శరణార్థులకు స్వాగతం, రాబిన్‌సన్‌ని వ్యతిరేకించండి' అని నినదించారు. కాగా వీరిపైనా రాబిన్‌సన్ మద్దతుదారులు దాడికి యత్నించారు. ప్లకార్డులు లాక్కొని దాడికి యత్నించగా.. పోలీసులు అడ్డుకుని రక్షణ కల్పించారు. ఈ సందర్భంగా ఎంపి, యువర్ పార్టీ నేత జారా సుల్తానా మాట్లాడుతూ ఫాసిస్టుల నిరసనల్లో దేశభక్తి లేదని, జాతి వివక్షత మాత్రమే ఉందని విమర్శించారు. బ్రిటన్ అందరినీ ఆహ్వానిస్తుందని, ప్రజాస్వామిక వాదులందరూ ఐక్యంగా ఉండాలన్నారు. నేర చరిత్ర ఉన్న రాబిన్‌సన్ ర్యాలీకి ప్రభుత్వం ఎందుకు అనుమతి ఇచ్చిందని, దేశ ప్రధాని స్టార్మర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఎవరీ రాబిన్‌సన్..

టామీ రాబిన్‌సన్ అసలు పేరు స్టీఫెన్ యాక్స్లీ లెనాన్. గతంలో వలసదారులపై దాడి, మోసం, కోర్టు ధిక్కారం వంటి పలు కేసుల్లో జైలు శిక్షను అనుభవించిన నేరస్తుడు. జాతీయ దురభిమానం, ఇస్లాం వ్యతిరేక భావజాలం ఉన్న రాబిన్‌సన్..ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతుంటారు. టెస్లా అధినేత ఎలాన్ మస్క్ రాబిన్‌సన్‌కు మద్దతు తెలపటంతోపాటు నిరసన ప్రదర్శనల్లో పాల్గొనాలని రెచ్చగొట్టారు. నిరసనకారులు ఇటీవల హత్యకు గురైన ట్రంప్ సన్నిహితుడు కిర్క్‌కు నివాళులర్పించారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ టోపీలు ధరించి, అమెరికా, ఇజ్రాయిల్ పతాకాలు చేతపట్టి 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' అని వారు నినదించడం గమనార్హం. దీంతో శనివారం జరిగిన నిరసనల్లో అమెరికా జోక్యం ఉందనే సందేహాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రానికి సహకారం

- బిజెపి అధ్యక్షులు జెపి నడ్డా
- విశాఖలో 'సారథ్యం యాత్ర' ముగింపు సభ

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తోందని బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా అన్నారు. రాష్ట్రాభివృద్ధికి ఎంతగానో సహకరిస్తున్నామని చెప్పుకొచ్చారు. విశాఖలోని రైల్వే గ్రౌండ్స్‌లో జరిగిన బిజెపి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సారథ్యం యాత్ర ముగింపు సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యాన అభివృద్ధి పట్టాలు ఎక్కిందన్నారు. 2014లో 11వ స్థానంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను ఇప్పుడు మూడో స్థానానికి తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశం అన్ని రంగాల్లో దూసుకుపోతోందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.11,400 కోట్ల ప్యాకేజీని అందించామన్నారు. సౌత్‌కోస్ట్ రైల్వే జోన్‌ను ప్రకటించడంతోపాటు జిఎంను నియమించామన్నారు. విశాఖ పట్నం, కడప, తిరుపతిల్లో విమానాశ్రయాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. తొమ్మిది వేల కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం సాగుతోందని, సాగరమాల కింద 15 పోర్టులు నిర్మిస్తున్నామని, అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ చిరునామాగా మారిందని అన్నారు. విశాఖకు సమీపంలో రూ.625 కోట్లతో భోగాపురం విమానాశ్రయం నిర్మాణం జరుగుతోందని, పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు వస్తోందని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ పాలన బాగోలేదన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్.మాధవ్ మాట్లాడుతూ బిజెపిని అన్ని మారుమూల గ్రామాలకూ విస్తరించే క్రమంలో సారథ్యం యాత్ర చేపట్టామన్నారు. కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ ఎపి అభివృద్ధిలో కేంద్రం కీలకంగా వ్యవహరిస్తోందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, అనకాపల్లి ఎంపి సిఎం.రమేష్, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, మాజీ ఎంపి జివిఎల్. నరసింహా రావు, నాయకులు ఆడారి ఆనంద్‌కుమార్, పలువురు రాష్ట్రస్థాయి నాయకులు పాల్గొన్నారు.

'సారథ్యం యాత్ర' ముగింపు సభలో అభివాదం చేస్తున్న నడ్డా

అవినీతిని అంతం చేస్తా

- నేపాల్ తాత్కాలిక ప్రధాని సుశీలా కర్కి

ఖాట్మాండు : నేపాల్ తాత్కాలిక ప్రధాన మంత్రిగా సుశీలా కర్కి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం ప్రమాణస్వీకారం చేసిన ఆమె ఆదివారం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. భద్రతా దళాలు, ప్రభుత్వ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. వచ్చే ఏడాది మేలో నేపాల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో శాంతిభద్రతలను పునరుద్ధరించడంపై ప్రధానంగా దృష్టి పెట్టారు. నిరసనకారుల డిమాండ్‌కు అనుగుణంగా అవినీతిని అంతం చేస్తానని హామీ ఇచ్చారు. సుపరిపాలన, ఆర్థిక సమానత్వం కోసం దృఢనిశ్చయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. రెండు రోజుల నిరసనల్లో 72 మంది మరణించారని, 191 మంది గాయపడ్డారని, మృతులను అమరవీరులుగా ప్రభుత్వం గుర్తించిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏకనారాయణ్ ఆర్యల్ తెలిపారు. వీరి కుటుంబాలకు ఒక్కొక్కరికీ 10 లక్షల నేపాలీ రూపాయిల పరిహారం అందజేస్తామని, క్షతగాత్రులకు ఉచిత వైద్యం అందిస్తున్నామని చెప్పారు. ప్రధానమంత్రిగా సుశీలా కర్కి నియామకాన్ని అమెరికా స్వాగతించింది. అశాంతి నుంచి స్థిరత్వం వైపు అడుగుగా పేర్కొంటూ నేపాల్‌లోని అమెరికా రాయబారి డిన్ ఆర్ థాంప్సన్ ఎక్స్‌లో ఒక పోస్టు చేశారు.

'మనువాదం-దళితులు' అంశంపై ప్రసంగిస్తున్న కేరళ ఎంఎల్‌ఎ శాంతకుమారి

మోడీ మనువాదం దేశానికి ప్రమాదకరం

- సదస్సులో కేరళ ఎమ్మెల్యే శాంతకుమారి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

కేంద్రంలోని మోడీ మనువాదం దేశానికి ప్రమాదకరమని కేరళ ఎమ్మెల్యే శాంతకుమారి అన్నారు. తిరుపతి పెద్దకాపు లే ఔట్‌లోని యుటిఎఫ్ కార్యాలయంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రఘు అధ్యక్షతన 'దళితులు-మనువాదం' సదస్సు ఆదివారం జరిగింది. ఈ సదస్సులో శాంతకుమారి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలపై దాడి చేస్తోందని, ఫెడరల్ వ్యవస్థను నాశనం చేస్తోందని అన్నారు. దళితులకు రక్షణ లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దళిత మహిళలపై హత్యలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయన్నారు. మోడీ విధానాలకు వ్యతిరేకంగా కేరళలో లెఫ్ట్‌ఫ్రంట్ ప్రభుత్వం పోరాడుతోందని వివరించారు. దళితులను పూజారులుగా కేరళ ప్రభుత్వం నియమించిందని, ఇది దేశానికి ఆదర్శమని కొనియాడారు. కేరళలో దళితుల ఆత్మగౌరవాన్ని నిలబెడుతూ ఎన్నో కార్యక్రమాలను అక్కడి ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ ప్రజాస్వామ్యాన్ని, దళితుల హక్కులను కాలరాస్తూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడిచేలా కుట్ర పన్నుతున్నాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో వామపక్ష, లౌకిక శక్తులు ఒక తాటిపైకి వచ్చి వీటిని ప్రతిఘటించాలని తెలిపారు. దేశ ప్రజలను చైతన్యవంతులను చేసి రాజ్యాంగాన్ని కాపాడాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ కడేరులో ప్రభుత్వం దళితుల భూములను దౌర్జన్యంగా సేకరిస్తోందన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వంలో దళితులపై దాడులు పెరిగాయని, రాబోయే రోజుల్లో దళితుల సమస్యలపై రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు చేపడతామని కోరారు. దేశంలో బిజెపి విద్య, వైద్య, ఆర్థిక రంగాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందన్నారు. కేంద్రంలో మోడీ అనుసరిస్తోన్న విధానాలను తుచ తప్పకుండా చంద్రబాబు, పవన్ పాటిస్తున్నారని విమర్శించారు. టిటిడిలో అన్యమతం పేరుతో దళిత ఉద్యోగులను తొలగించారని, వారిని వెంటనే ఉద్యోగాల్లో తిరిగి కొనసాగించాలని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం పేరుతో ఈ నెల 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకునేందుకు ఐక్య ఉద్యమాలు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిఐ రాష్ట్ర అధ్యక్షులు పి అంజయ్య, రిటైర్డ్ సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ విజయ్‌కుమార్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, ఎన్‌డి శ్రీను, ఐద్వా జిల్లా కార్యదర్శి పి.సాయిలక్ష్మి, ప్రజాసంఘాల నాయకులు అంగేరి పుల్లయ్య పాల్గొన్నారు.

కొండలా పెండింగ్ కేసులు

- సుప్రీంకోర్టులో పేరుకుపోయినవి 88 వేలు

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టులో పెండింగ్ కేసుల సంఖ్య 88,417 వేలకు పైగా చేరుకున్నాయి. కోర్టు చరిత్రలో ఇది గరిష్టస్థాయి. ఒకవైపు సుప్రీంకోర్టు పూర్తి సామర్థ్యమైన 34 మంది జడ్జీలతో పనిచేస్తున్నా పెండింగ్ కేసులు ఈ విధంగా పేరుకుపోవడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. నేషనల్ జ్యూడీషియల్ డేటా గ్రిడ్ (ఎన్‌జెడిజి) సమాచారం ప్రకారం సుప్రీంకోర్టులో ఆగస్టు చివరి నాటికి 69,553 సివిల్ కేసులు, 18,864 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. మరోవైపు కొత్త కేసులు దాఖలు చేయడం కొనసాగుతోంది. ఆగస్టులో 5,667 కేసులను పరిష్కరించగా, కొత్తగా 7,080 కేసులు విచారణ ప్రారంభమైంది. పెండింగ్ కేసులను తగ్గించడానికి వేసవి సెలవుల్లో కూడా అదనపు ధర్మాసనాలతో పనిచేసినా పెండింగ్ కేసులు పెరిగాయి. ఈ ఏడాది మే 23 నుంచి జులై వరకు ఉన్న వేసవి సెలవులను 'పాక్షిక పని దినాలు'గా పేరు మార్చి మొత్తంగా 21 ధర్మాసనాలు కేసులను విచారించాయి. ఈ ఏడాదిలో ఆగస్టు వరకూ 52,630 కొత్త కేసులు దాఖలయ్యాయి. 46,309 కేసులను పరిష్కరించారు. అలాగే ఈ ఏడాదిలో సుప్రీంకోర్టు ఇద్దరు ప్రధాన న్యాయమూర్తులను చూసింది. నవంబర్‌లో మరొక ప్రధాన న్యాయమూర్తి (జస్టిస్ సూర్యకాంత్) నవంబర్‌లో ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది. పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, ప్రస్తుత సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్ పెండింగ్ కేసులను తగ్గించడానికి ఎంతగానో కృషి చేసినా.. పెండింగ్ కేసులు 82 వేలకు పైగా చేరుకున్నాయి. కరోనా లాక్‌డౌన్ నుంచి పెండింగ్ కేసుల సమస్య తీవ్రంగా మారింది. దీంతో జస్టిస్ చంద్రచూడ్‌తోపాటు సంజీవ్‌ఖన్నా, గవాయ్ సుప్రీంకోర్టుల జడ్జీల ఖాళీలను భర్తీ చేయడానికి కృషి చేశారు.

ఫ్రాన్స్ నుంచి 114 రాఫెల్ విమానాల కొనుగోలు

- రక్షణ శాఖకు ఐఎఎఫ్ ప్రతిపాదన

న్యూఢిల్లీ : ఫ్రాన్స్‌కు చెందిన డస్సాల్ట్ ఏవియేషన్ నుంచి 114 రాఫెల్ యుద్ధ విమానాలు కొనుగోలు చేయాలని భారత వైమానిక దళం యోచిస్తోంది. మధ్య శ్రేణి బహుళ ప్రయోజక యుద్ధ విమానాల (ఎంఎంఆర్‌సిఎ) ఒప్పందంలో భాగంగా డస్సాల్ట్ ఏవియేషన్ నుంచి 126 రాఫెల్ విమానాలను కొనుగోలు చేయాలని గతంలో వైమానిక దళం భావించింది. కేవలం 36 విమానాలను మాత్రమే కొనుగోలు చేసింది. ఇప్పుడు తాజాగా అదే సంస్థ నుంచి 114 విమానాల కొనుగోలుకు సిద్ధపడింది. ఈ ప్రతిపాదనకు రక్షణ మంత్రిత్వశాఖ ఆమోదం తెలపాల్సి ఉంది. వివిధ విభాగాల నుంచి అత్యవసర అనుమతులు పొంది డస్సాల్ట్‌తో చర్చలు ప్రారంభించాలని వైమానిక దళం సూచించింది. రెండు లక్షల కోట్ల రూపాయల అంచనాతో దేశీయ విక్రేత భాగస్వామ్యంతో రాఫెల్ విమానాలను స్థానికంగా తయారు చేయాలన్నది వైమానిక దళం ప్రతిపాదన.

దీనికి రక్షణ మంత్రిత్వ శాఖ ఆమోదం లభిస్తే రాఫెల్‌లో ఎం88 ఇంజిన్ సహా 60 శాతం వరకూ దేశీయ పరికరాలే ఉంటాయి. డస్సాల్ట్ ఏవియేషన్ కంపెనీ ఎం88 పవర్‌పాక్స్ కోసం హైదరాబాదులో నిర్వహణ, మరమ్మతులు, ఓవర్‌హాల్ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తోంది. ఇది వచ్చే సంవత్సరం చివరి నాటికి పనిచేయడం ప్రారంభిస్తుంది. 2029-30లో డెలివరీలు పూర్తయిన తర్వాత విమానాలు వైమానిక, నౌకా దళాలకు సేవలు అందిస్తాయి.

బెర్రీ బోరర్‌తో కాఫీ రైతు కుదేలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతంలో సర్వే అనంతరం సుమారు 144 ఎకరాల్లో ఈ బెర్రీ బోరర్‌ను గుర్తించారు.

ఇదే తొలిసారి... కారణం ఎవరు ?

పాడేరు డివిజన్‌లో కొన్ని దశాబ్దాలుగా కాఫీ సాగవుతోంది. ఎన్నడూ బెర్రీ బోరర్ తెగులు రాలేదు. తాజాగా ఈ తెగులు సోకడంతో గిరి రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. కంటికి కనిపించనంత చిన్నగా ఉండే ఈ పురుగు కాఫీ కాయలను తొలిచి రంధ్రాలు పెట్టి పూర్తిగా కాఫీ పంటను నాశనం చేస్తోంది. ఈ పురుగు కాఫీ తోటల్లో మరింత విస్తరిస్తే సాగుపై తీవ్ర ప్రభావం పడనుంది. గిరిజన రైతులు పూర్తిగా నష్టాల్లో మునిగిపోనున్నారు. కాఫీ పంట దిగుబడి తక్కువ రావడం, కాఫీ గింజలకు సరైన మార్కెట్ ధర లేకపోవడం వంటి సమస్యలను రైతులు ఇప్పటివరకూ ఎదుర్కొన్నారు. ఇప్పుడు తెగుళ్ల దాడి వారిని భయపెడుతోంది. ప్రస్తుతం సుమారు మూడు వేల ఎకరాలకు సోకినట్టు తెలుస్తోంది. గతంలో కాఫీ బోర్డు, ఐటిడిఎ ద్వారా రైతులకు ప్రభుత్వపరంగా విత్తనాలు, మొక్కలు వచ్చేవి. ప్రస్తుతం ప్రైవేట్ బడా కంపెనీలైన నాంది, టాటా, టెక్నో వంటి సంస్థలు విచ్చలవిడిగా కాఫీ మొక్కలను, సంచులను రైతులకు పంపిణీ చేస్తున్నాయి. వాటిపై ప్రభుత్వ పర్యవేక్షణ కొరవడింది.

యుద్ధ ప్రాతిపదికన నియంత్రణ చర్యలేవీ?

ప్రపంచంలోనే అరకు కాఫీకి మంచి డిమాండ్ ఉంది. ఎంతో ప్రతిష్ట ఉన్న ఈ కాఫీ పంటకు తెగులు సోకి నెల రోజులవుతున్నా ప్రభుత్వం సరైన నివారణ చర్యలు చేపట్టలేదు. ఇటువంటి సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరకు ఆర్గానిక్ కాఫీకి సోకిన బెర్రీ బోరర్ కీటక తెగులు నివారణకు రాష్ట్ర నలుమూలల నుండి అధికార యంత్రాంగాన్ని, శాస్త్రవేత్తలను తీసుకొచ్చి నివారణ చర్యలు చేపట్టాలి. పరిశోధకులను రంగంలోకి దించాలి. కానీ, ఆ పనిలో నిర్లక్ష్యం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అధికారులు ఏమంటున్నారు?

బెర్రీ బోరర్ వ్యాపించిన కాఫీ తోటల్లో కాఫీ కాయలను ఏరించి, వాటిని ఉడికించి, భూమిలో పాతి పెట్టడం ద్వారా పురుగును పూర్తిగా నిర్మూలించే ప్రక్రియ కొనసాగుతోందని జిల్లా ఉద్యాన అధికారి కర్ణ 'ప్రజాశక్తి'కి తెలిపారు. బెర్రీ బోరర్ వల్ల నష్టాన్ని చవిచూసిన రైతులకు నష్టపరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఈ మేరకు గత ఏడాది దిగుబడి వచ్చిన కాఫీ పళ్లను మ్యాక్స్ ద్వారా కొనుగోలు చేసిన రేటు ప్రకారం కిలోకు రూ.50 చొప్పున రైతులకు చెల్లించేందుకు, ఎకరానికి రూ.5 వేల నష్టపరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.

सत्यमेव जयते
భారత ప్రభుత్వం

వికసిత్ బీహార్ వికసిత్ భారత్

బీహార్ ప్రజలకు విద్యుత్, రైల్వేలు, విమానాశ్రయం, గృహనిర్మాణం మరియు పట్టణ వ్యవహారాలు, జల్ శక్తి, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, పశుసంవర్ధక మరియు పాడి పరిశ్రమ రంగాలలో **రూ.36000 కోట్లకు** పైగా విలువైన ప్రాజెక్టుల బహుమతి

శంకుస్థాపన కార్యక్రమం

. పిర్పైంటి (భాగల్పూర్) వద్ద 3×800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్ట్
.కోసి-మేచి ఇంట్రా-స్టేట్ రివర్ లింక్ ప్రాజెక్ట్ ఫేజ్-1
. బిక్రమ్‌శిల - కటారియా మధ్య కొత్త రైలు మార్గం (26 కి.మీ)
. సుపాల్ మరియు కతిహార్ జిల్లాల్లో ఇంటర్‌సెప్షన్ & డైవర్షన్ (ఐ అండ్ డి) మరియు మురుగునీటి శుద్ధి కర్మాగారం (ఎస్‌టిపి) పనులు
. దర్భంగా, కతిహార్ మరియు భాగల్పూర్ వద్ద నీటి సరఫరా ప్రాజెక్టులు

ప్రారంభోత్సవం

. పూర్నియా విమానాశ్రయంలో తాత్కాలిక టెర్మినల్ భవనం
. అరారియా - గల్గాలియా (ఠాకూర్‌గంజ్) మధ్య కొత్త రైలు మార్గం (111 కి.మీ)
. మురుగునీటి శుద్ధి కర్మాగారం (ఎస్‌టిపి) మరియు ఇంటర్‌సెప్షన్ & డైవర్షన్ (ఐఅండ్‌డి), నమామి గంగే కార్యక్రమం కింద భాగల్పూర్
. పూర్నియా వద్ద స్వదేశీ బోవిన్ సెక్స్-సార్టెడ్ సెమెన్ ప్రొడక్షన్ ఫెసిలిటీ

జెండా ఊపి ప్రారంభించడం

. పూర్నియా విమానాశ్రయం నుండి మొదటి వాణిజ్య విమానం
. అరారియా -గల్గాలియా కొత్త రైలు మార్గం ద్వారా కతిహార్-సిలిగురి ఎక్స్‌ప్రెస్ . జోగ్బాని - దానాపూర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్
. సహర్స - ఛెహర్తా (అమృత్‌సర్) అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ . జోగ్బాని - ఈరోడ్ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్

గృహ ప్రవేశం

. ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ) (బీహార్‌లోని 35600 మంది లబ్ధిదారులు)
. ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన (అర్బన్) (బీహార్‌లోని 5920 లబ్ధిదారులు)

ఎన్‌ఆర్‌ఎల్‌ఎం కింద ప్రయోజనాల పంపిణీ

. బీహార్‌లోని నేషనల్ రూరల్ లైవ్లీహుడ్స్ మిషన్ (ఎన్‌ఆర్‌ఎల్‌ఎం) కింద క్లస్టర్ లెవల్ ఫెడరేషన్లకు రూ.500 కోట్ల కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ (సిఐఎఫ్) మరియు ఐదు సిఎల్‌ఎఫ్‌లకు చెక్కుల అందజేత

ప్రారంభం

జాతీయ మఖానా బోర్డు

ప్రాజెక్టుల ప్రయోజనాలు

- పూర్నియా విమానాశ్రయంలో కొత్త సివిల్ ఎన్‌క్లేవ్ అభివృద్ధి ఈ ప్రాంతంలో విమాన ప్రయాణ డిమాండ్‌ను తీరుస్తుంది
- సమర్థవంతమైన మరియు సరసమైన రైలు ప్రయాణంతో ప్రయాణీకుల మరియు సరుకు రవాణాకు కనెక్టివిటీని పెంచడానికి కొత్త లైన్లు మరియు రైళ్లు
- కొత్త థర్మల్ పవర్ ప్లాంట్ల నుండి విద్యుత్ ఉత్పత్తి గృహ మరియు పారిశ్రామిక వినియోగానికి ఎక్కువ విద్యుత్ లభ్యతను నిర్ధారిస్తుంది
- కొత్త నీటి సరఫరా నెట్‌వర్క్‌లు స్థిరమైన నీటి నిర్వహణను మెరుగుపరుస్తాయి మరియు జల్ జీవన్ మిషన్ కింద కుళాయి నీటి కనెక్షన్‌ల సదుపాయాన్ని వేగవంతం చేస్తాయి
- ఇంటర్‌సెప్షన్ & మళ్లింపు (ఐ&డి) మరియు కొత్త మురుగునీటి శుద్ధి కర్మాగారాలు (ఎస్‌టిపి) నది కాలుష్యాన్ని తగ్గిస్తాయి మరియు గంగా నది పునరుజ్జీవనానికి మద్దతు ఇస్తాయి
- ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ &పట్టణ)కింద, 41,520 కుటుంబాలు గృహ యజమానులుగా మారతాయి
- బోవిన్ సెక్స్-సార్టెడ్ వీర్య ఉత్పత్తి సౌకర్యం పాడి రైతుల ఆదాయాన్ని పెంచడానికి మరియు వారి ఆర్థిక వ్యవస్థను తగ్గించడానికి దారితీస్తుంది భారం
- జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (ఎన్‌ఆర్‌ఎల్‌ఎం) కింద నిధుల పంపిణీ గ్రామీణ పేద కుటుంబాలు/స్వయం సహాయక బృందాలకు ఆర్థిక చేరిక మరియు సాధికారతకు దారితీస్తుంది
- మఖానా ఉత్పత్తికి పెద్ద ప్రోత్సాహం, ఈ రంగంలో ప్రపంచ పటంలో బీహార్ ఉనికిని బలోపేతం చేస్తుంది

వీరి ద్వారా

శ్రీ నరేంద్ర మోడీ

గౌరవ ప్రధాన మంత్రి

సోమవారం, 15 సెప్టెంబర్, 2025 | మ.03.30 గం.లు, | పూర్నియా, బీహార్

గౌరవ అతిథుల సమక్షంలో

శ్రీ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్
గవర్నర్, బీహార్

శ్రీ నితీష్ కుమార్
ముఖ్యమంత్రి, బీహార్

శ్రీ మనోహర్ లాల్
కేంద్ర గృహనిర్మాణం &పట్టణ వ్యవహారాలు మరియు విద్యుత్ శాఖ మంత్రి

శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్
కేంద్ర వ్యవసాయం మరియు రైతు సంక్షేమం మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి

శ్రీ రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లాలన్ సింగ్
కేంద్ర మత్స్య, పశుసంవర్ధక మరియు పాడి పరిశ్రమ మరియు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి

శ్రీ కింజరపు రామ్మోహన్ నాయుడు
కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి

శ్రీ అశ్వినీ వైష్ణవ్
కేంద్ర రైల్వేలు, సమాచార ప్రసారాలు మరియు ఎలక్ట్రానిక్స్ & సమాచార సాంకేతిక శాఖ మంత్రి

శ్రీ సి.ఆర్. పాటిల్
కేంద్ర జల్ శక్తి మంత్రి

శ్రీ సామ్రాట్ చౌదరి
ఉప ముఖ్యమంత్రి, బీహార్

శ్రీ విజయ్ కుమార్ సిన్హా
ఉప ముఖ్యమంత్రి, బీహార్

శ్రీ రాజేష్ రంజన్
పార్లమెంటు సభ్యుడు (లోక్‌సభ)

శ్రీ విజయ్ కుమార్ ఖేమ్కా
శాసనసభ సభ్యుడు, పూర్ణియా

CBC 03111/15/0011/2526

DD NEWS ఈ కార్యక్రమాన్ని DD న్యూస్‌లో ప్రత్యక్ష ప్రసారంలో చూడండి

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68